


నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

కరీంనగర్
పెద్దపల్లి, జగిత్యాల, రాజన్నసిరిసిల్ల

బుధవారం 8 అక్టోబర్ 2025 14 పేజీలు


# అడ్లూరి VS పొన్నం







- "దున్నపోతు" వ్యాఖ్య వివాదం..
- ఉమ్మడి కరీంనగర్ జిల్లా మంత్రుల మధ్య రచ్చ
- కాంగ్రెస్‌లో ముదురుతున్న అంతర్గత తగాదాలు
- పొన్నం ప్రభాకర్ వ్యాఖ్యలతో మంత్రి అడ్లూరి లక్ష్మణ్ ఆవేదన వ్యక్తం
- "దళితుడినని అవమానమా?"- కంటతడి పెట్టిన లక్ష్మణ్ కుమార్
- క్షమాపణ చెప్పాలంటూ కాంగ్రెస్ కేంద్ర నేతల దృష్టికి లేఖలు
- "నా మాటలను వక్రీకరించారు" అంటూ పొన్నం ప్రభాకర్ వివరణ
- దళిత నేతల మద్దతుతో వివాదం రాజకీయ రూపం దాల్చింది

సూర్య ఉమ్మడి కరీంనగర్ జిల్లా ప్రతినిధి

ఉమ్మడి కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ పార్టీలో ఇద్దరు కీలక మంత్రుల మధ్య తలెత్తిన మాటల యుద్ధం ఇప్పుడు రాష్ట్ర రాజకీయాల్లో పెద్ద చర్చనీయాంశంగా మారింది. రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ చేసిన వ్యాఖ్యలపై సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ తీవ్రంగా స్పందించడంతో కాంగ్రెస్‌లో అంతర్గత విభేదాలు మళ్లీ బహిర్గతమయ్యాయి. ఓ ప్రెస్ మీట్ సందర్భంగా పొన్నం ప్రభాకర్ "వాడు ఓ దున్నపోతు.. వాడికేం తెలుసు'' అంటూ వ్యాఖ్యానించినట్లు లైవ్ మైకుల్లో రికార్డయింది. ఈ వీడియో సోషల్ మీడియాలో వైరల్ కావడంతో వివాదం చెలరేగింది. 2లో




# హైకోర్టు తీర్పుపై ఉత్కంఠ

- షెడ్యూల్ విడుదలైనా తొలగని ఉత్కంఠ
- నేటి హైకోర్టు తీర్పుపైనే అందరిచూపు
- తేల్చిన రిజర్వేషన్లు నిలిచేనా అని అనుమానాలు
- ముందస్తు ఖర్చుకు వెనకడుగు వేస్తున్న వైనం
- ఆశలు వదులుకోని జనరల్ అభ్యర్థులు

సూర్య ఉమ్మడి కరీంనగర్ జిల్లా ప్రతినిధి

ఎన్నికల సంఘం స్థానిక సంస్థల ఎన్నికల షెడ్యూల్ విడుదల చేసినా.. ఆశావహుల్లో ఉత్కంఠ తొలగడం లేదు. రిజర్వేషన్లు ప్రకటించినా.. అనిశ్చితి కొనసాగుతూనే ఉంది. కలిసొచ్చిన వారు ప్రచారం చేసుకోవాలో వద్దో తెలియక డైలామాలో పడిపోయారు. రిజర్వేషన్ కలిసిరాని వారు కోర్టు తీర్పు అనుకూలంగా వస్తుందనే ధీమాలో ఉన్నారు. 2లో

"ప్రతిభ" ప్రదర్శించి..

## "ఉద్యోగం" సాధించిన "ఆమని"...

- అమ్మా నాన్నల కష్టాన్ని చూసి ఉద్యోగం సాధించా....

సూర్య రామడుగు

పట్టుదల ఉంటే కానిది లేదు అని నిరూపించింది ఓ యువతి. జీవితంలో తనకున్న లక్ష్యాన్ని పట్టువదలని విక్రమార్కుల్లాగా చదువు పూర్తి కాగానే గత నాలుగు ఏళ్ల నుండి గ్రూప్ 2,3 పరీక్షలు రాసి గ్రూప్ టు లోఎంపీఓగా ఉద్యోగం సాధించి తన ప్రతిభను ప్రదర్శించింది ఆమని.మరి వివరాలేంటో తెలుసుకుందామా. 2లో



ఏసీబీ ఉచ్చులో కరీంనగర్‌లో

## డ్రగ్స్ కంట్రోల్ అధికారులు

- రూ.20 వేల లంచం తీసుకుంటూ పట్టివేత
- ఇద్దరు అధికారులు, ఓ ప్రైవేట్ వ్యక్తి అరెస్ట్

సూర్య కరీంనగర్

కరీంనగర్ డ్రగ్స్ కంట్రోల్ అడ్మినిస్ట్రేషన్‌కి చెందిన ఇద్దరు అధికారులు లంచం కేసులో ఏసీబీ ఉచ్చులో చిక్కారు. అసిస్టెంట్ డైరెక్టర్ మర్యాల శ్రీనివాస్ (AO-1), డ్రగ్ ఇన్స్పెక్టర్ కార్తీక్ భరద్వాజ్ (AO-2), ప్రైవేట్ వ్యక్తి (మిగతా 2లో)



# అడ్లూరి vs పొన్నం

**సూర్య ఉమ్మడి కరీంనగర్ జిల్లా ప్రతినిధి**

**- "దళితుడినని అవమానమా?" - అడ్లూరి ఆవేదన**

వీడియో బయటకు వచ్చిన అనంతరం మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కంటతడి పెట్టుకుంటూ మీడియా సమావేశం నిర్వహించారు."నా కులం దళితమని, దానివల్లనే ఇలా అవమానిస్తారా?" అంటూ ఆవేదన వ్యక్తం చేశారు. సహచర మంత్రే జంతువుతో పోల్చడమంటే చాలా బాధగా ఉందన్నారు. రేపటిలోపు పొన్నం ప్రభాకర్ బహిరంగ క్షమాపణ చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు.అలాగే ఈ విషయం పై ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, మీనాక్షి నటరాజన్ లకు లేఖలు రాశానని, త్వరలోనే ఢిల్లీ వెళ్లి సోనియా గాంధీ, రాహుల్ గాంధీ లను కలుస్తానని చెప్పారు

**- "నా మాటలను వక్రీకరించారు" - పొన్నం ప్రభాకర్**

ఇక మంత్రి పొన్నం ప్రభాకర్ తనపై వచ్చిన ఆరోపణలను ఖండించారు."నేను లక్ష్మణ్‌ను ఉద్దేశించి మాట్లాడలేదు. నా సిబ్బందిని ఉద్దేశించి సాధారణ వ్యాఖ్య చేశాను. దానిని కొందరు కావాలనే వక్రీకరించారు," అని స్పష్టం చేశారు. అడ్లూరిపై తనకు, పార్టీకీ గౌరవం ఉందని, ఇది రాజకీయ కుట్ర ఫలితమని తెలిపారు.

**- దళిత నేతల మద్దతు - తీవ్ర విమర్శలు**

దళిత నేతలు, మాజీ మంత్రి మోత్కుపల్లి నర్సింహులుతో పాటు అనేక మంది పొన్నం ప్రభాకర్‌పై ఆగ్రహం వ్యక్తం చేశారు."దళిత మంత్రిని కించపరచడం అనర్థం. పొన్నం వెంటనే క్షమాపణ చెప్పాలి," అని హెచ్చరించారు. క్షమాపణ రాకపోతే ఉద్యమిస్తామని దళిత సంఘాలు ప్రకటించాయి.

**- ఉపఎన్నికల దశలో కాంగ్రెస్‌లో విభేదాలు**

టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ ఇద్దరు మంత్రులను సంయమనం పాటించాలని కోరారు."ఇలాంటి సంఘటనలు పార్టీ ప్రతిష్టను దెబ్బతీస్తాయి," అని హెచ్చరించారు.ఉపఎన్నికల సమయంలో ఈ వివాదం బయటపడటం వల్ల దళిత వర్గాల మద్దతుపై ప్రభావం పడొచ్చనే ఆందోళన కాంగ్రెస్ వర్గాల్లో వ్యక్తమవుతోంది.

## హైకోర్టు తీర్పుపై ఉత్కంఠ

**సూర్య ఉమ్మడి కరీంనగర్ జిల్లా ప్రతినిధి**

**- రోజులు లెక్కబెట్టుకుంటున్నారు..**

సోమవారం బీసీ రిజర్వేషన్లకు వ్యతిరేకంగా నమోదైన పిటిషన్ ను సుప్రీంకోర్టు కొట్టివేసినా..నేటి హైకోర్టు తీర్పుకోసం వేచి చూడాల్సిన పరిస్థితి నెలకొంది. రాష్ట్ర సర్వోన్నత కోర్టుతీర్పు కోసం రోజులు లెక్కబెట్టుకుంటున్నారు. ప్రస్తుతం ఖరారైన స్థానాల్లో పోటీకి ఉవ్విళ్లూరుతున్న వారికి రిజర్వేషన్లు చెల్లుబాటవుతాయా? హైకోర్టు.. ఎన్నికల ప్రక్రియ మొత్తాన్ని రద్దు చేస్తుందా? అనే విష యంపైనే చర్చించుకోవడం కనిపిస్తోంది.



**- హైకోర్టు తీర్పుపైనే అందరి దృష్టి**

స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ ప్రభుత్వం జారీచేసిన జీవోకు వ్యతిరే కంగా దాఖలైన పిటీషన్పై ఈనెల 8న హైకోర్టు విచారణ జరుపనుంది. షెడ్యూల్ విడుదల తర్వాత కోర్టులు ఎన్నికల ప్రక్రియలో జోక్యం చేసుకోవు. కానీ.. ప్రభుత్వం బీసీలకు రిజర్వేషన్లు పెంచింది. ఎన్నికల షెడ్యూల్ విడుదలయ్యేలోపే పలువురుకోర్టును ఆశ్రయించారు. అయితే, షెడ్యూల్ ప్రకటించినా.. తాము పిటిషన్పై విచారణ చేపడతామని కోర్టు ఇప్పటికే స్పష్టం చేసింది. అయితే, పెంచిన రిజర్వేషన్ల ప్రకారం ఎన్నికల నిర్వహణకు గ్రీన్ సిగ్నల్ ఇస్తుందా? లేక అభ్యంతరం చెబుతుం దా? అనేది ఆసక్తికరంగా మారింది

## "ప్రతిభ" ప్రదర్శించి.. "ఉద్యోగం" సాధించిన "ఆమని"...

**సూర్య రామడుగు .**

కరీంనగర్ జిల్లా రామడుగు మండలం కోరుటపల్లి గ్రామానికి చెందిన బందారపు తిరుపతి భాగ్య దంపతుల కుమార్తె ఆమని. రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల ప్రకటించిన గ్రూప్-2 ఫలితాలలో ఎంపీఓగా 765 ర్యాంకుతో ఉద్యోగాన్ని సాధించింది. రామడుగు మండల కేంద్రంలోని బ్రిలియంట్ మోడల్ పాఠశాలలో చిన్నప్పటి నుండి పదవ తరగతి గంగాధర లోని సాయి మానస కళాశాలలో ఇంటర్మీడియట్ కరీంనగర్ ఆల్ఫోర్స్ డిగ్రీ కళాశాలలో 2016-19లో డిగ్రీ 2019-21లో కరోనాకాలం లో కాకతీయ యూనివర్సిటీలో పీజీలో మాస్టర్ ఆఫ్ కామర్స్ విద్యను పూర్తి చేసింది. 2021 నుండి ఎలాంటి కోచింగ్ వెళ్లకుండా ఇంట్లోనే సొంతంగా చదువుకుని ప్రభుత్వం విడుదల చేసిన గ్రూప్ 2,3 నోటిఫికేషన్లో పరీక్షలు రాసి గ్రూప్ 2లో ఎంపీవోగా ఉద్యోగం సాధిం చింది. కాగా గ్రూప్ 3 లో కూడా1:3 లో మరో ఉద్యోగాన్ని కూడా సాధించింది. కాగా ఎంపీఓ ఉద్యోగానికి జాయిన్ అవుతానని ఆమని తెలిపింది.ఆమని తల్లిదండ్రులు గ్రామంలో వ్యవసాయం చేసుకుంటూ జీవిస్తున్నారు. ఈ సందర్భంగా ఆమని సూర్యప్రతినిదితో మాట్లాడుతూ అమ్మానాన్నల కష్టాన్ని చూసి జీవితంలో ఉన్నత ఉద్యోగం సాధించాలని ఒక లక్ష్యాన్ని పెట్టుకుని



ఈ ఉద్యోగాన్ని సాధించానని తెలిపింది. ఉద్యోగం సాధించేందుకు తల్లిదండ్రులు తిరుపతి భాగ్య సోదరులు అనిల్ హరీష్ ల ప్రోత్సాహం జీవితంలో మరువలేనని అన్నారు.ఎంపీఓగా ఉద్యోగం సాధించిన ఆమనిని చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం తో పాటుగ్రామ మండల మాజీ ప్రజా ప్రతి నిధులు గ్రామస్తులు ప్రత్యేకంగా శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. మరి పల్లె వాతావ రణంలో వ్యవసాయ కుటుంబ నేపథ్యం నుండి ఉద్యోగాన్ని సాధించిన ఆమనిని మనము కూడా అభినందించాల్సిందే..

## ప్రమాదవశాత్తు రైలు ఢీకొని వ్యక్తి మృతి

**సూర్య, జమ్మికుంట రూరల్**

జమ్మికుంట మండలంలోని శాయంపేట గ్రామానికి చెందిన పంజాల సాగర్ (45) ప్రమాదవశాత్తు రైలు ఢీకొని మృతి చెందిన సంఘటన జమ్మికుంట మండలంలో చోటు చేసుకుంది. కుటుంబీకులు తెలిపిన వివరాల ప్రకారం... మృతుడు సాగర్ గ్రామంలో కిరాణా షాపు, ట్రాక్టర్ నడుపుకుంటూ జీవనం సాగిస్తున్నాడు. మంగళవారం ఉదయం తన మోటార్ సైకిల్ పై జమ్మికుంటకు కిరాణా సామానుకు వెళుతున్నానని, అలాగే ధర్మారంలో వరి చేను కోసేందుకు హార్వెస్టర్ గిరాకీ కోసం చూసి వస్తానని చెప్పి వెళ్ళాడని, ఈ క్రమంలో ధర్మారం శివారులోని ఎఫ్.సి.ఐ సమీపంలోని వరి చేను చూసి రైల్వే ట్రాక్ దాటుతుండగా ప్రమాదవశాత్తు గుర్తు తెలియని రైలు ఢీకొని మృతి చెందాడు. మృతునికి భార్య మంజుల, కుమారుడు అరుణ్ కుమార్, కూతుర్లు ఉన్నారు. ఈ విషయమై రామగుండం జి.ఆర్.పి హెడ్ కానిస్టేబుల్ గంగారపు తిరుపతి ని వివరణ కోరగా కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.



## బక్కారెడ్డి కుటుంబానికి మాజీ ఎంపి వినోద్ కుమార్ పరామర్శ

**సూర్య, హుజురాబాద్ రూరల్**

హుజురాబాద్ మండలం కందుగుల గ్రామములో ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన మాజీ జడ్పీటిసి సభ్యులు పడిదం బక్కారెడ్డి కుటుంబాన్ని మంగళ వారం కరీంనగర్ మాజీ ఎంపి బోయినపల్లి వినోద్ కుమార్ సందర్శించి పరామర్శించారు. ఆయన మృతి పట్ల తన ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. ఒక నిబద్ధత కలిగిన గులాబీ సైనికుడిని పార్టీ కోల్పోయిందని, మంచి మనిషి ప్రజల నుంచి దూరమయ్యాడని ఈ సందర్భంగా ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ బండ శ్రీనివాస్, సింగిల్ విండో చైర్మన్ ఎడవెల్లి కొండల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## ఏసీబీ ఉచ్చులో కరీంనగర్‌లో డ్రగ్స్ కంట్రోల్ అధికారులు

(మొదటి పేజి తరువాయి)

పుల్లూరి రాము (A-3) పై అవినీతి నిరోధక శాఖ అధికారులు చర్యలు చేపట్టారు.ఏసీబీ అధికారుల సమాచారం ప్రకారం ఫిర్యాదుదారు ఫార్మసీ వార్షిక తనిఖీ సందర్భంగా పుల్లూరి రాము (A-3) రూ. 20,000 లంచం తీసుకున్నాడు. ఆ సమయంలో ఏసీబీ అధికారులు సాక్ష్యాలతో సహా పట్టుకున్నారు.AO-1, AO-2 తమ విధులను సక్రమంగా నిర్వర్తించకుండా అనవసర ప్రయోజనం పొందేందుకు కుట్ర పన్నినట్టు నిర్ధారించారు. ముగ్గురు నిందితులను కరీంనగర్ SPE, ACB ప్రత్యేక న్యాయమూర్తి ముందు హాజరుపరిచమని ...కేసు దర్యాప్తులో ఉందని ఏసీబీ అధికారులు తెలిపారు.ఏ ప్రభుత్వ ఉద్యోగి లంచం డిమాండ్ చేసిన పక్షంలో, వెంటనే ACB టోల్ ఫ్రీ నంబర్ 1064 కి కాల్ చేయాలని ఏసీబీ అధికారులు విజ్ఞప్తి చేశారు.

## అందరి చూపు నేటి కోర్టు తీర్పు పైనే.

**- స్థానిక సంస్థల ఎన్నికలపోటీ పై మదన పడుతున్న ఆశావాహులు.**

**- మండలంలో మొదలైన స్థానిక సంస్థల ఎన్నికల ప్రచారాలు.**

**సూర్య చందుర్తి.**



42 శాతం బీసీ రిజర్వేషన్ పై నేటి కోర్టు తీర్పుతో ఉత్కంఠకు తెరపడనుందని చందుర్తి మండలానికి చెందిన వివిధ పార్టీల నాయకులు నేడు వెలబడే కోర్టు తీర్పు కోసం ఎదురు చూస్తున్నారు. ఎన్నికల షెడ్యూలు రావడంతో జిల్లా అధికారులు రిజర్వేషన్ల గెజిట్ ను విడుదల చేయడంతో ఆయా రిజర్వేషన్ల ప్రకారం పోటీ చేయడానికి ఆశావాహులు మదన పడుతూనే అంతర్గతంగా ఓటర్స్ ను కలిసి పోటీ చేయాలనుకుంటున్నాను ఎలా ఉంటాది ఎవరికి టిక్కెట్టు రానుంది అంటూ ఆశావాహులు కోట్ల ప్రచారాలు మొదలుపెట్టారు. మండలములో వివిధ పార్టీల నాయకులు కార్యకర్తల సమావేశాలను ఏర్పాటు చేస్తూ తమ పార్టీ అభ్యర్థుల గెలుపు కోసం కృషి చేయాలని చెప్పుకుంటూనేఆశావాహులు ఎవరి దీమలో వారు కార్యకర్తలను కలిసి మనసులో ఉన్న మాటను కార్యకర్తలకు తెలియజే స్తున్నారు. అంతర్గతంగా ఓటర్స్ ను కలిసి పోటీ చేస్తున్నానంటూ అవకాశం ఆశావాహులు ఓట్లు అభ్యర్థిస్తున్నారు. నేటి కోర్టు తీర్పుతో ఎన్నికల విది, విధానాలు తెలియబోతున్నాయని మండల నాయకులు అంటున్నారు. అధి కార కాంగ్రెస్ పార్టీ, టిఆర్ఎస్ పార్టీ, బిజెపి పార్టీలు ఆయా పార్టీల జిల్లా ఇన్చార్జిలతో మండలములో సన్నాహక సమావేశాలు ఏర్పాటు చేసి పార్టీలో గెలుపుకు కృషి చేయాలని ఆయా పార్టీల కార్యకర్తలను ఉత్తేజ పరుస్తున్నారు.

## కలెక్టరేట్లో వాల్మీకి జయంతి వేడుకలు

**సూర్య జగిత్యాల అర్బన్**

ప్రపంచానికి ధర్మం, న్యాయం, సత్యం, సేవా మార్గాలను చాటిన శ్రీ రామాయణ మహాకావ్య రచయిత, ఆదికవి వాల్మీకి మహర్షి జయంతి సందర్భంగా మంగళవారం జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ ఆ మహనీయుని చిత్రపటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఇతిహాస రామాయణ మహాకావ్యాన్ని గ్రంథం రూపంలో మానవాళికి అందించిన మహనీయుడు మహర్షి అన్నారు. అన్నదమ్ముల బంధాన్ని, ఇచ్చిన మాటకు కట్టుబడే విధానం, గురు భక్తి లాంటి ఆచరనీయమైన పద్ధతులను రామాయణం ద్వారా రచించారని గుర్తు చేశారు.ఈరోజు వాల్మీకి జయంతి సందర్భంగా, మనకు జీవిత పాఠాలను నేర్పిన రామాయణాన్ని గుర్తు చేసుకోవాలి అని పేర్కొన్నారు.వాల్మీకి రచించిన రామాయణం, మంచి మీద చెడు విజయం సాధిస్తుందన్న సందేశాన్ని అందిస్తుంది అని అన్నారు.ఇది కేవలం ఒక కథ మాత్రమే కాదు, ధర్మం, నీతి, స్నేహం, కుటుంబ విలువలను మనకు నేర్పే ఒక అద్భుత పాఠంలా ఉపయోగపడుతుందని తెలిపారు.ప్రతియేట అక్టోబర్ 7న మహర్షి వాల్మీకి జయంతిని రాష్ట్ర పండుగగా గుర్తిస్తూ ప్రభుత్వం అధికారికంగా నిర్వహిస్తుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ లు బిఎస్ లత, బి. రాజా గౌడ్, జిల్లా బి.సి సంక్షేమ శాఖ అధికారిణి సునీత, జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖ అధికారి రఘువరన్, డిపివో మదన్ మోహన్, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.




నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
రాజన్నసిరిసిల్ల
బుధవారం 8 అక్టోబర్ 2025



# నేత్ర పర్వంగా సిరిసిల్ల శ్రీశాల వెంకటేశ్వరుని రథోత్సవం

**- గోవింద నామస్మరణతో మారు మోగిన పురవీధులు - హాజరైన కేటీఆర్, ఆది శ్రీనివాస్**

**సూర్య రాజన్న సిరిసిల్ల.**
రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రం, నేతన్నల ఖిల్లాగా ప్రసిద్ధి చెందిన సిరిసిల్ల పట్టణం, మంగళవారం ఆధ్యాత్మిక శోభతో వెలిగిపోయింది. వార్షిక బ్రహ్మోత్సవాలలో భాగంగా సిరిసిల్లలో వెలసిన శ్రీశాల లక్ష్మీ వెంకటేశ్వర స్వామి వారి రథోత్సవం నేత్రపర్వంగా, కమనీయంగా జరిగింది. జిల్లా నలుమూలల నుంచి తరలివచ్చిన లక్షలాది భక్తుల గోవింద నామస్మరణ మధ్య స్వామివారి రథం పురవీధుల్లో వైభవంగా విహరించింది.

**-రథోత్సవంలో పాల్గొన్న స్థానిక ఎమ్మెల్యే కేటీఆర్**
బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్,మాజీ మంత్రి, స్థానిక ఎమ్మెల్యే కల్వకుంట్ల తారకరామారావు మంగళవారం జరిగిన శ్రీ వెంకటేశ్వర స్వామి రథోత్సవములో పాల్గొన్నారు. స్వామి వారి రథానికి పూజలు నిర్వహించి కొబ్బరికాయ సమర్పించారు. కేటీఆర్ వెంట టెస్కాబ్ చైర్మన్ కొండూరి రవీందర్రావు, మాజీ మున్సిపల్ చైర్పర్సన్ జిందం కళా చక్రపాణి,బిఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు జిందం చక్రపాణి,పార్టీ సీనియర్ నాయకులు బొల్లి రామ్మోహన్,గుండ్లపల్లి పూర్ణచందర్, దార్ల సందీప్, గూడూరు ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

**-స్వామివారికి ప్రత్యేక పూజలు చేసిన ప్రభుత్వ విప్**
శ్రీ వెంకటేశ్వర స్వామి రథోత్సవం సందర్భంగా మంగళవారం రాష్ట్ర ప్రభుత్వ విప్ వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆయన వెంట మార్కెట్ కమిటీ చైర్మన్ వెలుముల



స్వరూప తిరుపతిరెడ్డి, సిరిసిల్ల పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు చొప్పదండి ప్రకాష్, జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు కాముని వనిత తదితరులు ఉన్నారు.

**-శ్రీశాల వేంకటేశ్వర స్వామి స్థల ప్రశస్తత**
సిరిసిల్లలో వెలసిన శ్రీ లక్ష్మీ వేంకటేశ్వర స్వామి దేవాలయం 400 సంవత్సరాలకు పైగా అపార మైన చరిత్ర, ప్రాశస్త్యం కలిగి ఉంది. పూర్వం ఈ ప్రాంతంలో కేశవనాథ స్వామి కొలువై ఉండేవా రు. కాకతీయుల కాలంలో మొగలాయిల దండ యాత్రల కారణంగా కేశవనాథ స్వామి విగ్రహం ధ్వంసమైంది. ఆ తర్వాత, శ్రీశాల సర్దేశాయి చెన్నమనేని తుక్కారావు, మీనారావులకు మాంద వ్య నదీ తీరాన అచ్చం తిరుమలలో కొలువై ఉన్న శ్రీవారిని పోలిన విగ్రహం లభించింది. అదే నేడు సిరిసిల్లలో పూజలందుకుంటున్న శ్రీ లక్ష్మీ వేంకటే శ్వర స్వామిగా భక్తుల పాలిట కొంగుబంగారమై వెలుగొందుతున్నారు.ఈ ఆలయాన్ని తిరుమల తిరుపతి ఆలయ తరహాలోనే తీర్చిదిద్దారు. ఇక్కడ కూడా తిరుమల తరహాలో అన్ని రకాల వాహన సేవలు నిర్వహించడం ఈ ఆలయానికి ఉన్న ప్రత్యేకత. రాష్ట్రంలోనే అత్యంత ఎత్తైన రథం ఈ ఆలయానికే సొంతం కావడం విశేషం.

**-రథోత్సవ వైభోగం, భక్తుల విశ్వాసం**
వార్షిక బ్రహ్మోత్సవాలలో రథోత్సవం అత్యంత ముఖ్య ఘట్టం. రథోత్సవం రోజున స్వామివారు ఉభయదేవేరులతో కలిసి రథంపై పురవీధుల్లో విహరిస్తారు. అంతకుముందు ఆలయంలో ప్రత్యేక హోమాలు, పూజలు నిర్వహించి, స్వామి వారి ఉత్సవ విగ్రహాన్ని రథంపై ప్రతిష్ఠిస్తారు. భక్తుల విశ్వాసం ప్రకారం, రథంపై కొలువుదీరిన శ్రీలక్ష్మీ వేంకటేశ్వరస్వామిని దర్శించుకుంటే కోరికలు నెరవేరుతాయని, సకల పాపాలు తొలగిపోతాయని ప్రగాఢ నమ్మకం. అందుకే, రథోత్సవానికి తరలివచ్చే భక్తజన సందోహం అంతా ఇంతా కాదు. వేలాది మంది భక్తులు రథాన్ని లాగేందుకు ఉత్సాహం చూపగా, వారి గోవింద నామస్మరణ ఆ ప్రాంతమంతా మార్మోగి పోయింది.ఈ రథోత్సవం సిరిసిల్ల ప్రాంత ప్రజల సాంస్కృతిక, ఆధ్యాత్మిక జీవితంలో ఒక ముఖ్యమై న పండుగ. స్వామివారి రథం కదిలే ప్రతి అడుగులో భక్తుల భక్తి పారవశ్యం, దైవ విశ్వాసం స్పష్టంగా కనిపించాయి.ఈ ఉత్సవానికి ఆలయ కమిటీ, అధికారులు అన్ని ఏర్పాట్లు చేయగా, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకు ండా పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. మొత్తానికి సిరిసిల్ల శ్రీశాల వెంకటేశ్వర స్వామి రథోత్సవం భక్తులకు కనులపండుగ చేసింది.

## పాలిటెక్నిక్ విద్యార్థులకు డిగ్రీల ప్రధానం

**సూర్య, వేములవాడ**
వేములవాడ మండలం అగ్రహారంలోని శ్రీ రాజరాజేశ్వర స్వామి ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో మంగళవారం గ్రాడ్యుయేషన్ డే ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా 2022-2025 విద్యా సంవత్సరములో ఉత్తీర్ణులైన విద్యార్థిని విద్యార్థులకు డిగ్రీలను ప్రదానము చేశారు.ఇట్టి కార్యక్రమానికి ప్రిన్సిపాల్ పి ప్రభాకర చారి అధ్యక్షత వహించగా, ముఖ్య అతిథులుగా సెస్ డీఈ ఎం రామసుబ్బ రెడ్డి, సెస్ ఏడీఈ ఎస్ రమేష్ హాజరయ్యారు. వారు మాట్లాడుతూ విద్యార్థులు ఇప్పుడే చదివితే ఉన్నత స్థితిలో రాణిస్తారని, ర్యాంకుల పట్ల దృష్టిపెడుతూ, విషయపరిజ్ఞానాన్ని సంపాదించి భవిష్యత్తులో ఉన్నత స్థితిలోకి రావాలని తెలిపారు. అనంతరం విశ్రాంత ప్రిన్సిపాల్ డాక్టర్ బి రాజగోపాల్ ఉత్తీర్ణులైన విద్యార్థిని విద్యార్థులకు కృతజ్ఞతలు తెలిపారు. తన తండ్రి రిటైర్డ్ ఎంఈఓ భాగ్యనగర్ ప్రభాకర్ పెద్దపల్లి గారి జ్ఞాపకార్థం కళాశాలలో "భాగ్యనగర్ ప్రభాకర్ స్మారక ప్రతిభ అవార్డు" ను ప్రారంభిస్తున్నట్లు తెలియజేశారు. ఎలక్ట్రికల్, ఎలక్ట్రానిక్స్ విభాగములో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థినికి 10,000 బహుమతి ప్రదానం చేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమములో శాఖాధిపతులు మాణిక్యం, రవీందర్, శంకరయ్య, విష్ణుకుమార్, శరణ్య, అన్నపూర్ణ, కార్యాలయ పర్యవేక్షణ అధికారి మంజుల, ఉపన్యాసకులు, కళాశాల సిబ్బంది విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

## మాదిగలకు మంత్రి పొన్నం ప్రభాకర్ బేసేరాతుగా క్షమాపణ చెప్పాలి

**- ఎమ్మార్పీఎస్ చందుర్తి మండల శాఖ**

**సూర్య, చందుర్తి**
తెలంగాణ రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ హైదరాబాదులోని జూబ్లీహిల్స్ లో జరిగిన పాత్రికేయుల సమావేశంలో మాదిగలను కించపరిచే విధంగా ఆత్మ గౌరవాన్ని దెబ్బతీసే విధంగా




మాట్లాడిన విధానాన్ని మంగళవారం రోజున చందుర్తి ఎమ్మార్పీఎస్ మండ ల శాఖ పత్రికా ముఖంగా తీవ్రంగా ఖండించింది. ఈ సందర్భంగా ఎంఆర్పిఎస్ నాయకులు దుమ్ము అంజయ్య మాట్లాడుతూ పాత్రికేయుల సమావేశంలో మంత్రి చేసిన వ్యాఖ్యలు మాదిగల ఆత్మగౌరవాన్ని దెబ్బతీసే విధంగా అలాగే సహచర మంత్రి అయిన అడ్లూరి లక్ష్మణ్ ను కించపరిచే విధంగా ఉన్నాయని వెంటనే మంత్రి పొన్నం ప్రభాకర్ మాదిగలకు బహిర ంగంగా క్షమాపణ చెప్పాలని లేనిపక్షంలో మందకృష్ణ మాదిగ ఆదేశాను సారం ఉమ్మడి కరీంనగర్ జిల్లాలోని అన్ని మండల కేంద్రాలలో ఆందోళన కార్యక్రమాలు చేపడతామని ఈ సందర్భంగా అన్నారు ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు తల్లె శంకర్, లింగంపల్లి అర్జున్, లింగంపల్లి శంకర్, మల్యాల లక్ష్మి రాజాం, కొమ్ము పోశయ్య, గుడిసె నర్సయ్య, ముదిగంపెల్లి ప్రభాకర్, తదితరులు పాల్గొన్నారు.

## నేత్రపర్వంగా శివ కేశవ ఆలయాల రథోత్సవం

**సూర్య, ముస్తాబాద్**
ముస్తాబాద్ పట్టణ కేంద్రంలోని శివ కేశవ ఆల యాల రథోత్సవం నేత్రపర్వంగా సాగింది. భక్తుల జయజయధ్వానాలు,గోవింద నామస్మరణ ల మధ్య స్వామివారిని రథోత్సవం కనుల పండు వలా జరిగింది. పట్టణ నలుమూలల నుంచి పెద్ద సంఖ్యలో భక్తులు తరలివచ్చి రథోత్సవాన్ని వీక్షిం చారు. బ్రహ్మోత్సవాల్లో భాగంగా మంగళవా రం స్వామివారు ఉభయదేవేరులతో కలిసి రథో త్సవంపై పురవీధుల్లో విహరించారు. ఉదయం ఆలయంలో హోమం,స్వామివారికి ప్రత్యేక పూజ లు నిర్వహించారు. అనంతరం స్వామివారి ఉత్స వ విగ్రహాన్ని రథంపై ప్రతిష్టించి ప్రత్యేక పూజలు చేశారు. ఆ తర్వాత వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులు రథంపై కొలువుదీరిన స్వామివా రినిదర్శించుకొని,మొక్కులు చెల్లించుకు న్నారు.



సాయంత్రం సమయంలో రథోత్సవం నిర్వహిం చగా.. పెద్ద సంఖ్యలో భక్తులు తరలివ చ్చారు. జాతర నేపథ్యంలో పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాటు చేశాం

## సీజేపై దాడికి యత్నించిన న్యాయవాదిని నిషేధించాలి

**- బార్ అసోసియేషన్ అధ్యక్షులు గుడిసె సదానందం**

**సూర్య, వేములవాడ**



సుప్రీంకోర్టులో కేసు విచారణ సమయంలో చీఫ్ జస్టిస్ బిఆర్ గవాయ్ పై సోమవారం ఓ లాయర్ దయాస్ వద్దకు వెళ్లి షూ తీసి ఆయనపై విసిరేం దుకు ప్రయత్నించడం రాజ్యాంగంపై దాడి అని వేములవాడ బార్ అసోసి యేషన్ అధ్యక్షులు గుడిసె సదానందం అన్నారు. మంగళవారం దాడికి ప్రయత్నించడాన్ని నిరసిస్తూ కోర్టు ప్రధాన ద్వారం ముందు న్యాయవాదు లతో నిరసన తెలిపి కోర్టు విధులను బహిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీజే పై దాడికి యత్నించిన లాయర్ పై జీవితకాల నిషేధం విధించాలని, భారత రాజ్యాంగ రక్షకుడైన చీఫ్ జస్టిస్ పై దాడిపట్ల ఆగ్రహం వ్యక్తం చేశారు. భవిష్యత్తులో ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా ప్రభుత్వం నిర్దాక్షిణ్యంగా వ్యవహరించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు కట్కం జనార్దన్, క్రీడల కార్యదర్శి మనోహర్,నాగుల సత్యనారాయణ ,విద్యాసాగర్ రావు,దేవేందర్, రాజు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా వాల్మీకి జయంతి

**- నివాళులు అర్పించిన బోయ సంఘ సభ్యులు**

**సూర్య, గంభీరావుపేట**
వాల్మీకి మహర్షి జయంతి వేడుకలను మంగళవారం గంభీరావుపేట మండల కేంద్రంలో బోయ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భ ంగా వాల్మీకి చిత్రపటానికి పూలమా లలు వేసి ఘన నివాళి అర్పించారు.



ఈ కార్యక్రమంలో బోయ సంఘం అధ్యక్షుడు చీకోటి బాలయ్య సభ్యులు మండల రాములు మండల భరత్ మండల లక్ష్మణ్ మనోజ్ కుమార్ గుర్ల స్వామి రవి సంజు రవి నారాయణ సంఘ సభ్యులు పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీ వెంకటేశ్వర స్వామి కళ్యాణం

**- మొక్కులు చెల్లించుకున్న న్యాప్కాబ్ చెర్మన్ కొండూరు రవీందర్ రావు**

**సూర్య, గంభీరావుపేట**
గంభీరావుపేట మండల కేంద్రంలో పూసల సంఘం ఆధ్వర్యంలో శ్రీ వెంకటేశ్వర స్వామి - అలివేలు మంగ పద్మావతి సమేత కళ్యాణ మహోత్స వం అంగరంగ వైభవంగా మంగళ వారం నిర్వహించారు. ఈ కళ్యాణ



మహోత్సవానికి న్యాప్కాబ్ చైర్మన్ కొండూరు రవీందర్రావు హాజరై స్వామివారికి మొక్కులు చెల్లించుకున్నారు. ఈ కార్యక్రమంలో సెస్ డైరెక్టర్ గౌరినేని నారాయణరావు, మాజీ జెడ్పిటిసి మల్లు గారి నరసయ్య గౌడ్ బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు వెంకటస్వామి గౌడ్,నాయకులు ముచ్చర్ల మల్లేశం యాదవ్, బండ రమేష్, పిట్ల బాబు పూసల సంఘ సభ్యులు పలువురు నాయకులు మహిళలు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## రాజన్న ఆలయంలో ప్రత్యేక పూజలు

**సూర్య, వేములవాడ**
వేములవాడ రాజన్న ఆలయంలో మంగళవారం రేవతి నక్షత్రం సందర్భ ంగా అర్చకులు ప్రత్యేక పూజలు చేశా రు. అనంత పద్మ స్వామికి పంచోప నిషద్వారా అభిషేకం, శ్రీ పార్వతి రాజరా జేశ్వర స్వామికి మహన్యాస



పూర్వక ఏకాదశ రుద్రాభిషేకం, పరివారదేవతార్చనలను ఘనంగా నిర్వహించారు. స్వామివార్లను అధిక సంఖ్యలో భక్తులు దర్శించుకున్నారు.



నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com



# మంత్రి లక్ష్మణ్ కుమార్ పై మంత్రి పొన్నం వ్యాఖ్యలు తగవు

**సూర్య పెగడపల్లి**

రాష్ట్ర సంక్షేమం శాఖ మంత్రి, దళిత నాయకుడు అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ను ఉద్దేశించి సహచర మంత్రి పొన్నం ప్రభాకర్ చేసిన వ్యాఖ్యలు తగవని మండల కాంగ్రెస్ నాయకులు, ఎమ్మార్పీఎస్, దళిత సంఘ నాయకులు అన్నారు. మండల కేంద్రంలో మంగళవారం నల్ల బ్యాడ్జీలు ధరించి ఎమ్మార్పీఎస్, దళిత సంఘ నాయకులు నిరసన తెలియజేశారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ హైదరాబాద్ లోని ఒక కార్యక్రమానికి మంత్రులు ప్రభాకర్, వివేక్ వెంకటస్వామి లు ముందుగా చేరుకుని సహచర మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ఇంకా రాలేదని ఆయన పట్ల మంత్రి ప్రభాకర్ ఏవైతే



వ్యాఖ్యలు చేశారో వాటిని వెనక్కి తీసుకోవాలని అన్నారు. దళితుడు అయినందునే మంత్రి లక్ష్మణ్ కుమార్ ను మంత్రి ప్రభాకర్ వ్యాఖ్యలు చేశారని, మంత్రి లక్ష్మణ్ కుమార్ ధర్మపురి నియోజకవర్గం అభివృద్ధితో పాటు సంక్షేమానికి కృషి చేస్తున్న మంత్రిపై ఇలాంటి వ్యాఖ్యలు చేయడం మంత్రి ప్రభాకర్ తగదని హితవు పలికారు. మంత్రి ప్రభాకర్ చేసిన వ్యాఖ్యలు వెంటనే వెనక్కి తీసుకొని బేషరతుగా క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు, ఏఎంసీ చైర్మన్ బుర్ర రాములు గౌడ్, ఉపాధ్యక్షులు సంధి మల్లారెడ్డి, తడగొండ రాజు చాట్ల విజయభాస్కర్, పూసల తిరుపతి, కడారి తిరుపతి, చెట్ల కిషన్, తోట మల్లేశం, ఆకుల విష్ణు ఐలేని వంశీధర్ రావు, ముదిగంటి పవన్ రెడ్డి, మేక తిరుపతిరెడ్డి, నీరటి రాజ్ కుమార్, మందపల్లి అంజయ్య, మోదుంపల్లి అంజయ్య, దికొండ మహేందర్, కాంతమ్మ కొత్తూరు బాబు బొమ్మను దయాకర్, భూమయ్య, సుంకే రాజయ్య, లక్ష్మణ్ లక్ష్మీరాజం, బాబు, నారాయణ, కృష్ణ, లింగయ్య తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి అడ్లూరి పై పొన్నం ప్రభాకర్ చేసిన వాక్యాలు తగదు

**సూర్య, గొల్లపల్లి**



రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ పై మంత్రి పొన్నం ప్రభాకర్ చేసిన అనుచిత వాక్యాలు తాగవని కాంగ్రెస్ పార్టీ నాయకులు అన్నారు. జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండల కేంద్రంలో మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మీడియా సమావేశం నిర్వహించడం జరిగింది. జూబ్లీహిల్స్ ఉపఎన్నిక సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ ఆయన యొక్క సహచర మంత్రి అయిన దళిత సామాజిక వర్గానికి చెందిన రాష్ట్ర మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ పైన చేసినటువంటి అనుచిత వ్యాఖ్యలను మంత్రి పొన్నం ప్రభాకర్ వెనక్కి తీసుకొని వెంటనే బహిరంగ క్షమాపణ చెప్పాలని మండల కాంగ్రెస్ పార్టీ తరపున కోరుతున్నమన్నారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ముస్కు నిశాంత్ రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ భీమ సంతోష్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## సీనియర్ సిటిజెన్స్ అసోసియేషన్ ను ఆశ్రయించిన వృద్ధురాలు

**సూర్య జగిత్యాల ప్రతినిధి**



జగిత్యాల పట్టణముకు చెందిన కట్లోరి అనసూయ (70) అనే వృద్ధురాలు అనారోగ్యం తో భాద పడుతతున్నా కొడుకులు, కోడళ్ళు పట్టించుకోవడం లేదని ఆల్ సీనియర్ సిటిజెన్స్ అస్సోసియేషన్ జిల్లా అధ్యక్షులు హరి అశోక్ కుమార్ ను ఆశ్రయించింది. ఈ మేరకు ఆర్డీవో మధుసూదన్ కు ఫిర్యాదు చేయగా అన సూయ కొడుకులు,కోడళ్ల పై వయోవృద్ధుల రక్షణ చట్టం కింద కేసు నమోదు చేశారు. అలాగే జగిత్యాల రూరల్ మండలం అంత్రగామ కు చెందిన పోకల గంగమ్మ ఫిర్యాదు పై ఆమె నలుగురు కొడుకులకు సీనియర్ సిటిజెన్స్ కార్యాలయం లో హరి అశోక్ కుమార్ కౌన్సిలింగ్ చేయగా వారు గంగమ్మ ను పోషిస్తామని సమ్మతి ఒప్పంద పత్రం అసోసియేషన్ కు అందజేసి వెంట తీసుకెళ్లారు. ఈ కౌన్సిలింగ్ లో జిల్లా ప్రధాన కార్యదర్శి గౌరీశెట్టి విశ్వనాతం, కోశాధికారి వెల్ముల ప్రకాష్ రావు, ఉపాధ్యక్షులు పి. హన్మంత్ రెడ్డి లు పాల్గొన్నారు.

## చిరుధాన్యాలతో ఆహార పదార్థాలు తయారు చేసి ఇవ్వాలి

**- అంగన్వాడి సూపర్వైజర్ స్వరూప రాణి**

**సూర్య జగిత్యాల ప్రతినిధి**

పిల్లలకు చిరుధాన్యాలతో ఆహార పదార్థాలు తయారు చేసి ఇవ్వాలని అంగన్వాడి సూపర్వైజర్ స్వరూప రాణి తెలిపారు. జగిత్యాల పట్టణంలోని 42 వార్డులో మంగళవారం పోషణ మాసోత్సవాన్ని నిర్వహించారు. స్థానికంగా లభించే ధాన్యాలు, చిరుధాన్యాలు, ఆకుకూరలు, కూరగాయలు, పండ్లు తదితర వాటితో ఆహార ప్రదర్శన ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ స్వరూప రాణి మాట్లాడుతూ స్థానికంగా లభించే ధాన్యాలతో వివిధ రకాలైన వంటలు చేసుకోవడంపై అవగాహన కల్పించారు. ప్రతి రోజు ఆహారంలో ఆకుకూరలు, కూరగాయలు ఉండే విధంగా చూసుకోవాలని తెలిపారు. పిల్లలకు ఇంట్లోనే ధాన్యాలతో ఆహార పదార్థాలు చేసి పెట్టాలని బయట చిప్స్ లాంటివి పిల్లలకు పెట్టవద్దన్నారు. ఈ సందర్భంగా తల్లులతో పోషకాహార ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్లు రిజ్వానా బేగం, తిరుమల, శ్రీదేవి, గజాల, షాహిన్, సబియా, పిల్లలు, తల్లులు, గర్భిణీలు, బాలింతలు తదితరులు పాల్గొన్నారు.

## దళితులు ఏ స్థాయిలో ఉన్న వివక్ష తప్పడం లేదు

**- మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్**

**సూర్య జగిత్యాల టౌన్**



మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ దళితులపై జరుగుతున్న వివక్షను మంగళవారం ఒక ప్రకటనలో తీవ్రంగా ఖండించారు. దళితులు సమాజంలో ఏ స్థాయికి ఎదిగినా కూడా వారికి తక్కువగానే చూస్తున్నారు. ప్రపంచ మేధావి, భారత దేశానికి రాజ్యాంగాన్ని అందించిన డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ కాలం నుంచి ఇప్పటిదాకా దళితులపై వివక్షత కొనసాగుతూనే ఉందని ఆయన విచారం వ్యక్తం చేశారు. సమాజంలో కులవివక్ష అంతరించడానికి ఆర్థిక సామాజిక సమానత్వం అవసరం ఉందన్నారు. దళితులు ప్రభుత్వాలు, ఉద్యోగవర్గాలు, ఉన్నతాధికారులు, జాతీయ స్థాయిలో పనిచేస్తున్న అనేక మంది మేధావులపై కూడా వివక్ష కనిపించడం బాధాకరం. బహుజన వాదం పేరుతో బిసి, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ వర్గాలు తమ హక్కుల కోసం ఏకతాటిపైకి పోరాటం చేస్తున్నారని గుర్తు చేశారుసుప్రీం కోర్ట్ చీఫ్ జస్టిస్ భూషణ్ రామకృష్ణ గవాయ్‌పై జరిగిన దాడి, రాష్ట్ర దళిత మంత్రి పై చేసిన అనుచిత వ్యాఖ్యలు ఇవి జాతి జరిగినటువంటి అవమానాలు గా భావిస్తున్నట్లు మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ తెలిపారు. ఇలాంటి వ్యాఖ్యలు, దాడులపై వెంటనే బేషరతుగా క్షమాపణలు చెప్పాలని, వాటిని ఏ సభ్యసమాజం కూడా సమర్థించలేదని మాజీ మంత్రి కొప్పుల ఆగ్రహం వ్యక్తం చేశారు. దళితులపై కొనసాగుతున్న అసమానతలు తక్షణమే ఆగి, సమానత్వ భావన పెంపొందే సమాజం ఏర్పడాలని ఆయన పిలుపునిచ్చారు.

## పోషక ఆహారంతోనే గర్భిణులకు,పిల్లలకు ఆరోగ్యం

**సూర్య,రాయికల్**



రాయికల్ మండలంలోని తాట్లవాయి గ్రామంలో అంగన్వాడి కేంద్రంలో పోషణ మాసం కార్యక్రమంలో భాగంగా సిడిపిఓ మమత ఆధ్వర్యంలో అనుబంధాహార ప్రదర్శన పోషన్ వాటిక గర్భిణీ స్త్రీల గృహ సందర్శనలు వాటి పైన తల్లులకు ప్రత్యక్ష ప్రదర్శన ద్వారా అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా సిడిపిఓ మమత మాట్లాడుతూ స్థానికంగా దొరికే చిరుధాన్యాలు,పప్పులు, కూరగాయలు,ఆకుకూరలు,పండ్లు రోజు ఆహారంలో తీసుకోవాలని,అనుబంధాహారం ప్రాముఖ్యత గూర్చి తల్లులకు అవగాహన కలిగించారు. గర్భిణీ స్త్రీల ఇండ్లను గృహ సందర్శనలు చేసి వారు తీసుకునే జాగ్రత్తలు ఆహారము,ఆరోగ్యము,బరువు రక్తహీనత రోజు ఆహారంలో తీసుకునే ఆహార పదార్థాల పైన కుటుంబ సభ్యులకు అవగాహన కల్పించారు. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాలలో తక్కువ ధరలు ఎక్కువ పోషక విలువలు ఉండే ఆరపదార్థాలు రోజు ఆహారం లో తీసుకునవలసినని మరియు రాగులు, సజ్జలు ఆర్కలు అండ్ కొర్ర లు, జొన్నలు ఆహారంలో తీసుకోవాలని తల్లులకు అవగాహన కల్పించారు. అనంతరం హద్విత అనే పాప జన్మదిన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ సువర్ణ, అంగన్వాడీ టీచర్లు సుజాత,చిట్టెమ్మ,విజయ,గర్భిణీ స్త్రీలు,బాలింతలు,పిల్లల తల్లులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ కొలువులు సాధించిన విద్యార్థులకు ఘన సన్మానం

**సూర్య,రాయికల్**



రాయికల్ పట్టణం లోని వివేకవర్ధిని పూర్వ విద్యార్థులైన ఆర్మూరు శివకుమార్ తెలంగాణ రాష్ట్ర సచివాలయంలో సెక్షన్ ఆఫీసర్ గా,అనుపురం శ్రీకర్ జగిత్యాల టౌన్ ప్లానింగ్ ఆఫీసర్ గా ఎంపికయ్యారు.కాగా వివేకవర్ధిని పాఠశాల ఉపాధ్యాయులు,విద్యార్థుల సమక్షంలో వారిని సన్మానించారు.ఈ కార్యక్రమంలో నూతన కొలువు సాధించిన శివకుమార్ మాట్లాడుతూ లక్ష్యాన్ని పాఠశాల స్థాయిలోనే నిర్ణయించుకొని క్రమశిక్షణ, పట్టుదలతో,నిబద్ధతతో చదివితే ఏదైనా సాధించవచ్చని విద్యార్థులకు సందేశాన్ని అందించారు.అనుపురం శ్రీకర్ మాట్లాడుతూ వ్యక్తి నిర్మాణం పాఠశాల స్థాయిలోనే నిర్మాణమవుతుందని విద్యార్థులు చదువును కష్టం తో కాకుండా ఇష్టపడి చదివితే ఎంతటి ఉన్నత శిఖరాలనైనా అధిరోహించవచ్చని విద్యార్థులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వివేకవర్ధిని పాఠశాల కరస్పాండెంట్ కైరం సత్యం మాట్లాడుతూ తమ పూర్వ విద్యార్థులు గురువులను మించిన శిష్యులైనందుకు ఆనందాన్ని వ్యక్తపరిచారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు భూమేశ్వర్,ఉపేందర్,కుందారపు శ్రీనివాస్,మోర విజయ్, వెంకటేశ్వర రావు,ప్రైమరీ,హై స్కూల్ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## కిమ్స్ మెడికల్ కాలేజీ లో సీటు సాధించిన L.F. S. పూర్వ విద్యార్థి

**సూర్య కోరుట్ల టౌన్**



కోరుట్ల పట్టణంలోని లిటిల్ ఫ్లవర్ స్కూల్ పూర్వ విద్యార్థి తాంద్ర శ్రవణ్ సాయి పట్టుదలతో చదివి హైదరాబాద్ కిమ్స్ మెడికల్ కాలేజీ లో సీటు సాధించిన శ్రవణ్ సాయి ని స్కూల్ వ్యవస్థాపకులు తుమ్మన పల్లి సత్యానారాయణ సన్మానించడం జరిగింది.అనంతరం వారు మాట్లాడుతూ విద్యార్థులు ఇష్టపడి చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించి తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులకు,స్కూల్ కు మంచి పేరు తీసుకురావాలని ఇట్టి ర్యాంక్ సాధించిన శ్రవణ్ సాయి ని ఆదర్శంగా తీసుకుని ప్రస్తుత విద్యార్థులు కూడా భవిష్యత్ లో ఉన్నత స్థానంలో ఉండాలని ఆకాంక్షించ్చారు.ఈ కార్యక్రమంలో స్కూల్ కరస్పాండెంట్ తుమ్మనపల్లి మనోజ్ కుమార్, ప్రిన్సిపాల్ సిరికొండ గంగాధర్,ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## వైభవంగా లక్ష్మీ సరస్వతి హోవనం

**సూర్య జగిత్యాల ప్రతినిధి**



జగిత్యాల రూరల్ మండలం పొలాస లోని 108 శ్రీ చక్ర సహిత శ్రీ లలితా మాత ఆలయంలో మంగళవారం శ్రీ లలితా మూలమంత్ర సహిత లక్ష్మీ సరస్వతీ హోవనం కార్యక్రమాన్ని వాస్తు శాస్త్రా పండితులు శ్రీవేణుగోపాలాచార్య కౌశిక మంగళశాషణమూలతో బ్రహ్మశ్రీ తీగుళ్ల విష్ణుశర్మ శాస్త్రోక్తంగా నిర్వహించారు. లోక కళ్యాణర్థమై పౌర్ణమి సందర్బంగా హెూమాన్ని ఉదయం నుండి మధ్యాహ్నం వరకూ వైభవంగా నిర్వహించారు. సాయంత్రం ఆలయంలో ఫౌండర్ చైర్మన్ చెల్లం స్వరూప ఆధ్వర్యంలో సౌందర్యలహరి, లలితసాహస్రణమా స్తోత్ర పారాయణం, మాణిద్విప వర్ణన పారాయణం చేశారు.సుహాసినిలుభక్తితో శ్రీ చక్రాలకు కుంకుమ అర్చన చేశారు. ఆలయ ఫౌండర్ చైర్మన్ చెల్లం స్వరూప సత్తయ్య ఆధ్వర్యంలో మాతలు, సుహాసినిలు, భక్తులు ఉటూరి కల్యాణి, పాంపట్టి సులోచన, రంగ స్వప్న, ఉటూరి అర్చన, ఎన్నం కిషన్ రెడ్డి, వెంకటేశం, మహేందర్, సత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీకి నూకలు చెల్లాయి

**-పార్టీకి వ్యతిరేక చర్యలు చేస్తే ఉపేక్షించేదే లేదు -జిల్లా నాయకులు పల్లె సదానందం, మచ్చగిరి రాము**

**సూర్య, సెంటినరీ కాలనీ**

తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీకి నూకలు చెల్లాయని పెద్దపల్లి జిల్లా బీజేపీ ప్రధాన కార్యదర్శి పల్లె సదానందం, ఉపాధ్యక్షుడు మచ్చగిరి రాము, సీనియర్ నాయకులు మట్ట శంకర్ అన్నారు. రామగిరి మండలం లో స్థానిక ఎన్నికల సన్నాహక సమావేశం మండల అధ్యక్షుడు కొండు లక్ష్మణ్ ఆధ్వర్యంలో మంగళవారం ఏర్పాటు చేయడం జరిగింది. ముఖ్య అతిథులుగా వారు హాజరయ్యారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ పార్టీ నాయకులు, కార్యకర్తలు పార్టీ సూచన మేరకే పని చేయాలని పార్టీ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే చర్యలు తప్పవన్నారు. మండలంలోని 11 ఎంపీటీసీ స్థానాలకు, జడ్పిటిసి స్థానానికి కార్యకర్తల నుంచి అభ్యర్థనలు స్వీకరించారు. ఈ సందర్భంగా కార్యకర్తలకి కొన్ని సూచనలు చేస్తూ రానున్నది



బిజెపి ప్రభుత్వమేనని, గ్రామ గ్రామాన బిజెపి చాప కింది నీరు లాగా చేరిందని ప్రజలు బీజేపీ పార్టీ అభ్యర్థులను ఆశీర్వదిస్తారని వారు ఆశభావం వ్యక్తం చేశారు. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ప్రజలు నమ్మడం లేదని కాంగ్రెస్ ప్రభుత్వం పై ప్రజలు విరక్తి చెందారని, ఈ ప్రభుత్వానికి నూకలు చెల్లె రోజు దగ్గర్లో ఉందని అన్నారు. కార్యకర్తలందరూ బీజేపీ అభ్యర్థుల గెలుపు కోసం కృషి చేయాలని కలిసికట్టుగా పనిచేస్తే విజయం మనదే అని వారు అన్నారు. మోడీ ప్రభుత్వం అవలంబించిన పథకాలు ఉచిత రేషన్ బియ్యం గ్రామపంచాయతీల అభివృద్ధి జీఎస్టీ రేట్లు తగ్గింపు, దేశ భద్రత లాంటి అనేక కార్యక్రమాలు ప్రజల్లోకి తీసుకెళ్లాలని. మండలానికి సంబంధించిన రామగిరి కిల్లా రోప్ వే కి కూడా కేంద్రమే నిధులు కేటాయించిందని మండల ప్రజలందరికీ తెలియపరచాలని వారు సూచించారు. ఈ కార్యక్రమంలో మండల సీనియర్ నాయకులు పొన్నం సదానందం,పిండి సదానందం, మండల ప్రధాన కార్యదర్శులు తొట్ల రాజు, మద్దూరి సాగర్, ఉపాధ్యక్షులు నాంసాని మహేష్,పిడుగు రాజు, కార్యదర్శులు కొత్త కమలాకర్,బత్తిని శివకుమార్, పట్టణ అధ్యక్షుడు శివ, మహిళా మోర్చా నాయకురాలు రోడ్డ వరలక్ష్మి, ఓబీసీ అధ్యక్షుడు మైదం సందీప్, ఎస్సీ మోర్చా అరుణ్, తదితరులు పాల్గొన్నారు

## సిజేఐ పై దాడిని తీవ్రంగా ఖండిస్తున్నాం

**- న్యాయవాదుల విధుల బహిష్కరణ**

**సూర్య- సుల్తానాబాద్**



సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బిఆర్ గవాయి పై దాడిని తీవ్రంగా ఖండిస్తున్నట్లు బార్ అసోసి యేషన్ అధ్యక్షుడు మేకల తిరుపతి రెడ్డి అన్నారు. సుప్రీంకోర్టు ప్రధాన న్యాయ మూర్తి పైన జరిగిన దుశ్చర్యను నిరసిస్తూ బార్ అసోసియేషన్ న్యాయవాదులు మంగళవారం కోర్టు విధులను బహిష్కరించారు. ఈ సందర్భంగా తిరుపతి రెడ్డి మాట్లాడుతూ దేశ అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు న్యాయమూర్తి పై దాడి చేయడం హేయమైన చర్య అని,. ఇలాంటి ఘటనలు తీవ్రంగా ఖండిస్తున్నామని అన్నారు. ఇటీవలి కాలంలో న్యాయవాదులపై కూడా దాడులు ఎక్కువయ్యాయని ఆవేదన వ్యక్తం చేసారు . న్యాయవాదుల రక్షణ కోసం ప్రత్యేక చట్టం తీసుకురావాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి బోయిని భూమయ్య, న్యాయవాదులు ఆవుల లక్ష్మి రాజం, భూసారపు బాలకిషన్ ప్రసాద్, ఆలూరి శ్రీనివాసరావు, ఓడ్నాల రవీందర్, జోగుల రమేష్, ఆవుల శివ కృష్ణ, బొబ్బిలి శ్యామ్, యుగంధర్, స్నేహ, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

## బీసీ రిజర్వేషన్లు అమలు చేయవలసిందే

**-బీసీ సంఘం ఆధ్వర్యంలో నిరసన**

**సూర్య, సెంటినరీ కాలనీ**



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికలకు ముందు ఇచ్చిన బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు స్థానిక సంస్థల ఎన్నికల్లో కచ్చితంగా అమలు చేసి తీరాల్సిందేనని బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు నల్లవెల్లి శంకర్, బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు మచ్చగిరి రాము డిమాండ్ చేశారు. కమాన్ పూర్ మండల కేంద్రంలోని బస్టాండ్ వద్ద గల అంబేద్కర్ విగ్రహానికి మంగళవారం పూలమాలలు వేసి నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన తెలుగుదేశం పార్టీ అధినేత అప్పటి ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు బీసీలకు రిజర్వేషన్ అవకాశం కల్పించడం వల్ల రాజ్యాధికారంలో బీసీలకు అవకాశం కలిగిందన్నారు. అంతకుముందు కాంగ్రెస్ పరిపాలన కాలంలో బీసీలకు రాజ్యాధికారం అందరి ద్రాక్ష గానే ఉండేదని, అగ్రవర్ణాల ఆధిపత్యం లోనే రాజ్యాధికారం ఉండేదన్నారు. జనాభా దామాషా పద్ధతి ప్రకారం గా ఎవరు ఎంతో వారికి అంత వాటా కేటాయించడం న్యాయమైన పద్ధతిని వెల్లడించారు. ఎట్టకేలకు అధికారం కోసమో ఏమో కానీ కాంగ్రెస్ పార్టీ బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పిస్తామని చెప్పిన హామీని నిలబెట్టుకోవాల్సిన బాధ్యత వారిపైనే ఉందన్నారు. మాయ మాటలతో.. మడమ తిప్పితే.. బీసీల ఆగ్రహానికి కాంగ్రెస్ పార్టీ గురికాక తప్పదని హెచ్చరించారు. మంథని నియోజకవర్గ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు తోట రాజ్ కుమార్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో.. బీసీ నాయకులు జంగపల్లి అజయ్, మల్లారం అరుణ్ కుమార్, కాస రవి, గసిగంటి అజయ్, అనవేన సదయ్య, ఆసం శ్రీనివాస్, రానవేణ రమేష్, కందుల నర్సింగం, మానక ఓదెలు తో పాటు తదితరులు పాల్గొన్నారు.

## అభయాంజనేయ స్వామి విగ్రహానికి వెండి కిరీటం, మకర తోరణం వితరణ

**సూర్య- సుల్తానాబాద్**



సుల్తానాబాద్ మున్సిపల్ పట్టణ పరిధి పూసాల శంభు లింగేశ్వర స్వామి దేవాలయంలో గల అభయాంజనేయ స్వామి విగ్రహానికి లక్ష రూపాయల విలువగల వెండి కిరీటం, పంచలోహాలతో తయారుచేసిన మకర తోరణాన్ని పెద్దపెల్లి జిల్లా ఐఎన్టీయూసీ వైస్ ప్రెసిడెంట్, కాంగ్రెస్ నాయకు లు నీరటి శంకర్ కుటుంబ సభ్యులతో కలిసి అందజేశారు, అనంతరం ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామివారికి అభిషేకం చేశారు. ఈ సంద ర్భంగా పలువురు మాట్లాడుతూ పరమశివుడు, అభయాంజనేయ స్వామిల ఆశీస్సులతో ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని, కష్టాలు తొలగి రైతులు అభివృద్ధి బాటలో నడవాలని కోరారు. అనంతరం పలువురు ప్రజా ప్రతినిధులందరికీ శాలువాలతో ఘనంగా సన్మానం చేశారు. ఈ కార్యక్రమ ంలో మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ సాయిరి, మహేందర్, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు వేగోళం అబ్బయ్య గౌడ్, శంభులింగేశ్వర స్వామి దేవా లయ కమిటీ చైర్మన్ శంకర్ గౌడ్, లక్ష్మీనారాయణ స్వామి దేవాలయ కమి టీ చైర్మన్, పురం హరికిషన్ రావు, ఓదెల మల్లికార్జున స్వామి దేవాలయం కమిటీ డైరెక్టర్ సామల యమునా హరికృష్, దేవాలయ కమిటీ డైరెక్టర్లు కనుకుంట్ల ప్రమీల శ్రీనివాస్, పెగడ శ్యామ్, పిట్టల రమేష్, జూలూరి శ్రీనివాస్, చొప్పరి సుమన్, గుర్రాల శ్రీనివాస్, ఉస్తేం రవి, పురం ప్రేమ్ చందర్ రావు, కంకణాల ఆశాలు, మేకల రాజయ్య, సిద్ధ తిరుపతి, పురం రమణ, వేగోళం శ్రీనివాస్ , పూసాల సాంబమూర్తి, తమ్మనవేణి సతీష్, తిరుపతి రెడ్డి, వలస నీలయ్య, ఆగండ్ల శంకర్, నాగమల్ల ప్రశాంత్, చొప్పరి రాజు, పూసాల అంజయ్య, వేగోళం మధుకర్, పూసాల రాజ్ కుమార్ పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే ఇంట్లో మంత్రులు జూపల్లి, అడ్లూరి సందడి

**సూర్య- సుల్తానాబాద్**



పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు ఇంట్లో మంగళవారం రాష్ట్ర మంత్రులు జూపల్లి కృష్ణారావు, అడ్లూరి లక్ష్మణ్ కుమార్ లు ఎమ్మెల్యేతో కాసేపు సందడి చేశారు. మంగళవారం ఉదయం ఆదిలాబాద్ జిల్లా పర్యటనకు వెళ్తున్న సందర్భంలో ఎలిగేడు మండలం శివపల్లి గ్రామంలోని ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు నివాసానికి రాష్ట్ర పర్యాటక, ఎక్సైజ్, సాంస్కృతిక పురావస్తు శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ, వికలాంగులు, వృద్ధుల సంక్షేమ, ట్రాన్స్‌జెండర్ల సాధికారత శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ చేరుకున్నారు. ఎమ్మెల్యే విజయరమణ రావు మంత్రులకు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా పెద్దపల్లి నియోజకవర్గ అభివృద్ధి కార్యక్రమాల గురించి, స్థానిక సంస్థల ఎన్నికలపై పలు అంశాలపై మంత్రులతో ఎమ్మెల్యే చర్చించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## అనారోగ్య బాధితులకు మంత్రి శ్రీధర్ బాబు భరోసా

**సూర్యమంథని రూరల్**



మంథని మండలంలోని ధర్మారం (గద్దలపల్లి) గ్రామానికి చెందిన తొంబురపు సుష్మ అనారోగ్యంతో చికిత్స పొందుతున్నట్లు సహాయం కొరకు తెలంగాణ రాష్ట్ర ఐటి పరిశ్రమల శాఖ మంత్రి దుదిల్ల శ్రీధర్ బాబుకు తెలుపగా వెంటనే శ్రీధర్ బాబు 2 లక్షల 50 వేలు రూ . ఎల్ ఓ సి నీ మంజూరు చేయించారు.ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు సహాయకులు హైదరా బాద్ లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎల్ ఓ సి పత్రాన్ని లబ్ధిదా రుల కుటుంబ సభ్యులకు అందజేశారు.ఈ సందర్భంగా అండగా నిలిచినా మంత్రి శ్రీధర్ బాబు కు వారి కుటుంబ సభ్యులు ధన్యవాదాలు తెలిపారు.

## ఆర్యవైశ్య సంఘం మండల అధ్యక్షులుగా తాటిపెల్లి

**సూర్య, సెంటినరీ కాలనీ**



కమాన్ పూర్ మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులుగా రెండవ సారీ మండల కేంద్రానికి చెందిన తాటిపల్లి శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శిగా తడుపునూరి శ్రీనివాస్ లు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. మండల కేంద్రంలోని ఆదివరాహస్వామి క్షేత్రం ఆవరణలోని కల్యాణ మండపంలో మంగళవారం ఆర్యవైశ్య సంఘం కమాన్ పూర్ మండల నూతన కమిటీ ఎన్నిక ప్రక్రియ నిర్వహించడం జరిగింది. ఈ ఎన్నికలు నిర్వహణ కార్యక్రమానికి జిల్లా మాజీ అధ్యక్షుడు కోలేటి రమేష్, జనరల్ సెక్రటరీ ఎల్లంకి లింగమూర్తి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కమాన్ పూర్ మండలంలోని ఆర్యవైశ్యులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఉచిత వైద్య శిబిరం

**- 150 మందికి వైద్య పరీక్షలు**

**సూర్యమంథని రూరల్**



కరీంనగర్ మెడికవర్ ఆసుపత్రి ఆధ్వర్యంలో మంగళవారం మంథని మండలం లోని గుంజపడుగు గ్రామం లో ఉచిత వైద్య శిబిరం నిర్వహిం చారు.150 మందికి వైద్య పరీక్షలు చేసి షుగర్, బీపీ, ఈసీజీ పరీక్షలు చేపట్టి రోగనిర్ధారణ చేశారు.ఈ సందర్భంగా మెడికవర్ ఆసుపత్రి సెంటర్ హెడ్ గుర్రం కిరణ్ మాట్లాడుతూ..గుంజ పడుగు గ్రామ ప్రజలకు సూపర్ స్పెషాలిటీ వైద్య సేవలు అందించాలనే ఉద్దేశంతోనే ఈ ఉచిత వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు తెలిపారు.మెడికవర్ ఆసుపత్రిలో పండుగలు, సెలవులతో సంబంధం లేకుండా 24 గంటల పాటు అన్ని రకాల సూపర్ స్పెషాలిటీ వైద్య సేవలు అందుబాటులో ఉంటాయని వెల్లడించారు.ఈ కార్యక్రమంలో గుంజపడుగు మాజీ సర్పంచ్ కుంట రాజు,మెడికవర్ మార్కెటింగ్ మేనేజర్ కోట కరుణాకర్,బొంగోని హరీష్,శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రం సమర్పించిన బీసీ సంక్షేమ నాయకులు

**సూర్య కరీంనగర్**

బీసీ సంక్షేమ, అనుబంధ సంఘ ఆధ్వర్యంలో కోర్టు చౌరస్తా లో ఉన్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి బీసీ విద్యార్థి సంఘం జాతీయ అధ్యక్షులు తాటికుండ విక్రమ్ గౌడ్, బీసీ సంక్షేమ, అనుబంధ సంఘ నాయకులు పూలమాలవేసి వినతి పత్రం సమర్పించినారు. అనంతరం విక్రం గౌడ్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో బీసీలమంతా గత 22 నెలలుగా పోరాటం చేసి సాధించుకున్న 42 శాతం రిజర్వేషన్ల చట్టాన్ని గవర్నర్ ఆమోదించాలని , ఈ రిజర్వేషన్లను అడ్డుకుంటే రాష్ట్రంలో అగ్గి రాజేస్తం అని 42% రిజర్వేషన్లు ఇది బీసీలకు ఇది ఎవరికి ఇచ్చే బిక్ష కాదు అని విక్రమ్ గౌడ్ హెచ్చరించారు. రెడ్డి సంఘం నేతలు అడుగడుగునా అడ్డుకుంటున్న విషయం మీకు తెలియనిది కాదు, ఇలాంటి సమయంలో బీసీలను 42 శాతం రిజర్వేషన్ లు రక్షించుకోవడానికి క్షేత్రస్థాయిలో ప్రజా



ఉద్యమానికి పూనుకోవాల్సిన అవసరం ఏర్పడింది, రెడ్డి సంఘం వారు వేసిన రిజర్వేషన్ల వ్యతిరేక పిటిషన్ ఈనెల 8వ తేదీన రాష్ట్ర హైకోర్టులో విచారణకు రానున్నది కావున ఈ అన్ని విషయాలను పరిగణలోకి తీసుకొని బీసీ జాతినీ అవమానిస్తూ, మనకు రావాల్సిన రాజ్యాంగబద్ధమైన వాటను అడ్డుకుంటున్న రిజర్వేషన్ వ్యతిరేకులకు బుద్ధి చెప్పడానికి జిల్లా, నియోజకవర్గ, మండల కేంద్రాలలో మన మహనీయులైన మహాత్మ జ్యోతిబాపూలే, బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహాల వద్ద శాంతియుతంగా ప్రజాస్వామ్యబద్ధంగా నిరసన కార్యక్రమాలు చేపట్టాలని మన బీసీ ఉద్యమ నేత బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనన్న పిలుపును ఇవ్వడం జరిగింది అని అన్నారు. ఈ కార్యక్రమంలో గౌరవఅధ్యక్షులు ఎన్నం ప్రకాష్, బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు నాగుల కనకయ్య గౌడ్ , వర్కింగ్ ప్రెసిడెంట్ రాచమల్ల రాజు , జిల్లా ప్రధాన కార్యదర్శి దొగ్గలి శ్రీధర్ , విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షులు నారోజు రాకేష్ చారి , యువజన సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ మాదాసు సంజీవ్ , రాష్ట్ర కార్యదర్శి కోదూరి పరశురామ్ గౌడ్ , రాష్ట్ర సహాయ కార్యదర్శి రంగు సంపత్ గౌడ్, రాష్ట్ర ప్రచారకర్త జి ఎస్ ఆనంద్ , రాష్ట్ర ఉపాధ్యక్షులు మాచర్ల అంజయ్య గౌడ్ , పార్లమెంట్ కన్వీనర్ కాయతోజీ బ్రహ్మచారి , గంగిపల్లి అరుణ , దేవరకొండ సంతోషిని , బోయిని ప్రశాంత్ , బియ్యం తిరుపతి మరియు బీసీ సంక్షేమ అనుబంధ సంఘ నాయకులు పాల్గొన్నారు.

## ఏకగ్రీవంగా సర్పంచ్ గా ఎన్నుకుంటే గ్రామాభివృద్ధికి రూ. 10లక్షలు విరాళం ఇస్తా...!

**- నర్మాలకు చెందిన తోట్ల మల్లేష్ యాదవ్ వెల్లడి..**

**సూర్య, గంభీరావుపేట**



స్థానిక సంస్థల ఎన్నికలలో ఏకగ్రీవంగా సర్పంచ్‌గా ఎన్నుకుంటే గ్రామాభివృద్ధికి రూ. 10 లక్షలు విరాళంగా ఇస్తానని యువకుడు తొట్ల మల్లేష్ యాదవ్ తెలిపారు. గంభీరావుపేట మండలం నర్మాల గ్రామానికి చెందిన యువ నాయకుడు రైతు కుటుంబం నుంచి వచ్చిన వ్యక్తి గ్రామాభి వృద్ధి లక్ష్యంగా ప్రజలకు సేవ చేస్తానని గ్రామ ప్రజలు అందరూ కలిసి తనను సర్పంచ్ గా ఎన్నుకుంటే గ్రామాభివృద్ధికి రూ. 10 లక్షలు విరాళం ఇస్తానని మంగళవారం తెలిపారు. గ్రామ ప్రజలకు అన్నివేళలా అందుబాటులో ఉండి సేవ చేస్తానని గ్రామ సమస్యల పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానని, ఇది కేవలం ఎన్నికల కోసం కాదని గ్రామం మీద ఉన్న మమకారంతో గ్రామం అభివృద్ధి చెందుతుందని ఆలోచనతో , ఈ నిర్ణయం తీసుకున్నానని, అనవసరంగా ఎన్నికలలో ఖర్చు పెట్టడం ఎందుకని నేను పుట్టిన గ్రామం అభివృద్ధి చెందుతుందని అనుకుంటున్నానని గ్రామ ప్రజలు ఆలోచించి నిర్ణయం తీసుకోవాలని తొట్ల మల్లేష్ యాదవ్ పేర్కొన్నారు.

## క్రీడల్లో గెలుపోటములు సహజం

**- ఎస్వోటు జీఎం రామ్మోహన్**

**సూర్య, సెంటినరీ కాలనీ**

క్రీడల్లో గెలుపోటములు సహజమని, వాటిని సమానంగా స్వీకరించాలని ఎస్వోటు జీఎం ఎం.రామ్మోహన్ అన్నారు. రామగుండం-3, అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియాలోని వర్క్ పీపుల్ స్పోర్ట్స్ %& గేమ్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మంగళవారం సెంటినరీ కాలనీ లోని రాణి రుద్రమదేవి క్రీడా ప్రాంగణం నందు ఓసీపీ-1, ఓసీపీ-2, ఏ.ఎల్.పి క్రీడాకారుల మధ్య ఇంటర్ డిపార్టుమెంటల్ స్థాయి బాల్ బ్యాడ్మింటన్ పోటీలను నిర్వహించారు. ఈ పోటీలను ఎస్వోటు జీఎం ఎం. రామ్మోహన్ ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సింగరేణి సంస్థ ఉద్యోగుల కోసం నిర్వహిస్తున్నటువంటి సంక్షేమ కార్యక్రమాల్లో భాగంగా ప్రతి సంవత్సరం వివిధ క్రీడలలో పోటీలను నిర్వహిస్తుందన్నారు. కావున నిత్యం ఉద్యోగులు సాధన చేస్తూ, నైపుణ్యం సాధిస్తూ ముందుకెళ్లాలన్నారు. అంతేకాకుండా రీజినల్ స్థాయి, కంపెనీ స్థాయి, కోల్ ఇండియా స్థాయిలలో నిర్వహించు పోటీలలో నైపుణ్యాన్ని ప్రదర్శించి మన ఏరియా పేరు నిలబెట్టాలని కోరారు. క్రీడల్లో గెలుపోటములు సహజమని, వాటిని సమానంగా స్వీకరించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో గుర్తింపు, ప్రాతినిధ్య సంఘాల నాయకులు కే.వీ.ఎన్.రెడ్డి, కోట రవీందర్ రెడ్డి, పర్సనల్ విభాగ అధిపతి బి.సుదర్శనం, గౌరవ కార్యదర్శి సాయి స్వరూప్, ఇతర నిర్వాహకులు, క్రీడాకారులు పాల్గొన్నారు.



## ఆలయ అభివృద్ధికి రూ. 40 లక్షలు మంజూరు.

**- ఎమ్మెల్యే విజయరమణ రావుకు గ్రామస్థుల కృతజ్ఞతలు.**

**సూర్య - పెద్దపల్లి రూరల్**



పెద్దపల్లి మండలం పెద్దకల్వల శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థాన పునర్నిర్మాణం కోసం రూ. 40 లక్షలు మంజూరు చేయించినట్లు పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణా రావు తెలిపారు. గ్రామస్థుల కోరిక మేరకు ఆలయాన్ని అభివృద్ధి చేసేందుకు నిధులను మంజూరు చేయించి నట్లు ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఈ మేరకు మంగళవారం ఎలిగేడు మండలం శివపల్లిలో ఆయన నివాసంలో గ్రామస్థులకు ఎమ్మెల్యే మంజూరు పత్రం అందజేశారు. నిధులు మంజూరు చేపించిన ఎమ్మెల్యే విజయరమణా రావు కు ఆలయ కమిటీ సభ్యులు, గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కారెంగుల రమేష్, మాజీ ఎంపీటీసీ ఉప్పు కొమురయ్య, మాజీ ఉపసర్పంచ్ అర్కుటి సంతోష్ యాదవ్, ఒడ్నాల రమేష్, ఉప్పు సతీష్ పటేల్, ఆలయ కమిటీ సభ్యులు, గ్రామస్తులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని లక్ష్యంపైనే గురిపెట్టాలి

**- ప్రిన్సిపాల్ బి.విష్ణువర్ధన్, సిఐ బి.రాజు**

**సూర్య, సెంటినరీ కాలనీ**

ఇతర రాష్ట్రాల వారు తెలంగాణ యువ మేధావులపై కన్నేసి మత్తు పదార్థాల వైపు మళ్లించి బానిసలుగా మారుస్తున్నారని మంథని జేఎన్టీయూ ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ బి.విష్ణువర్ధన్, మంథని సీఐ రాజు అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ఆధ్వర్యంలో నశముక్త భారత్ అభియాన్, బేటీ బచావో.. బేటీ పడావో కార్యక్రమం కళాశాల ఆవరణలో ప్రిన్సిపాల్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ప్రసంగిస్తూ భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని లక్ష్యంపైనే గురి పెట్టాలని సూచించారు. చుట్టు ప్రక్కల రాష్ట్రాల వారు పోటీపడి తెలంగాణ యువ మేధావులనే లక్ష్యంగా చేసుకొని మత్తుకు అలవాటు చేస్తున్నారని, జాగ్రత్తగా ఉండాలని సూచించారు. చుట్టు ప్రక్కల వారే చెడగొట్టేందుకు మత్తు పదార్థాలను రుచి చూడాలని కోరుతారని, ఒక సారి అలవాటైన తరువాత వీటిని విడిచి ఉండలేని పరిస్థితి ఎదురవుతుందన్నారు. నేడు సెల్ఫోన్లు ఎలా బానిసలైనారో అదే విధంగా మత్తు పదార్థాలు ఒకసారి సేవిస్తే అలాగే మారుతారన్నారు. యువకులు సైతం మద్యం, పొగ త్రాగడం ఒక ఫ్యాషన్ గా చేసుకుంట న్నారని ఆవేదన వ్యక్తం చేశారు. తమ పిల్లలు మంచి స్థితిలో ఉండాలని తల్లిదండ్రులు కష్టపడి చదివిస్తున్నారని ప్రతి ఒక్కరూ గుర్తు పెట్టుకొని దురలవాట్లకు దూరంగా ఉండాలన్నారు. పల్లెటూళ్లో సైతం అవగాహన కల్పించేందుకు ప్రచార రథాలను ఏర్పాటు చేసి ప్రచారం చేస్తున్నామన్నారు. విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించారు. అలాగే ఆంటీ డ్రగ్స్ పోస్టర్ ను ఆవిష్కరించారు. కళాశాల ఆవరణలో ర్యాలీ నిర్వహించారు. కళాకారులు పాటలు పాడి కనువిప్పు కలిగించారు. ఈ కార్యక్రమంలో ఎస్ ఆర్ వో స్వర్ణలత, డిహెచ్ఐడబ్ల్యు కో-ఆర్డినేటర్ అరుణ, జనరల్ స్పెషలిస్ట్ సుచరిత, నశముక్త భారత కమ్యూనిటీ కో-ఆర్డినేటర్ శ్యామల, రామగిరి ఎస్సై శ్రీనివాస్, విద్యార్థులు పాల్గొన్నారు.



## అత్యధిక ఆదాయం వచ్చినందుకు సంబురాలు

**సూర్య కరీంనగర్**



డా.బి.ఆర్. అంబేద్కర్, కరీంనగర్ బస్ స్టేషన్ ఆవరణలోని కరీంనగర్ -1,2 డిపోలలోని సిబ్బందికి, సద్దుల బతుకమ్మ, దసరా పండుగల సందర్భంగా అత్యధిక ఆదాయం వచ్చినందుకు %+ూ=ుజ%, మేనేజింగ్ డైరెక్టర్ , వైస్ చైర్మన్ నాగిరెడ్డి ఆదేశానుసారం రాజు, రీజినల్ మేనేజర్, కరీంనగర్, డిప్యూటీ రీజినల్ మేనేజర్లు, భూపతి , మల్లేశం ఆధ్వర్యంలో సిబ్బందికి మిఠాయి పంపిణీ చేసి సంబురాలు జరుపుకు న్నారు.ఈ కార్యక్రమంలో కరీంనగర్ 1,2 డిపోల మేనేజర్లు విజయ మాధురి, శ్రీనివాస్, సూపర్ వైజర్లు, సిబ్బంది పాల్గొన్నారు.ఈ సందర్భంగా రీజినల్ మేనేజర్ రాజు మాట్లాడుతూ దసరా సందర్భంగా ప్రయాణికులను సురక్షితంగా గమ్యస్థానాలకు చేర్చిన డ్రైవర్లకు, కండక్టర్లకు, మెకానిక్ లకు, సూపరేవైజర్లకు శుభాకాంక్షలు తెలియజేశారు.

## ముత్తారంలో యువకుడి ఆత్మహత్య

**- నేత్ర దానంతో ఔన్నత్యం చూపిన కుటుంబ సభ్యులు**

**సూర్య, శంకరపట్నం**



శంకరపట్నం మండలం ముత్తారం గ్రామంలో కట్కిరెడ్డి నరేశ్ అనే యువకుడు ఆత్మహత్య చేసుకున్న ఘటన గ్రామంలో విషాదం నింపింది. కాగా కుటుంబ సభ్యులు నరేశ్ నేత్రాలను దానం చేసి ఇతరుల జీవితాల్లో వెలుగు నింపే ప్రయత్నం చేశారు. ఈ చర్య గ్రామవాసులకు స్ఫూర్తిదాయకంగా నిలిచింది. అవయవ దానం యొక్క ప్రాముఖ్యతను తెలియజేసే ఈ సంఘటన సమాజానికి ఆదర్శంగా నిలుస్తోంది. నరేశ్ కుటుంబం చూపిన ఈ ఔదార్యం అందరికి స్ఫూర్తినిస్తుంది.

## టీ ఎల్ యం మేళాలో రాష్ట్ర స్థాయికి ఎన్నిక కాబడిన సనుగుల పాఠశాల.

**సూర్య, చందుర్తి**

రాజన్న సిరిసిల్ల జిల్లా స్థాయి టిఎల్ఎం మేళాలో భాగంగా రాజన్న సిరిసిల్ల పట్టణంలోని గీత నగర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల సిరిసిల్ల నందు నిర్వహించిన టి.ఎల్.ఎ మేళాలో సనుగుల ప్రాథమిక పాఠశాలకు ఆంగ్ల భాష టి ఎల్ ఎం నందు జిల్లా స్థాయిలో ద్వితీయ బహుమతి సిహెచ్ హరీష్మా ఎన్నికచేసి రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికయ్యారని పాఠశాల ప్రధానోపాధ్యాయులు కటుకూరి ముఖేష్ అన్నారు ఈ కార్యక్రమంలో జిలా అధికారులు డిఈఓ వినోద్ డిప్యూటీ డిఈఓ లక్ష్మీరాజం ఉపాధ్యాయులు కోరెపు శ్రీనివాస్ గడప రఘుపతిరావు కాపిల్ల నరేష్ కుమారస్వామి ఆకుల రజిత అన్నాడి రజిత ఉన్నారు.

## మహిళల రక్షణ కై బ్లూ కోట్ సిబ్బంది ఏర్పాటు

**సూర్య, వీణవంక**



వీణవంక మండలంలో నారీ శక్తి లో భాగంగా మంగళవారం మహిళా బ్లూ కోట్ స్పెషల్ పోలీస్ సిబ్బందిని కరీంనగర్ సిపి గౌస్ ఆలం ఆదేశాల మేరకు ఏర్పాటు చేసినట్లు రూరల్ సిఐ లక్ష్మీ నారాయణ తెలిపారు. వీణవంక మండల కేంద్రంలోని బస్టాండ్ ఆవరణలో పోలీసులు అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా రూరల్ సిఐ మాట్లాడుతూ మండల ప్రజలు సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఏదైనా సమస్యలు వస్తే 100కి సమాచారం ఇవాలని కోరారు. సిఐ వెంట ఎస్ఐ ఆవుల తిరుపతి, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## రామగిరి మండలంలో జిపిఓ లకు కేటాయించిన గ్రామాలు ఇవే

**- తహసీల్దార్ పర్వంది సుమన్**

**సూర్య, సెంటినరీ కాలనీ**



రామగిరి మండలం లో 9 మంది గ్రామ పంచాయతీ ఆఫీసర్లు (జీ.పి.ఓ)లను 15 రెవెన్యూ విలేజ్ లకు కేటాయించామని, వీరికి వివిధ గ్రామాల్లో విధులు కేటాయించామని తహసీల్దార్ పర్వంది సుమన్ తెలిపారు. ఏ. శివకుమార్ కు నాగపల్లి తో పాటు బి/ సి సెక్షన్ పనులు(9966436959), కే. రాజేశం కు బి/ సి సెక్షన్ పనులు (9959204005), పి. వెంకటేశ్వర్లకు రత్నాపూర్, పన్నూరు, మేడిపల్లి(9010259133), ఎస్.నరేష్ కు ఆదివారం పేట(8897402185), జీ. రజిత కు బుధవారం పేట, లద్నాపూర్ (9652823218), బి.వెంకటేశ్వర్లకు జల్లారం, ఉప్పరకేసారం (9989039451), బి.నవీన్ కు సుందిళ్ళ, ముస్త్యాల(7801010901), ఎస్.తిరుపతమ్మ కు కల్వచేర్ల(9603651272), యూ.దేవయ్యకు బేగంపేట, లొంక కేసారం, వెలగలపహాడ్ (9533029521) రెవెన్యూ విలేజ్ ను అప్పగించమని ఆయన తెలిపారు.

# బెస్ట్ అవైలబుల్ స్కూల్ బకాయిలు వెంటనే చెల్లించాలి

**- ఎస్సీ, ఎస్టీ విద్యార్థుల చదువు సంక్షోభంలో ప్రభుత్వం జోక్యం చేసుకోవాలి**

**సూర్య కరీంనగర్**

రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న బెస్ట్ అవైలబుల్ స్కూల్ పథకం కింద చదువుతున్న ఎస్సీ, ఎస్టీ విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలంగాణ బెస్ట్ అవైలబుల్ స్కూల్స్ అసోసియేషన్ వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షులు అజయ్ సముద్రాల తెలిపారు. కరీంనగర్ జిల్లా కలెక్టర్‌కు సమర్పించిన విజ్ఞాపనలో ఆయన పేర్కొన్నదేమనగా రాష్ట్రంలో సుమారు 180 బెస్ట్ అవైలబుల్ స్కూల్స్ లో దాదాపు 26 వేల మంది పేద ఎస్సీ/ఎస్టీ విద్యార్థులు చదువుకుంటున్నారని చెప్పారు. వారి ట్యూషన్ మరియు హాస్టల్ ఫీజులు కలిపి



సుమారు రూ.154 కోట్లు బకాయిలుగా ఉన్నాయని, గత రెండు సంవత్సరాలుగా నిధులు విడుదల కాలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఇంతకు ముందు ప్రభుత్వాలు క్వార్టర్ వారీగా నిధులు విడుదల చేసేవి. కానీ ఇప్పుడు ఆలస్యం వల్ల పాఠశాల యాజమాన్యాలు ఈ పథకాన్ని కొనసాగించేందుకు ముందుకు రావడం లేదు. విద్యార్థులు డ్రెస్సులు, పుస్తకాలు కూడా పొందలేక చదువు మానేసే స్థితి ఏర్పడింది," అని తెలిపారు. ప్రభుత్వం బెస్ట్ అవైలబుల్ స్కూల్ నిధులను గ్రీన్ ఛానల్ కౌంటర్ (GCC) కిందకు తీసుకురావాలని, పెండింగ్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని విజ్ఞప్తి చేశారు. "ఈ పథకం పేద దళిత విద్యార్థులకు ఆభరణం లాంటిది. ప్రభుత్వ సహాయం లేకపోతే వేలాది విద్యార్థుల భవిష్యత్తు ప్రమాదంలో పడుతుంది," అని ఆయన హెచ్చరించారు.

## ప్రభుత్వ బడులలో టెక్నాలజీతో మారుతున్న తరగతి గది

**- విద్యలో ఏఆర్.. విఆర్ విప్లవం**

**సూర్య కరీంనగర్**




కరీంనగర్ జిల్లాలోని పిఎం శ్రీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కొత్తపల్లి (హ), పిఎం శ్రీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల గంగాధర రెండు పాఠశాలలకు ఆగ్మెంటెడ్ రియాలిటీ (ఏఆర్), వర్చువల్ రియాలిటీ (విఆర్) టెక్నాలజీ సైన్స్ ల్యాబ్ లను మంజూరు చేయడం జరిగింది . ఆగ్మెంటెడ్ రియాలిటీ (ఏఆర్), వర్చువల్ రియాలిటీ (విఆర్) టెక్నాలజీ సైన్స్ లాబ్ ను జిల్లా విద్యాశాఖ అధికారి శ్రీరామ్ మొండయ్య జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కొత్తపల్లి లో ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి మాట్లాడుతూ పాఠశాలల్లో అభ్యసన అనుభవాన్ని తిరుగులేని స్థాయిలో మార్చేస్తూ, ఆగ్మెంటెడ్ రియాలిటీ (ఏఆర్), వర్చువల్ రియాలిటీ (విఆర్) టెక్నాలజీలు ప్రధానమైన పాత్రను పోషిస్తున్నాయి. ఈ టెక్నాలజీలు విద్యార్థులకు అంశాలను త్రీడీగా చూపిస్తూ, వారిలో లోతైన అవగాహనను, కల్పిత ప్రపంచాల అన్వేషణను ప్రోత్సహిస్తున్నాయి. ముఖ్యంగా బయాలజీ, చరిత్ర, భౌతికశాస్త్రాల్లో నూతన ప్రయోగాలు, ల్యాబ్ అనుకరణలు, వర్చువల్ టూల్స్ ద్వారా విద్యార్థులు సురక్షితంగా అభ్యసించడమే కాక, జ్ఞానసాధనలో మునుపటి కంటే ఎక్కువ ఆసక్తిని కనబరిచేలా చేస్తున్నాయి. 3డి ప్రొజెక్షన్‌లు, ఇంటరాక్టివ్ హ్యాండ్సాన్ అనుభవాలు విద్యా ప్రపంచాన్ని మరింత ఆకర్షణీయంగా, ప్రయోజనకరంగా మారుస్తున్నాయి. ఏఆర్/విఆర్ వినియోగించడం వల్ల విద్యార్థుల అవగాహన, సమస్యలు పరిష్కరించే నైపుణ్యాలు, జట్టు కృషి వంటి జీవన నైపుణ్యాలు పెరుగుతున్నాయి వివరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా సైన్స్ ఆఫీసర్ జయపాల్ రెడ్డి, జిల్లా ప్లానింగ్ కోఆర్డినేటర్ మిల్కూరి శ్రీనివాస్, ప్రధానోపాధ్యాయులు కన్నం రమేష్, ఉపాధ్యాయులు విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

## ఘనంగా మహర్షి వాల్మీకి జయంతి

**సూర్య కరీంనగర్**



వాల్మీకి మహర్షి జయంతిని మంగళవారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వాల్మీకి చిత్రపటానికి జిల్లా కలెక్టర్ పమేలా సత్పతితో పాటు ఉన్నతాధికారులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఆదర్శమైన రామాయణం రచించిన వాల్మీకి సత్యం, ధర్మం, న్యాయం, సేవా వంటి విలువలను సమాజానికి చాటి చెప్పారని అన్నారు. సంస్కృత సాహిత్యంలో అయన సేవను కొనియాడారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ప్రఫుల్ దేశాయ్, అదనపు కలెక్టర్లు అశ్విని తానాజీ వాకడే, లక్ష్మీకిరణ్, డీఆర్ఓ బి.వెంకటేశ్వర్లు, బీసీ సంక్షేమ శాఖ అధికారి అనిల్ ప్రకాష్, ఏవో సుధాకర్, అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## చీఫ్ జస్టిస్ గవాయ్ పై మతోన్మాదుల దాడిని తీవ్రంగా ఖండిస్తున్నాం

**- జిల్లా ప్రధాన కార్యదర్శి పారునంది జలపతి**

**సూర్య తిమ్మాపూర్**



రాజ్యాంగ బద్ధమైన న్యాయవాద వృత్తిలో ఉన్న ఒక లాయర్ దేశ అత్యున్నత న్యాయ వ్యవస్థకు భంగం కలిగే విధంగా భారతదేశ ప్రధాన న్యాయమూర్తిగా ఉన్న సీజెఐ గవాయ్ పై షూ తో దాడికి యత్నించడం సిగ్గుచేటని అతనిపై దేశద్రోహం కేసు నమోదు చేసి కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేసిన ఆల్ ఇండి యా అంబేద్కర్ యువజన సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పారునంది జలపతి. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బిజెపి పాలిత రాష్ట్రాలలో ఉన్మాదాన్ని నెత్తికెక్కించుకున్న మతోన్మాదులు, దళితులపై అనేక రకాలుగా అఘాయిత్యాలకు పాల్పడమే కాకుండా, వారిపై దాడులకు పాల్పడుతున్నారని అన్నారు. భారత రాజ్యాంగం మీద, మహనీయు లు అంబేద్కర్ గారి మీద చిల్లర ప్రజలను నెత్తికెక్కించుకున్నావని అంటూ ప్రధాన న్యాయ మూర్తిని ఉద్దేశించి మాట్లాడటం చూస్తుంటే ఆ లాయర్ ఎంత ఉన్మాదుల మారాడో తెలుస్తుందని అన్నారు. తక్షణమే కేంద్ర ప్రభుత్వం ఈ విషయం పై స్పందించాలని ప్రధానన్యాయ మూర్తిపై దాడికి పాల్పడిన ఆ లాయర్ ను న్యాయవాద వృత్తి నుండి శాశ్వతంగా తొలగించా లని, దేశ ద్రోహం కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. సుప్రీంకోర్ట్ ప్రధానన్యాయ మూర్తిగారి పై దాడిచేయడం అంటే, దేశ న్యాయ వ్యవస్థ పై, ఈ దేశ రాజ్యాంగం పై దాడి చేసినట్లే అని అన్నారు. ఈ సంఘటన దేశంలోని అణగారిన వర్గాల మనోబావాలను ఎంత గానో గాయ పరుస్తుం ది అని అన్నారు. కేంద్రంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం వెంటనే నిందితుడిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

## "సైబర్ నేరాల నివారణ కార్యక్రమాలను బలోపేతం చేయాలి"

**-నూతన డిజిపిని కోరిన రాజేష్ కాశిపాక**

**సూర్య కరీంనగర్**



నూతన డీజీపీగా బాధ్యతలు స్వీకరించిన శ్రీ బి. శివధర్ రెడ్డిని మంగళవారం తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కాశిపాక రాజేష్ హైదరాబాద్ లోని కార్యాలయం లో మర్యాద పూర్వకంగా కలిసారు. ఈ సందర్భంగా డీజీపీకి శుభాకాంక్షలు, అభినందనలు తెలిపి వినతి పత్రంను అందజేశారు. సైబర్ నేరాల నివారణ కార్యక్రమాలను, రాష్ట్రంలో పోలీసింగ్, ప్రజాభద్రతను మరింత బలోపేతం చేసే దిశగా తగిన చర్యలు తీసుకోవాలని కోరారు. తెలంగాణ అంతటా ముఖ్యంగా కరీంనగర్ జిల్లా శరవేగంగా అభివృద్ధి చెందుతున్నదని, కరీంనగర్ నగరం, గ్రామీణ ప్రాంతాలలో శాంతిభద్ర తలు, నేరాల నివారణపై ప్రజా అవగాహన కార్యక్రమాలను విస్తృతంగా చేయవలసిన అవసరం మరింత ఎక్కువ ఉన్నదని డిజిపి దృష్టికి రాజేష్ తీసుకెళ్లారు. తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ తరపున, రాష్ట్ర ప్రజలకు చట్ట బద్ధమైన, శాంతియుత, సురక్షితమైన జీవన పరిస్థితులను నిర్ధారించే లక్ష్యంతో జరిగే అన్ని కార్యక్రమాలలో ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ పూర్తి సహకారంతో పోలీసు శాఖ సహకరిస్తుందని డిజిపికి రాజేష్ తెలిపారు.

## తిమ్మాపూర్ మండలంలో మహిళా బ్లూ కోల్ట్ ప్రారంభం

**సూర్య తిమ్మాపూర్**

కరీంనగర్ పోలీస్ కమిషనర్ సూచనల మేరకు మహిళా బ్లూ కోల్ట్ ను ఎల్ఎండి కాలనీ పోలీస్ స్టేషన్ లో ప్రారంభించడం జరిగింది అని ఎస్సై శ్రీకాంత్ గౌడ్ తెలిపారు. అందులో భాగంగా మంగళవారం సుభాష్ నగర్ లో మహిళా బ్లూ కోల్ట్ సైబర్ క్రైమ్స్, మహిళలకు సంబంధించిన నేరల మీద మహిళలకు అవగాహన కల్పించడం జరిగింది. మహిళలకు సంబంధించి ఏమైనా నేరాలు జరిగినప్పుడు మహిళా బ్లూ కోల్ట్ సిబ్బంది కూడా అందుబాటులో ఉంటారు అని తెలపడం జరిగింది.

## ఇప్పుడు బండి..తర్వాత నువ్వే

**- సర్పంచ్ అభ్యర్థికి బెదిరింపులు**

**సూర్య మల్లాపూర్**



స్థానిక సంస్థల ఎన్నికలపై పూర్తి క్లారిటీ లేక ముందే మండలంలోని గుండంపల్లి గ్రామంలో జరిగిన ఓ ఘటన జిల్లా వ్యాప్తంగా చర్చనీయా ంశంగా మారింది. స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో మండలంలోని గుండంపల్లి గ్రామానికి చెందిన అండెం రాజేష్ సర్పంచ్ గా పోటి చేస్తున్నాడని గుర్తు తెలియని వ్యక్తులు అతని బైక్ ని ధ్వంసం చేసి పరోక్షంగా బెదిరింపుకు పాల్పడినట్లు బాధితుడు మల్లాపూర్ స్టేషన్ లో మంగళవారం ఫిర్యాదు చేసాడు. అక్టోబర్ 04న ఉదయం 6:00లకు వ్యవసాయ పనులకు వెళ్లి బైక్ పార్క్ చేసి తిరిగి 10:00 లకు బైక్ వద్దకు వచ్చేసరికి బైక్ పార్క్ చేసిన స్థలంలో కాకుండా కొద్ది దూరంలో ధ్వంసం చేసి పడివేసినట్లుగా గుర్తించినట్లు బాధితుడు రాజేష్ ఫిర్యాదులో పేర్కొన్నారు. ఇప్పుడు బండె తర్వాత నువ్వేరా..నువ్వు నిలబడురా అని ఓ కాగితం పై వ్రాసి స్థానిక ఎలక్షన్ నేపథ్యంలో పరోక్షం గా బెదిరింపుకు పాల్పడినట్లు బాధితుడు ఆవేదన వ్యక్తం చేస్తూ పోలీసులను ఆశ్రయించాడు. అయితే స్థానిక ఎన్నికల నేపథ్యంలో రిజర్వేషన్ ప్రక్రియ పై ప్రభుత్వం క్లారిటి ఇవ్వకపోయినప్పటికి ఈ ఘటన గొడవలకు దారితీయ డంతో జిల్లా వ్యాప్తంగా చర్చనీయాంశం గా మారింది. దీంతో స్థానిక ఎన్నికలలో పాల్గొనే అభ్యర్థులు భయాందోళన కు గురవుతున్నారు.

## బంధువుల నుండి చట్టబద్ధమైన దత్తత

**సూర్య కరీంనగర్**



మహిళాభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో మానకొండూర్ మండలం చెంజర్లకు చెందిన పిల్లలు లేని దంపతులు వారి రక్తసంబంధీకుల నుండి చట్టబద్ధమైన దత్తత తీసుకు న్నారు. జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి దత్తత ఉత్తర్వులను దత్తత తల్లిదండ్రు లకు అందజేశారు. కలెక్టర్ కార్యాలయంలో మంగళవారం జరిగిన ఈ దత్తత కార్యక్రమం సందర్భం గా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పిల్లలు లేని దంపతులు చట్టబద్ధమైన దత్తత మాత్రమే తీసుకోవాలని అన్నారు. బంధు వులు, రక్తసంబంధీకుల నుండి దత్తత తీసుకోదలిస్తే జిల్లా పరిషత్ కార్యాలయంలోని జిల్లా సంక్షేమ అధికారి కార్యాలయం, కరీంనగర్ లో సంప్రదించాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి సరస్వతి, శిశుగృహ మేనేజర్ తేజస్విని, ఎల్.సి.పి.ఓ రాజు పాల్గొన్నారు.

## 'ఆమనిని"ఘనంగా "సన్మానించిన" ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం

**- భవిష్యత్తులో ఉన్నత శిఖరాలు అధిరోహించాలి**

**- చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం**

**సూర్య రామడుగు**



రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల ప్రకటించిన గ్రూప్ 2 ఫలితాలలో రామడుగు మండలం కోరుటపల్లి గ్రామానికి చెందిన బందారపు తిరుపతి గౌడ్ భాగ్య దంపతుల కుమార్తె ఆమని ఎంపీవోగా ఉద్యోగం సాధించింది.. కాగా చొప్పదండి ఎమ్మెల్యేమేడిపల్లి సత్యం కోరుటపల్లి గ్రామానికి వెళ్లి ఉద్యోగం సాధించిన ఆమనితో పాటు తల్లిదండ్రులను శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. అనంతరం ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం మాట్లాడుతూ ఆమని భవిష్యత్తులో మరిన్ని ఉద్యోగాలు సాధించి అత్యున్నత శిఖరానికి చేరాలని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు జవ్వాజి హరీష్ మాజీ సర్పంచి కోల రమేష్ మాజీ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బొమ్మర వేణి తిరుపతి మార్కెట్ కమిటీ డైరెక్టర్ మేకల స్వామి రామడుగు మండలం కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడి యా కోఆర్డినేటర్ జవ్వాజి అజయ్ భువన్ కుమార్ లక్ష్మీరాజ్యం పవన్ మిల్కీ పాల్గొన్నారు.

## అల్ఫోర్స్ ఇ-టెక్నో స్కూల్ లో ఘనంగా మహర్షి వాల్మీకి జయంతి

**సూర్య కరీంనగర్**



ఇతిహాసాలలో రామాయణానికి చాలా విశిష్టత ఉన్నదని, రామాయణం ద్వారా సీతారాముల యొక్క వైభవాన్ని తెలుసుకు ంటామని ఈ వైభవాన్ని చాలా చక్కగా వర్ణించినటు వంటి మహనీయులు మహర్షి వాల్మీకి అని అల్ఫోర్స్ విద్యాసంస్థ ల అధినేత డాక్టర్ వీ.నరేందర్ రెడ్డి అన్నా రు. స్థానిక కొత్తపల్లిలోని అల్ఫో ర్స్ ఇ-టెక్నో పాఠశాలలో ఏర్పాటు చేసిన టువంటి ప్రత్యేక కార్యక్రమా నికి ముఖ్య అతిథిగా హాజరై వాల్మీకి మహర్షికి, వారి చిత్రపటానికి ఘనంగా పుష్పాంజలి ఘటించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహర్షి వాల్మీకి ప్రపంచానికి ఎంతో జ్ఞానాన్ని అంద జేశారని, బ్రహ్మ అవతారంలో ఉన్నట ువంటి మహర్షి వాల్మీకి బోధనలను చాలా శ్రేయస్కరమైనవని, మాన వాళికి గొప్పగా నిర్దేశిస్తుందని వారు గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# సమర్థవంతంగా ఎన్నికల విధులు నిర్వహించాలి

## - జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ పమేలా సత్పతి

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

స్థానిక సంస్థల ఎన్నికలలో భాగంగా నోడల్ అధికారులకు కేటాయించిన విధులను సమర్థవంతంగా నిర్వహించాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ పమేలా సత్పతి ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా అదనపు కలెక్టర్ అశ్విని తానాజీ వాకడే తో కలిసి ఎన్నికల ప్రవర్తన నియమావళి అమలు, ఎన్నికల ప్రక్రియ నిర్వహణపై ఎన్నికల నోడల్ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ మాట్లాడుతూ స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణలో భాగంగా విధులు కేటాయించబడిన అధికారులు తమ విధులను బాధ్యతాయుతంగా నిర్వహించాలని, ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా సమన్వయంతో పనిచేయాలని తెలిపారు. ఎన్నికల ప్రవర్తన నియమావళి




అమలు పకడ్బందీగా చేపట్టాలని అన్నారు. మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్, మ్యాన్ పవర్, బ్యాలెట్ బాక్సెస్, రవాణా, శిక్షణ, సామాగ్రి నిర్వహణ, ఖర్చుల పరిశీలన, పరిశీలకులు, బ్యాలెట్ పేపర్ -పోస్టల్ బ్యాలెట్, మీడియా కమ్యూనికేషన్, హెల్ప్ లైన్, ఫిర్యాదులు-పరిష్కారాలు, ఓటర్ స్లిప్పుల పంపిణీ, నివేదికలు, వెబ్ కాస్టింగ్, ఫలితాల పర్యవేక్షణ అంశాలకు సంబంధించి నోడల్ అధికారులను నియమించామని తెలిపారు. ఈ విధులు కేటాయించబడిన అధికారులు ఎన్నికల సంఘం నిబంధనల మేరకు ఎలాంటి పొరపాట్లకూ తావు లేకుండా పారదర్శకంగా, నిష్పక్షపాతంగా విధులు నిర్వర్తించాలని అన్నారు. ప్రభుత్వ శాఖలు, సంస్థల్లో పనిచేస్తున్న అధికారులు, ఉద్యోగులు, సిబ్బంది ఎన్నికల ప్రచారాల్లో పాల్గొనరాదని, అటువంటి వారిపై నిబంధనల ప్రకారం చర్యలు ఉంటాయని తెలిపారు. ఎన్నికల విధులు నిర్వహించే సిబ్బందికి ఇప్పటికే శిక్షణలో పూర్తి చేసామని, ఎన్నికల నిర్వహణకు బ్యాలెట్ బాక్స్ ల కొరత లేదని తెలిపారు. జిల్లాలో స్థానిక సంస్థల ఎన్నికలు సజావుగా సాగేలా సమన్వయంతో కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఓ వెంకటేశ్వర్లు, జిల్లా పరిషత్ సీఈవో శ్రీనివాస్, జిల్లా పంచాయతీ అధికారి జగదీశ్వర్, ఎన్నికల నోడల్ అధికారులు పాల్గొన్నారు

# మహిళా ఆటో డ్రైవర్లు ఆదర్శంగా నిలవాలి

## - జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**



మహిళా ఆటో డ్రైవర్లు ఆర్థిక సాధికారత సాధించి తోటి మహిళలకు ఆదర్శంగా నిలవాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు. దుర్గాబాయి దేశ్ముఖ్ మహిళా, శిశు వికాస కేంద్రంలో ఎలక్ట్రిక్ ఆటో డ్రైవింగ్ లో శిక్షణ పొంది ఉపాధి పొందుతున్న మహిళలతో జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మహిళలు విభిన్న రంగాలలో రాణించాలని, స్వయం ఉపాధి పొందుతూ ఆర్థిక సాధికారత సాధించాలన్న ఉద్దేశంతో ఆటో డ్రైవింగ్ లో ఉచిత శిక్షణ ఇప్పించామని అన్నారు. అంతేకాకుండా వారికి ఉచితంగా ఆటోలు అందజేశామని తెలిపారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని మహిళా ఆటో డ్రైవర్లు ఉపాధి పొందాలని పేర్కొన్నారు. ఆటోలను కుటుంబ సభ్యులకు, ఇతరులు ఎవరికీ ఇవ్వరాదని అన్నారు. ఆటోలు కేటాయించిన మహిళలే నడుపుతూ తోటి మహిళలకు ఆదర్శంగా నిలవాలని అన్నారు. ఈ సమావేశంలో మహిళా ప్రాంగణం మేనేజర్ సుధారాణి పాల్గొన్నారు.

# రాజన్న ఆలయ అభివృద్ధిపై కలెక్టర్ హరిత సమీక్ష

## - ప్రణాళిక ప్రకారం పనులు చేపట్టాలని ఆదేశం

**సూర్య వేములవాడ**

వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామిని మంగళవారం కలెక్టర్ ఎం హరిత దర్శించుకున్నారు. కలెక్టర్ కు ఆలయ అర్చకులు ఆమెకు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. దర్శనం అనంతరం కళ్యాణ మండపంలో వేద పండితులు, ఆలయ అర్చకులు కలెక్టర్ కు ఆశీర్వచనం చేశారు. కలెక్టర్ కు ఆలయ ఈఓ రమాదేవి ప్రసాదం అందజేశారు. అనంతరం కలెక్టర్ ఆలయ ప్రాంగణంలో చేపడుతున్న కట్టడాల కూల్చివేత పనులను క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయం విస్తరణ, అభివృద్ధిపై ఆలయ అతిథి గృహంలో వీటీడీఏ, ఆలయ అధికారులు, అర్చకులు, ఆర్ అండ్ బీ, రెవెన్యూ, మున్సిపల్ శాఖల అధికారులతో కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఆలయ విస్తరణ, అభివృద్ధిపై రూపొందించిన నమూనాను కలెక్టర్ కు క్షేత్ర ఆర్కిటెక్ట్ సూర్య నారాయణ మూర్తి వివులంగా వివరించారు. ప్రస్తుతం ఉన్న భవనాల కూల్చివేత పనులు, ప్రణాళిక ప్రకారం చేపడుతున్న చర్యలపై ఆరా తీశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఎం హరిత మాట్లాడారు. కలెక్టర్ మాట్లాడుతూ దక్షిణ కాశీగా పేరుగాంచిన



వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానానికి వచ్చే భక్తులకు మెరుగైన సదుపాయాలు, మౌలిక వసతులు కల్పించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఆలయ విస్తరణ, అభివృద్ధి పనులకు వీటీఏడీఏ ఆధ్వర్యంలో శ్రీకారం చుట్టిందని తెలిపారు. ఆలయ విస్తరణకు పెండింగ్ లో ఉన్న పనులు పూర్తి చేయాలని సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. రోజూ వారీగా చేపట్టే పనుల వివరాలు ఇవ్వాలని సూచించారు. నిర్మాణ పనులు నాణ్యతతో చేపట్టాలని కాంట్రాక్టర్ కు ఆదేశించారు. అభివృద్ధి పనుల్లో భాగంగా ప్రతి రోజూ ముఖ్యమేనని, ఒక్కరోజు కూడా వృథా చేయకుండా పనులు కొనసాగించాలని తెలిపారు. వచ్చే మేడారం సమ్మక్క - సారలమ్మ జాతరకు ముందు వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానానికి వచ్చే భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకుని ఇబ్బందులు కలగకుండా పనులు పూర్తి చేసేందుకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ నెలలో శృంగేరి పీఠాధిపతులు రానున్న సందర్భంగా అన్ని ఏర్పాట్లు చేయాలని సూచించారు. సాధ్యాసాధ్యాలను పరిశీలించి పనులు ప్రణాళికాబద్ధంగా చేపట్టాలని, క్షేత్ర స్థాయిలో ఏమైనా ఇబ్బందులు ఉంటే వెంటనే యంత్రాంగం దృష్టికి తీసుకురావాలని కలెక్టర్ ఆదేశించారు. భీమేశ్వర ఆలయంలో భక్తుల సౌకర్యార్థం అభిషేకం, అన్న పూజ, కోడె క్యూలైన్లో, కౌంటర్స్, ప్రసాదం తయారీ విభాగం, నిత్య కళ్యాణము, సత్యనారాయణ వ్రతం మండపంతోపాటు పలు ప్రదేశాలను ఆలయ అధికారులు, ఇంజనీరింగ్ విభాగాల అధికారులతో కలిసి క్షేత్ర స్థాయిలో కలెక్టర్ పరిశీలించారు. ఈసమావేశంలో ఆర్ అండ్ బీ సీఈ రాజేశ్వర్ రెడ్డి, ఆలయ ఈఓ ఎల్.రమాదేవి, క్షేత్ర ఆర్కిటెక్ట్ సూర్య నారాయణ మూర్తి, ఆర్ అండ్ బీ ఈఈ నరసింహ చారి, మున్సిపల్ కమిషనర్ అన్వేష్, తహసీల్దార్ విజయ ప్రకాష్ రావు, వీటీఏడీఏ సెక్రటరీ అన్సార్, ఆలయ అర్చకులు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



# 12 నాటికి వీ-హబ్ నిర్మాణం పూర్తి చేయాలి.

## - కలెక్టర్ కోయ శ్రీ హర్ష

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**

అక్టోబర్ 12 నాటికి వీ-హబ్ నిర్మాణం పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ అధికారులను ఆదేశించారు. మంగళవారం రంగంపల్లి లోని వీ హబ్ నిర్మాణ పనులను ఆకస్మికంగా తనిఖీ చేశారు. మాట్లాడుతూ పెద్దపల్లి జిల్లాలో మహిళా వ్యాపార అభివృద్ధి, నైపుణ్య అభివృద్ధి, ఆర్థిక సాధికారతను ప్రోత్సహించేందుకు వీ హబ్, సెంటర్ ఆఫ్ ఎక్సలెన్సు త్వరలో ప్రారంభించనున్నామని అన్నారు. వీ-హబ్ పెండింగ్ పనులు యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేసి అక్టోబర్ 12 నాటికి గ్రామీణ అభివృద్ధి శాఖకు అప్పగించాలని కలెక్టర్ సంబంధిత ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట డిఆర్డిఓ ఎం. కాళిందిని,సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# వైద్య బృందాన్ని అభినందించిన కలెక్టర్

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**




జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో మెరుగైన వైద్య సేవలను అందిస్తూ రికార్డ్ స్థాయిలో 250 వరకు సురక్షిత ప్రసవాలు చేసిన వైద్య బృందాన్ని మంగళవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష అభినందించారు. గతంలో కంటే జిల్లా ఆస్పత్రిలో ఓపీ కూడా గణనీయంగా పెరగడంతో ఆసుపత్రి సూపరింటెండెంట్ డా. శ్రీధర్, జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డా. వాణి శ్రీ, ఆసుపత్రి ఆర్ ఎం ఓ డా. విజయ్ కుమార్ లను, ఆసుపత్రి గైనకాలజిస్టులు, అనేస్తేటిస్టులు, పీడియాట్రిక్, రేడియాలజీ వైద్యులను, OT సిబ్బంది & లేబర్ రూమ్ సిబ్బంది ని కలెక్టర్ సన్మానించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా ఆస్పత్రిలో గతంలో డెలివరీల సరాసరి 147 ఉండగా సెప్టెంబర్ నెలలో అత్యధికంగా 250 డెలివరీలు జరిగినట్లు తెలిపారు. 68 మంది నవజాత శిశువులకు చికిత్స అందించినట్లు వివరించారు. గతంలో సరాసరి ఓపి నెలకు 12,571 ఉండగా ఇప్పుడు 26730 కి చేరినట్లు తెలిపారు. ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రైవేటు ఆసుపత్రికి దీటుగా అన్ని రకాల మెరుగైన వైద్య సేవలను అందిస్తున్నట్లు ప్రజలు వైద్య సేవలను సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ కోరారు. ఈ పర్యటనలో కలెక్టర్ వెంట డి సి హెచ్ ఎస్ డాక్టర్ శ్రీధర్, డి ఎం అండ్ హెచ్ ఓ వాణిశ్రీ సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# చాగంటి ఆధ్యాత్మిక సభను భక్తులు విజయవంతం చేయండి

## - సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్

## - చాగంటి కోటేశ్వరరావు ప్రవచన స్థల ఏర్పాట్లు పరిశీలించిన మంత్రి అడ్లూరి

**సూర్య ధర్మపురి:**

జగిత్యాల జిల్లా ధర్మపురి పుణ్య క్షేత్రంలోని శ్రీమఠం ఆవరణలో ఈ నెల 11, 12 తేదీల్లో జరగనున్న ప్రముఖ ఆధ్యాత్మిక ప్రవచనకర్త చాగంటి కోటేశ్వరరావు ప్రవచన కార్యక్రమ స్థల ఏర్పాట్లను రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ, దివ్యాంగుల సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ మంగళవారం స్థానిక నాయకులు, అధికారులు, సిబ్బందితో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రి సభావేదిక, పార్కింగ్ స్థలాలు, భక్తుల వసతి వంటి ఏర్పాట్లపై సంబంధిత అధికారులను అడిగి వివరాలు తెలుసుకున్నారు. కార్యక్రమం సాఫీగా, ఘనంగా జరిగేలా అన్ని విభాగాలు సమన్వ యంతో పనిచేయాలని అధికారులకు సూచించారు. కొద్ది రోజుల క్రితం కాకినాడలోని చాగంటి



కోటేశ్వరరావు నివాసానికి వెళ్ళి, ధర్మపురి ప్రవచన కార్యక్రమానికి ప్రత్యేకంగా ఆహ్వానం అందజేశానని మంత్రి తెలిపారు. ఈ ఆధ్యాత్మిక సభకు ధర్మపురి నియోజకవర్గంతో పాటు ఉమ్మడి కరీంనగర్ జిల్లాలోని భక్తులు, ప్రజలు, రాజకీయాలకు అతీతంగా అన్ని పార్టీల నాయకులు పెద్ద ఎత్తున హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. అలాగే జగద్గురు శంకరాచార్యులు ఈ నెల 19న వేములవాడ ఆలయానికి, 20న ధర్మపురి ఆలయానికి రావాల్సిందిగా స్వామివారిని ఆహ్వానించనున్నట్లు వెల్లడించారు. ఈ సందర్భంగా మంత్రి కుమారుడు హరిశ్వర్ కుమార్ ఆధ్వర్యంలో రూపొందించిన ధర్మపురి ఆలయ డాక్యుమెంటరీ ప్రోమోను చాగంటి కోటేశ్వరరావు చేతుల మీదుగా విడుదల చేయనున్నట్లు మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ తెలిపారు. వీరి వెంట దేవస్థాన ఈఓ సంకటాల శ్రీనివాస్, ధర్మకర్తల మండలి సభ్యులు, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సంగనభట్ల దినేష్, ఉపాధ్యక్షులు వేముల రాజేష్, నాయకులు సీపతి సత్యనారాయణ, సుముక్, రఫీయుద్దీన్, చిలుముల లక్ష్మణ్, సింహరాజు ప్రసాద్, ప్రజా ప్రతినిధులు అధికారులు, నాయకులు ఉన్నారు.

# దళితులంటే అందరికీ చులకనే

## - దళితులు ఏ స్థాయిలో ఉన్నా వివక్ష తప్పడం లేదు- మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్

**సూర్య ధర్మపురి:**
దళితులు అంటే అందరికీ చులకనయేనని మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ ఒక ప్రకటనలో ఆవేదన వ్యక్తం చేశారు. దళితులపై జరుగుతున్న వివక్షను ఆయన తీవ్రంగా ఖండించారు. దళితులు సమాజంలో ఏ స్థాయికి ఎదిగినా కూడా వారికి తక్కువగానే చూస్తున్నారని పేర్కొన్నారు. ప్రపంచ మేధావి, భారత దేశానికి రాజ్యాంగాన్ని అందించిన డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ కాలం నుంచి మీఇప్పటిదాకా దళితులపై వివక్షత కొనసాగుతూనే ఉందని ఆయన విచారం వ్యక్తం చేశారు. సమాజంలో కులవివక్ష అంతరించడానికి ఆర్థిక, సామాజిక సమానత్వం అవసరం ఉందన్నారు. దళితులు ప్రభుత్వాలు, ఉద్యోగవర్గాలు, ఉన్నతాధికారులు, జాతీయ స్థాయిలో పనిచేస్తున్న అనేక మంది మేధావులపై కూడా వివక్ష కనిపించడం బాధాకరం అని అన్నారు. బహుజన వాదం పేరుతో బిసి, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ వర్గాలు తమ హక్కుల కోసం ఏకతాటిపైకి పోరాటం చేస్తున్నారని గుర్తు చేశారు. సుప్రీం కోర్ట్ చీఫ్ జస్టిస్ భూషణ్ రామకృష్ణ గవాయ్‌పై జరిగిన దాడి, రాష్ట్ర దళిత మంత్రి పై చేసిన అనుచిత వ్యాఖ్యలు ఇవి జాతికి జరిగినటువంటి అవమానాలు గా భావిస్తున్నట్లు



మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ తెలిపారు. ఇలాంటి వ్యాఖ్యలు, దాడులపై వెంటనే బేషరతుగా క్షమాపణలు చెప్పాలని, వాటిని ఏ సభ్యసమాజం కూడా సమర్థించలేదని మాజీ మంత్రి కొప్పుల ఆగ్రహం వ్యక్తం చేశారు. దళితులపై కొనసాగుతున్న అసమానతలు తక్షణమే ఆగి, సమానత్వ భావన పెంపొందే సమాజం ఏర్పడాలని ఆయన పిలుపునిచ్చారు.

## మంత్రి లక్ష్మణ్ కుమార్ పై అనుచిత వ్యాఖ్యలు చేసిన మంత్రులను. మంత్రివర్గం నుండితొలగించాలి

### - టిఎంఆర్పిఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వన తడుపుల అంజయ్య

**సూర్య కోరుట్ల రూరల్**



మృదుస్వభావి క్రింది స్థాయి నుండి అంచలం చలుగా ఎదుగుతూ ప్రస్తుత మంత్రివర్గంలో చోటు దక్కించుకున్న మంత్రివర్యులు. అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ను కావాలనే కొందరు మాదిగ కులస్తుడు అని ఒక పథకం ప్రకారం అనేక రకాలుగా వేధిస్తూ కనీసం ప్రక్కన కూర్చునే హక్కు కూడా లేదు అనే చందంగా మాట్లాడడం విడ్డూరమని మంత్రివర్యులు కూడా అట్టడుగు వర్గాల నుండి వచ్చిన వారు కావడం మరి ఆశ్చర్యకరంగా ఉందని, రాజ్యాంగంలో ఏ పేరాలో మాదిగల ను సహచరులుగాను సహచర ప్రజాప్రతిని చూడకూడదని రాసి ఉందని తెలియజెప్పాలన్నారు, ఇప్పటికైనా. రాజ్యాంగం కల్పించిన హక్కులను ప్రజాప్రతి నిధులే పాటించకుంటే. ఇంకా చదువురాని. వారు చాలామంది ఈ దేశంలో ఉన్నారని. వారు ఎలా అర్థం చేసుకుంటారో తెలియ చెప్పవలసిన అవసరం ప్రభుత్వానికి ఉందన్నారు. తక్షణమే వారిపై చర్యలు లేకుంటే ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో. పోరాటం చేయడానికి వెనుకాడ బోమని. తెలంగాణ ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వన తలుపుల అంజయ్య, ఒక ప్రకటనలో తెలియజేశారు. ఈ విషయమై ముఖ్యమంత్రి. కల్పించుకొని. మళ్లీ మళ్లీ ఇలాంటి సంఘటన పునరావృతం కాకుండా చూసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఎర్ర శంకర్, మండల మాదిగ సంఘం అధ్యక్షులు బడుగు భూమేష్, మారంపల్లి శ్రీధర్. బాబురావు. లంక తుకారాం. శనిగరపు రాజయ్య,సిహెచ్ నరసయ్య, సంగం మాజీ సర్పంచ్. తదితరులు పాల్గొన్నారు.

## పొన్నం ప్రభాకర్ ను మంత్రిగా బర్తరఫ్ చేయాలి.

### - బీజేపీ దళిత మోర్చా అధ్యక్షులు సంటి జితేందర్

**సూర్య రామడుగు**



రాష్ట్ర ఎస్సీ ఎస్టీ సంక్షేమ శాఖ మంత్రిఅడ్లూరి లక్ష్మణ్ కుమార్ ని సహచర మంత్రి పొన్నం ప్రభాకర్ అహంకార భావంతో దున్నపోతు అని అవమాన పరచడం పట్ల దళిత నాయకుని ఇలా సంబోధించడానికి ఖండిస్తున్నామన్నారు. అడ్లూరి లక్ష్మణ్ కుమార్ మాదిగ నాయకులు దళితుడైనందునే దున్నపోతు అని అన్నాడు ఇది మాదిగల అందరిని అవమాన పరిచిన సంఘటన. ఈ విషయంలో మాదిగ జాతిని అవమానించినట్లు అయిందన్నారు. వెంటనే మంత్రి పొన్నం ప్రభాకర్ సహచర మంత్రి వర్యులు అడ్లూరి లక్ష్మణ్ కుమార్ కి బహిరంగ క్షమాపణ చెప్పాలి లేని యెడల కాంగ్రెస్ పార్టీ తమ ప్రభుత్వంకి మాదిగ జాతి పట్ల ఏ మాత్రం చిత్తశుద్ధి ఉంటే పొన్నం ప్రభాకర్ ని మంత్రి మండలి నుండి బర్తరఫ్ చేయాలి లేనిచో మాదిగ జాతి ఆగ్రహంకి గురికాక తప్పదని హెచ్చరించారు.

## కాంగ్రెస్ ఎంపీటీసీ ఎన్నికలకు దరఖాస్తుల స్వీకరణ..

**సూర్య రామడుగు**

రామడుగు మండలం కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జవ్వాజి హరీష్ ఆధ్వర్యంలో మంగళవారం ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో రాబోయే స్థానిక కాంగ్రెస్ పార్టీ ఎంపీటీసీ ఎన్నికలకు పోటీ చేయాలనుకునే అభ్యర్థుల నుంచి 14 ఎంపీటీసీ స్థానాలకు 60 దరఖాస్తులను స్వీకరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఎస్సీ ఉపాధ్యక్షుడు వెన్న రాజ మల్లయ్య మాజీ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బొమ్మరవేణి తిరుపతి జిల్లా ప్రధాన కార్యదర్శి కాడే శంకర్ సింగిల్ విండో చైర్మన్ ఒంటెల మురళి కృష్ణారెడ్డి జక్కుల బాబు లక్ష్మణ్ అజయ్ శీను మండల కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా కోఆర్డినేటర్ జవ్వాజి అజయ్ పాల్గొన్నారు.

## రామడుగు ఎంపీపీ స్థానం బిజెపిదే

### - బీజేపీ మండల అధ్యక్షులు మోడీ రవీందర్.

**సూర్య రామడుగు**



రామడుగు మండల కేంద్రంలో స్థానిక శక్తి కేంద్రం ఇంఛార్జి మండల ప్రధాన కార్యదర్శి పూరేళ్ల శ్రీకాంత్ గౌడ్ ఆధ్వర్యంలో శక్తి కేంద్ర సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల శాఖ అధ్యక్షులు మోడీ రవీందర్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మోడీ రవీందర్ మాట్లాడుతూ రాబోయే స్థానిక ఎన్నికల్లో మండల కేంద్రంలోని రెండు ఎంపీటీసీ పరిధిలో విజయం దిశగా బారి మెజారిటీతో విజయం సాధించాలి అని సూచించారు. బిజెపిపార్టీలో అధిష్టానంఎవరికి టిక్కెట్ ఇచ్చిన పార్టీ కోసం కట్టుబడి పనిచేయాలని సూచించారు.. ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మేకల ప్రభాకర్ యాదవ్ మండల ప్రధాన కార్యదర్శి పోచంపల్లి నరేష్ దళిత మోర్చా అధ్యక్షులు సంటి జితేందర్ బీజేయం జిల్లా కార్యవర్గ సభ్యులు ఎడవెల్లి రాం బీజేయం మండల ప్రధాన కార్యదర్శి ఎడవెల్లి లక్ష్మణ్ ఐటీ సెల్ మండల్ కన్వీనర్ మాడిశెట్టి జయంత్ ఓబీసీ మోర్చ జనరల్ సెక్రటరీ వడ్లూరి రాజేందర్ సీనియర్ నాయకులు జిత్తవేని అంజిబాబు బోయిని వెంకటేశం కలిగేటి ఎల్లయ్య ఐతరవేణి శ్రీనివాస్ బూత్ అధ్యక్షులు వేముల శ్రీనివాస్ రాగం కనకయ్య కదారి శ్రీనివాస్ ఉత్తేమ్ కనుకరాజ్ రాగం రాజు మదం చందు ఉత్తేమ్ సాయికుమార్ వేముల రమేష్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## స్థానిక సంస్థల ఎన్నికల్లో బిజెపి అభ్యర్థులను గెలిపించండి.

### - బిజెపి పశ్చిమ జోన్ కన్వీనర్ జాడి బాల్ రెడ్డి.

**సూర్య రామడుగ**

స్థానిక సంస్థల ఎన్నికల్లో బిజెపి అభ్యర్థులను గెలిపించాలని బిజెపి నాయకులు జాడి బాల్ రెడ్డి నరహరి లక్ష్మారెడ్డి ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతా 10 సంవత్సరాలు అధికారం అనుభవించిన బిఆర్ఎస్ పార్టీ నాయకులు గ్రామాల అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం నిధులు ఇచ్చినప్పటికీ ఎలాంటి అభివృద్ధి చేయకుండా దోసుకుతిన్నారని గ్రామాలలో ఎలాంటి అభివృద్ధి జరగలేదని గత ఎన్నికల్లో బి.ఆర్.ఎస్ ను కాదని కాంగ్రెస్ ను గెలిపిస్తే గ్రామాల అభివృద్ధికి ఇంతవరకు ఒక పైసా కూడా ఇవ్వలేదని రాష్ట్ర ప్రభుత్వం దగ్గర పైసా కూడా లేదనిజరగబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో బిజెపి అభ్యర్థులను గెలిపిస్తే పార్లమెంట్ సభ్యులు కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ నాయకత్వంలో కేంద్రం నుండి అధిక నిధులు తీసుకొచ్చి గ్రామాల అభివృద్ధికి కృషి చేస్తారని బిఆర్ఎస్ కాంగ్రెస్ చేస్తున్న వాగ్దానాలనునమ్మి మళ్లీ మోసపోవద్దని గ్రామాల ఓటర్లకు విజ్ఞప్తి చేశారు.

## డీజీపిని మర్యాదపూర్వకంగా కలిసిన జిల్లా ఎస్పీ అశోక్ కుమార్.

**సూర్య జగిత్యాల**



తెలంగాణ రాష్ట్ర డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్‌గా నియమితులైన శివధర్ రెడ్డి ని జిల్లా ఎస్పీ మర్యాదపూర్వకంగా కలిశారు. మంగళవారం హైదరాబాదులోని డి.జి.పి కార్యాలయంలో శివధర్ రెడ్డిని కలిసిన జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఈ సందర్భంగా పూల మొక్కను అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు.

## సుప్రీం కోర్ట్ ప్రధాన న్యాయమూర్తిపై దాడి న్యాయ వ్యవస్థపైనే జరిగిన దాడిగా భావిస్తున్నాం

### - కోర్టులో విధులను బహిష్కరించి న్యాయవాదుల నిరసనలు

### - కోరుట్ల బార్ అసోసియేషన్ అధ్యక్షులు బైరి విజయ్ కుమార్

**సూర్య కోరుట్ల టౌన్**



సుప్రీం కోర్ట్ ప్రధాన న్యాయ మూర్తిపై జరిగిన దాడి భారత న్యాయ వ్యవస్థపైనే జరిగిన దాడిగా భావిస్తున్నామని కోరుట్ల బార్ అసోసియేషన్ అధ్యక్షులు బైరి విజయ్ కుమార్ అన్నారు.కోరుట్ల బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో న్యాయవాదులు సుప్రీం కోర్ట్ చీఫ్ జస్టిస్ బిఆర్ గవాయ్ పై సోమవారం జరిగిన దాడిని ఖండిస్తూ మంగళవారం తమ విధులను బహిష్కరించారు. ఈ సందర్భంగా బార్ అసోసియేషన్ అధ్యక్షులు బైరి విజయ్ కుమార్ మాట్లాడుతూ సుప్రీం కోర్ట్ ప్రధాన న్యాయమూర్తిపై జరిగిన దాడి భారత న్యాయ వ్యవస్థపైనే జరిగిన దాడిగా భావిస్తున్నాం,ఇది భారత న్యాయ చరిత్రలో చీకటి రోజు ఇలాంటి ఘటనలు ప్రజాస్వామ్య న్యాయ వ్యవస్థకు మంచివి కావని అన్నారు.ఈ కార్యక్రమంలో కోరుట్ల బార్ అసోసియేషన్ అధ్యక్షులు బైరి విజయ్ కుమార్, స్పోర్ట్స్ సెక్రటరీ ఫసియోద్దీన్, సీనియర్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ కడకుంట్ల సదాశివరాజు,జూనియర్ ఎగ్జిక్యూటివ్ మెంబర్స్ ఊరడి నరేందర్,రాసభక్తుల రాజశేఖర్,సీనియర్ న్యాయవాదులు మచ్చ వెంకటరమణ మూర్తి,బద్ది నర్సయ్య, సంగ విజయ్ బూరుగు గణేష్, తదితర న్యాయవాదులు పాల్గొన్నారు.

## ప్రైవేట్ హాస్పిటల్స్ నిబంధనలు అతిక్రమిస్తే కఠిన చర్యలు

### - స్థానిక సంస్థల అడిషనల్ కలెక్టర్ బి రాజా గౌడ్

**సూర్య జగిత్యాల ప్రతినిధి**



ప్రైవేట్ హాస్పిటల్స్ నిబంధనలు అతిక్రమిస్తే కఠిన చర్యలు తప్పవని స్థానిక సంస్థల అడిషనల్ కలెక్టర్ బి రాజా గౌడ్ హెచ్చరించారు. మంగళవారం బయో మెడికల్ వేస్ట్ మేనేజ్మెంట్ కమిటీ యొక్క జిల్లా స్థాయి సమావేశం అడిషనల్ కలెక్టర్ బి రాజా గౌడ్ ఆధ్వర్యంలో ఆయన ఛాంబర్ లో జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రైవేట్ హాస్పిటల్స్ కచ్చితంగా క్లినికల్ ఎస్టాబ్లిష్మెంటు యాక్ట్ ప్రకారం నిబంధనలు పాటించాలని వీటిని ఏదైనా యాజమాన్యం అతిక్రమించినట్లయితే కఠిన చర్యలు తీసుకోబడతాయని అన్నారు. ప్రతి ప్రైవేట్ హాస్పిటల్ బయో మెడికల్ వేస్ట్ మేనేజ్మెంట్ పై తగిన శ్రద్ధ వహించాలని, వెంకటరమణ బయో మెడికల్ వేస్ట్ ఇన్సినరేషన్తో టైయాప్ కావాలని తెలిపారు. ఎవరు కూడా మున్సిపల్ కు సంబంధించిన వాహనాలలో బయో మెడికల్ వేస్ట్ చెత్తను పారవేయకూడదని అలా జరిగినచో వారిపై తగిన చర్యలు తీసుకోబడతాయని హెచ్చరించారు.జిల్లా వైద్యాధికారి డాక్టర్ కే ప్రమోద్ కుమార్ మాట్లాడుతూ జిల్లాలో మొత్తం 302 ప్రైవేట్ హాస్పిటల్స్ ఉన్నాయని కానీ వీటిలో కొన్ని ఆసుపత్రులు టైయప్ కాలేదని వారందరూ విధిగా టైయప్ చేయించుకోవాలని తెలిపారు. అంతేకాకుండా జిల్లాలోని ఆర్ఎంపీ, పీ ఎం పీ లందరూ ముఖ్యంగా మున్సిపల్ పరిధిలో ఉన్నటువంటి ప్రాక్టీషనర్లు కూడా బయో మెడికల్ వేస్ట్ మేనేజ్మెంట్ పై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో గవర్నమెంట్ జనరల్ ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ కృష్ణమూర్తి ,ఆర్ఎంఓ డాక్టర్ సుమన్,ఐఎంఏ కోశాధికారి డాక్టర్ కోటగిరి సుధీర్, మున్సిపల్ కమిషనర్లు హెచ్ ఎం స్మందన, మోహన్, మనోహర్, రవీందర్ , పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ అధికారులు, వెంకటరమణ ఇన్సురనేషన్ సిబ్బంది, క్లినికల్ ఎస్టాబ్లిష్మెంట్ యాక్ట్ పర్యవేక్షకులు కుతుబుద్దీన్, హెల్త్ ఎడ్యుకేటర్ లు కటుకం భూమేశ్వర్,తరాల శంకర్ హెచ్ ఈ ఓ రాజేశం తదితరులు పాల్గొన్నారు.

## అమ్మవారికి పల్లకి , ఉయ్యాల సేవలు, సహస్ర దీపారాధన

**సూర్య కరీంనగర్**



కోజాగరి పౌర్ణమి సందర్భంగా మంగళవారం కరీంనగర్ నగునూర్‌లోని పరివార సమేత దుర్గాభవానీ దేవాలయంలో ఆలయ ప్రధానార్చకులు పవనకృష్ణ శర్మ అమ్మవారికి పల్లకి సేవ, ఉయ్యాల సేవలతోపాటు సహస్ర దీపారాధన, విశేష హారతి, పూజలను కనుల పండువగా నిర్వహించారు. ఈ పూజల్లో ఆలయ ఫౌండర్ వంగల లక్ష్మన్, ఆలయ కమిటి బాధ్యులు వేములవాడ ద్రోణచారి, నీరుమల్ల తిరుపతిలతో పాటు భక్తులు పాల్గొన్నారు.

# డా.బంగారి రజనీ ప్రియదర్శినికి టైమ్స్ ఆఫ్ ఇండియా హెల్త్ కేర్ ఐకాన్ అవార్డ్

**సూర్య కరీంనగర్**





తెలంగాణా లో ఇన్ఫర్టిలిటీ వైద్య విభాగంలో అత్యుత్తమ సేవలు అందించినందుకుగాను ఎంతో ప్రతిష్టాత్మకమైన టైమ్స్ ఆఫ్ ఇండియా హెల్త్ కేర్ ఐకాన్ అవార్డ్ 2025 ను డా.బంగారి రజనీ ప్రియదర్శిని అందుకున్నారు. టైమ్స్ ఆఫ్ ఇండియా వారు ప్రతి సంవత్సరం ఈ అవార్డ్స్ రాష్ట్ర స్థాయిలో వైద్య రంగంలో అత్యున్నత సేవలను అందించిన ప్రముఖ వైద్యులకు ప్రధానం చేస్తారు.కేవలం వైద్యమే కాకుండా సామాజిక సేవా కార్యక్రమాల్లో తమ వంతు బాధ్యతను నిర్వర్తించే వారిని ఎంపిక చేయడం జరుగుతుంది.దీనిలో భాగంగా కరీంనగర్ కి చెందిన రజనీ ఫెర్టిలిటీ సెంటర్ చైర్మన్, ప్రముఖ వైద్య సంస్థ అయిన రెనే హాస్పిటల్ మేనేజింగ్ డైరెక్టర్ అయిన సీనియర్ వైద్యులు డా.బంగారి రజనీ ప్రియదర్శిని ఈ అవార్డ్ ను నిన్న తాజ్ డక్కన్ హైదరాబాద్ లో జరిగిన కార్యక్రమంలో ఎల్.వి.ప్రసాద్ ఐ హాస్పిటల్ చైర్మన్ డా.నాగేశ్వర్ రావు గారి చేతులమీదుగా అందుకున్నారు. ఈ సందర్భంగా డా.రజనీ ప్రియదర్శిని మాట్లాడుతూ నేడు యువత ఎదుర్కొంటున్న ప్రధాన సమస్య సంతానలేమి అని దానిని అధిగమించాలంటే ఆరోగ్య కరమైన జీవన విధానం, సరైన వ్యాయామం అవసరమని అన్నారు. ప్రతి సంవత్సరం తన అత్తగారైన కీ.శే.బంగారి లక్ష్మీ స్మారకర్ధం పదిమంది దంపతులకు ఉచితంగా ఇన్ఫర్టిలిటీ వైద్యాన్ని అందించడం జరుగుతుందని అన్నారు. ఒక సాధారణ మధ్యతరగతి కుటుంబం నుండి వచ్చిన తనకు ఈ అవార్డ్ రావడం ఎంతో సంతోషంగా ఉందని, ఈ అవార్డ్ తో తన బాధ్యత ఇంకా పెరిగింది అని అన్నారు. తనను ప్రతిక్షణం ప్రోత్సహిస్తూ ఈ అవార్డ్ రావడం సహకరించిన తన భర్త ప్రొఫెసర్ డా.బంగారి స్వామి, కుటుంబ ప్రోత్సాహం, తన తల్లితండ్రుల దీవెనలు ఉన్నాయని అన్నారు. ఈ సందర్భంగా రెనే హాస్పిటల్ చైర్మన్ ప్రొఫెసర్ డా. బంగారి స్వామి ప్రత్యేక అభినందలు తెలిపారు.

## కరీంనగర్ సీపీ కార్యాలయంలో ఘనంగా మహర్షి వాల్మీకి జయంతి వేడుకలు

**సూర్య కరీంనగర్**



శ్రీ మహర్షి వాల్మీకి జయంతిని పురస్కరించుకుని, కరీంనగర్ పోలీసు కమీషనరేట్ కార్యాలయంలో ఘనంగా వేడుకలు నిర్వహించారు.ఈ సందర్భంగా, అడిషనల్ డీసీపీ వెంకటరమణ ముఖ్య అతిథిగా పాల్గొని, మహర్షి వాల్మీకి చిత్రపటానికి పూలమాల వేసి ప్రత్యేక నివాళులర్పించారు.అడిషనల్ డీసీపీ వెంకటరమణ మాట్లాడుతూ, మహర్షి వాల్మీకి కేవలం కవి మాత్రమే కాదని, ఆయన ఒక యుగ పురుషుడని కొనియాడారు. ఆయన రచించిన 'రామాయణం' సత్యం, నీతి, ధర్మం, కర్తవ్యం వంటి మానవ విలువలకు అద్దం పడుతుందని తెలిపారు. సమాజంలో సత్యం, న్యాయం, సమానత్వం స్థాపనకు వాల్మీకి ఆశయాలే మనకు మార్గదర్శకమని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఆర్ఐ కిరణ్ కుమార్, కమీషనరేట్ కార్యాలయ అధికారులు, సూపరింటెండెంట్ లు, పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొని మహర్షి వాల్మీకికి నివాళులర్పించారు.

## ఆయిల్ ఫామ్ తోటలలో యాజమాన్య పద్ధతులపై అవగాహనా కార్యక్రమం

**సూర్య కొడిమ్యాల**

కొడిమ్యాల మండలంలోని కోనాపూర్ గ్రామంలో ఉద్యాన శాఖ, లోహియా ఆయిల్ పామ్ కంపెనీ ఆధ్వర్యంలో 3 సంవత్సరాల వయసున్న ఆయిల్ పామ్ తోటలలో పరాగ సంపర్కం కోసం ఉపయోగపడే కీటకాలను విడుదల చేయడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా ఉద్యాన అధికారి శ్రీ శ్యామ్ ప్రసాద్ మాట్లాడుతూ జిల్లాలో 2022-23 వ సంవత్సరంలో పెట్టిన ఆయిల్ పామ్ తోటలు ప్రస్తుతం 3 సంవత్సరాల వయస్సు గలవి. ఈ సమయంలో తోటల నుండి దిగుబడి తీసుకోవడానికి ఎలైడోబియస్ కామెరూనికస్ అనే కీటకాలను విడుదల చేయాల్సి ఉంటుందని తెలిపారు. ఆయిల్ పామ్ లో ఒకే మొక్కపై ఆడ, మగ పుష్పాలు పూస్తాయని, వాటిలో పరాగ సంపర్కం జరిపి పిందెలు కట్టడానికి ఈ కీటకాలు పుప్పొడిని ఆడ పూల వద్దకు చేర్చడంలో ప్రధాన పాత్ర పోషిస్తాయని, తద్వారా పిందె కట్టే శాతం పెరిగి నాణ్యమైన దిగుబడి 6 నెలలలో చేతికి అందుతుందని తెలిపారు. ప్రస్తుతం టన్ను ఆయిల్ పామ్ గెలల ధర రూ. 19400/- ఉందని, ప్రతి నెల ఆదాయాన్నిచే ఆయిల్ పామ్ పంట సాగు చేయాలని సూచించారు. 3 సంవత్సరాల వయసున్న అన్ని తోటలలో ఈ కీటకాలు విడుదల చేస్తామని లోహియా ఆయిల్ పామ్ కంపెనీ జిల్లా మేనేజర్ విజయభరత్ తెలిపారు.ఈ కార్యక్రమం లో ,జిల్లా వ్యవసాయ అధికారి %ఎ%. భాస్కర్, జిల్లా ఉద్యాన అధికారి జి. శ్యామ్ ప్రసాద్ , మండల వ్యవసాయ అధికారి పి.జ్యోతి,ఉద్యాన విస్తరణ అధికారి అనిల్, లోహియా ఆయిల్ పామ్ కంపెనీ ప్రతినిధి విజయ్ భరత్, రైతులు పాల్గొన్నారు.

## పొన్నం ప్రభాకర్ ని మంత్రివర్గం నుండి బర్తరఫ్ చేయాలి

**ఎండపల్లి సూర్య**



మంత్రి అడ్లూరీ లక్ష్మణ్ కుమార్ ని దున్నపోతు అని అహంకార , భావంతో అవమానపరిచిన మంత్రి పొన్నం ప్రభాకర్ వ్యవహార శైలి పట్ల దళిత సంఘాల నాయకుడు ముల్కల గంగారం దళిత సంఘాల రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ మాట్లాడుతూ మంత్రి అడ్లూరీ లక్ష్మణ్ కుమార్ ని పాత్రికేయుల ముందు దున్నపోతు అని సంబోధించడం అవమానపరిచే విధంగా మాట్లాడడం అడ్లూరీ లక్ష్మణ్ కుమార్ మాదిగ నాయకుడు అయినందున దున్నపోతు అనడం మాదిగల అందరిని అవమానపరిచిన సంఘటన మాదిగ జాతి మొత్తం తీవ్రంగా పరిగణిస్తూ ఖండిస్తూ ఉన్నది ఈ విషయం పట్ల మంత్రి అడ్లూరీ లక్ష్మణ్ కుమార్ స్పందన కొరకు ఇంతసేపు చూసాము తాను చాలా బాధపడినట్లుగా కేవలం నేను మాదిగ కులం కు చెందిన నాయకున్ని కావడం వల్లనే నన్ను ఇంత అహంభావంతో పొన్నం ప్రభాకర్ దున్నపోతు అని అవమానపరచడం ఇంత సమయం గడిచిన కూడా ఇప్పటివరకు నాకు కనీసం ఫోన్ చేసి కూడా క్షమాపణ చెప్పలేదని బాధతో వీడియో రిలీజ్ అయిన తర్వాత వెంటనే దళిత సంఘాల తరఫున మేము స్పందిస్తా ఉన్నాం. అలాగే సహచర మంత్రిని అవమానపరిస్తే దళిత జాతికి సంబంధించిన మరో మంత్రి వివేక్ వెంకటస్వామి స్పందించలేదు ఖండించలేదు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కూడా ఈ విషయంలో స్పందించకపోవడం ఇది రెడ్డి మంత్రిని లేదా అగ్రవర్ణాలకు సంబంధించిన మంత్రిని అవమానపరిస్తే సీఎం రేవంత్ రెడ్డి స్పందించకుండా ఉండేవాడా లేదా ఇంకో మంత్రిని అదే పొన్నం ప్రభాకర్ ని దున్నపోతు అని సంబోధిస్తే ముఖ్యమంత్రి చూస్తూ ఊరుకునేవాడా, వెంటనే మంత్రివర్గం నుంచి బర్తరఫ్ చేసేవారు కాదా చెప్పండి మాదిగ జాతి మొత్తం ముక్తకంఠంతో ఖండిస్తూ ఉన్నది నిజంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి మాదిగల పట్ల ప్రేమ ఉంటే ప్రభుత్వం తరఫున ప్రభాకర్ మీద ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలని మంత్రివర్గం నుండి వెంటనే బర్తరఫ్ చేయాలని డిమాండ్ చేస్తున్నాం, అలాగే పొన్నం ప్రభాకర్ వెంటనే మంత్రి అడ్లూరీ లక్ష్మణ్ కుమార్ కు బహిరంగ క్షమాపణ చెప్పాలని లేకపోతే మాదిగ జాతి ఆగ్రహానికి గురికాక తప్పదని హెచ్చరిస్తున్నామని దళిత సంఘాల రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ ముల్కల గంగారం తెలిపారు.

## ఆమనిని ఘనంగా సన్మానించిన మాజీ ఎంపీపీ కలిగేటి కవిత లక్ష్మణ్

**సూర్య రామడుగు**



రామడుగు మండలం కొరుటపల్లి గ్రామంలోని బంధారపు తిరుపతి భాగ్య దంపతుల కుమార్తె బంధారపు ఆమని ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించినగ్రూప్ 2 పరీక్ష ఫలితాలలో 765 ర్యాంకుతో ఎంపీ ఓ ఉద్యోగం సాధించింది. ఆమనినీ సోమవారం రామడుగు మాజీ ఎంపీపీ కలిగేటి కవిత లక్ష్మణ్ ఆధ్వర్యంలో శాలువా కప్పిఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా కవిత లక్ష్మణ్ దంపతులు మాట్లాడుతూ భవిష్యత్తులోమరెన్నో ఉన్నత శిఖరాలను అధిరోహి ంచాలని ఆకాంక్షించారు. ఈ యొక్క కార్యక్రమంలో మాజీ ఉపసర్పంచ్ మేకల విజయేందర్ దాసరి రత్నమాల అనిల్ హరీష్ పవన్ కుమార్ గ్రామస్తులు పాల్గొన్నారు.

## ధ్యానంతో సంపూర్ణ ఆరోగ్యం

**- యోగా గురువు అనిల్ కుమార్**

**సూర్య, హుజురాబాద్**

మానవుడు వివిధ కారణాల వల్ల తన ఆరోగ్యాన్ని నష్టపోతుంటాడని ధ్యానంతో సంపూర్ణ ఆరోగ్యం పొందవచ్చని పిరమిడ్ సంస్థ ధ్యాన గురువు సిహెచ్ అనిల్ కుమార్ అన్నారు. మంగళవారం హుజురాబాద్ పట్టణంలోని రాధాస్వామి సత్సంగ్ లో పౌర్ణమి సందర్భంగా ప్రత్యేక ధ్యాన కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేటి యాంత్రిక యుగంలో మనిషి వివిధ ఆలోచనలతో మనశ్శాంతి లేకుండా జీవనం కొనసాగిస్తున్నాడని అన్నారు. విపరీతమైన ఆలోచనల వల్ల మనశ్శాంతి లేక అనేక వ్యాధులకు లోనవుతున్నాడని అన్నారు. మనిషి తన ఆరోగ్యాన్ని సాధించుకోవడం కోసం ధ్యానం చేయాలని, శ్వాస పై ధ్యాస పెడితే సర్వరోగ నివారిణి అవుతుందన్నారు. ప్రస్తుతం ఉన్న ఉరుకుల... పరుగుల జీవితాల్లో ప్రతి ఒక్కరూ తమ మానసిక ప్రశాంతత కోసం ధ్యానం పట్ల శ్రద్ధ వహించాలని, తప్పనిసరిగా ప్రతిరోజు ధ్యానం చేయాలని అన్నారు. ధ్యానం చేయడం వల్ల మానసిక ప్రశాంతత లభించి శారీరక ఆరోగ్యము పెరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ధ్యాన సాధకులు తాళ్లపల్లి రమేష్, సదానందం, కేశెట్టి విజయ్, కే. రాములు, జయవర్ధన్ తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా మహర్షి వాల్మీ జయంతి వేడుకలు.

**సూర్య జగిత్యాల**




జగిత్యాల జిల్లా పోలీస్ కార్యాలయంలో మహర్షి వాల్మీకి జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పోలీస్ అదికారులు, సిబ్బంది మహర్షి వాల్మీకి చిత్రపటానికి పూలమాల వేసి స్మరించారు. మహర్షి వాల్మీకి రచించిన రామాయణం మనకు నీతి, ధర్మం, కర్తవ్యబోధలను తెలియజేసే అమృత గ్రంథమని వారి బోధనలు సమాజంలో సత్యం, న్యాయం, సమానత్వం స్థాపనకు ప్రేరణగా నిలుస్తాయని మహర్షి వాల్మీకి బోధనలను ఆచరణలో పెట్టి సత్యం, నీతి మార్గంలో నడవలని ఆయన ఆశయాలను కొనసాగించడమే మన%శీ% ఆయనకు ఇచ్చే ఘన నివాళి అని ఈ సందర్భంగా స్మరించుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎస్ బి డిఎస్పి వెంకటరమణ , సైబర్ క్రైమ్ డిఎస్పి వెంకటరమణ, ఇన్స్పెక్టర్ లు శ్రీనివాస్ , అరిఫ్ అలీ ఖాన్, రఫీక్ ఖాన్ ,శ్రీధర్ , ఆర్ ఐ లు కిరణ్ కుమార్, వేణు, సైదులు, ఆర్ ఎస్ ఐ లు,జిల్లా పోలీసు కార్యాలయం సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా కోజాగరి పౌర్ణమి యజ్ఞం

**సూర్య కరీంనగర్ టౌన్**



స్థానిక కరీనగరంలోని శ్రీ సరస్వతీ శిశు మందిర్ ఇంగ్లీష్ మీడియం హై స్కూల్లో కోజాగరి పౌర్ణమి యజ్ఞం ఘనంగా జరిగింది.కార్యదర్శి ఇంజనీర్ కోల అన్నారెడ్డి, పులాల శ్యామ్, డా.ఎలగందుల శ్రీనివాస్, అప్పిడి వకులా దేవి యజ్ఞంలో పాల్గొనగా శంకర్ ఆర్యన్ యజ్ఞం గావించారు.యజ్ఞం అనేది ఒక విశిష్టమైన హిందూ సంప్రదాయం. యజ్ఞం అనేది మనిషికి దేవతలకు మధ్య వారధిగా పనిచేస్తుంది. యజ్ఞం యొక్క ముఖ్య లక్ష్యం దేవతలకు తృప్తి కలిగించి వారి ఆశీర్వాదాలు పొందడం అని ప్రిన్సిపాల్ సముద్రాల రాజమౌళి తెలిపారు.ఇట్టి కార్యక్రమంలో డాక్టర్ చక్రవర్తుల రమణాచారి,ఎలగందుల సత్యనారాయణ, మేచినేని దేవేందర్ రావు,గట్టు శ్రీనివాస్, రాపర్తి శ్రీనివాస్, డాక్టర్ నాళ్ల సత్య విద్యాసాగర్, గోలి పూర్ణచందర్, కొత్తూరి ముకుంద%శీ%, గట్టు రాం ప్రసాద్, నడిపెల్లి దీన్ దయాల్ రావు, తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ స్థాయి యోగాలో పథకాలు సాధించాలి

**- జిల్లా యోగా అసోసియేషన్ ఉపాధ్యక్షులు కన్న కృష్ణ**

**సూర్య కరీంనగర్**



ఈనెల 9 నుండి 12వ తేదీ వరకు మైసూర్ లో జరుగు 50వ సీనియర్స్ జాతీయస్థాయి యోగాసన పోటీలలో కరీం నగర్ జిల్లా యోగా క్రీడా కారులు పథకాలు సాధిం చాలని కరీంనగర్ జిల్లా యోగా అసోసియేషన్ ఉపాధ్యక్షులు కన్న కృష్ణ అన్నారు.మంగళవారం స్థానిక తారక హొటల్లో జిల్లా నుండి రాష్ట్ర జట్టుకు ఎంపికైన యోగా క్రీడాకారులతో ఆయన మాట్లాడుతూ జాతీయస్థాయిలో అత్యంత ప్రతిభ కనబరిచి పథకాలు సాధించాలని ఆయన కోరారు.ఇట్టి పోటీలలో పాల్గొంటున్న యోగ క్రీడాకారులు పురుషుల విభాగంలో పి.స్వరూప చారి,ఎల్.కోటేశ్వరరావు మహిళల విభాగంలో జే.ఆమని, పి సుగుణ , బి.ప్రవళికలను ఈ సందర్భంగా సన్మానించి పథకాలు సాధించాలని కోరినారు.ఈ కార్యక్రమంలో జిల్లా యోగా అసోసియేషన్ కార్యదర్శి నాగిరెడ్డి సిద్ధారెడ్డి, కోచ్లు వి.కిష్టయ్య, జి. రామకృష్ణ , పి. మల్లేశ్వరి లు పాల్గొని అభినందించారు.

# KNRUHS వెనక్కి తగ్గాలి

## - స్థానిక కోటా ఇవ్వకపోతే రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమం తప్పదు

## - ఎచ్ఆర్‌డిఏ సీనియర్ ప్రతినిధి, వైద్య నిపుణుడు డాక్టర్ బండారి రాజ్‌కుమార్

**సూర్య కరీంనగర్**

స్థానిక కోటా అమలు చేయకుండా ఎమ్ క్యూ %-% 1 వైద్యానంతర ప్రవేశాల కౌన్సెలింగ్ ప్రారంభించాలన్న కాళోజీ నారాయణరావు ఆరోగ్య విశ్వవిద్యాలయ నిర్ణయం తెలంగాణ వైద్య విద్యార్థులలో తీవ్ర ఆగ్రహాన్ని రగిలించింది. ఈ నిర్ణయం రాష్ట్ర వైద్య రంగంలో తీవ్రమైన వ్యతిరేకతకు దారితీస్తుందని ఆరోగ్య సంస్కరణల వైద్యుల సంఘం (ఎచ్ఆర్‌డిఏ) సీనియర్ ప్రతినిధి, వైద్య నిపుణుడు డాక్టర్ బండారి రాజ్‌కుమార్ గట్టిగా హెచ్చరించారు. విశ్వవిద్యాలయం వెంటనే వెనక్కి తగ్గి స్థానిక కోటాను అమలు చేయాలని ఆయన స్పష్టంగా పేర్కొన్నారు.ప్రతి సంవత్సరం తెలంగాణలో ఆరు వేల ఐదు వందల నుండి ఏడు వేల వరకు వైద్య పట్టభద్రులు ఉత్తీర్ణులు అవుతున్నారు. అయితే ప్రభుత్వం, ప్రైవేటు కళాశాలల్లో కలిపి ఉన్న వైద్యానంతర సీట్లు రెండువేల నుండి రెండువేల రెండు వందల వరకు మాత్రమే ఉన్నాయి. వీటిలో సుమారు ఏడువందల సీట్లు ఎమ్ క్యూ %-% 1 వర్గానికి చెందినవి. ప్రస్తుత ప్రభుత్వ ఉత్తర్వులు నలభై మరియు నలభై రెండు ప్రకారం ఈ సీట్లు ఇతర రాష్ట్రాల అభ్యర్థులకు కూడా అందుబాటులో ఉన్నాయి. గత రెండు విద్యా సంవత్సరాల్లో నలభై శాతం కంటే ఎక్కువ సీట్లు తెలంగాణేతర విద్యార్థులు పొందగా, అర్హత సాధించిన వందలాది స్థానిక విద్యార్థులు అవకాశాలు కోల్పోయారు.ఇదే సమయంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం రెండువేల ఇరవై మూడు సంవత్సరంలో జారీ చేసిన ఉత్తర్వు నంబరు నూట రెండు ప్రకారం ఎమ్ క్యూ %-% 1 సీట్లలో ఎనభై ఐదు శాతం స్థానిక విద్యార్థులకు కేటాయించింది. ఈ నిర్ణయంతో ప్రతి సంవత్సరం ఆ రాష్ట్ర విద్యార్థులకు ఆరు వందలకుపైగా



వైద్యానంతర సీట్లు రక్షించబడుతున్నాయి. తెలంగాణ ప్రభుత్వం, వైద్య సంఘాలు, విద్యార్థి సంఘాలు, సీనియర్ వైద్యులు ఎనిమిదేళ్లుగా పలు మార్లు విజ్ఞప్తులు చేసినప్పటికీ ప్రభుత్వ ఉత్తర్వుల్లో మార్పులు చేయలేదు. దీని ఫలితంగా తెలంగాణ విద్యార్థులు వరుసగా అవకాశాలు కోల్పోతున్నారు. స్థానిక కోటా అమలు చేయకపోవడం న్యాయబద్ధంగా, నైతికంగా, సామాజికంగా అంగీకరించలేని విషయం అని పేర్కొన్నారు. ప్రభుత్వం వెంటనే కొత్త ఉత్తర్వు జారీ చేసి ఎమ్ క్యూ %-% 1 సీట్లలో ఎనభై ఐదు శాతం స్థానిక కోటా అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. లేకపోతే ఈ సమస్య న్యాయస్థానాల వరకు వెళ్లి రాష్ట్రవ్యాప్తంగా వైద్య విద్యార్థుల పెద్ద ఉద్యమానికి దారితీస్తుందని హెచ్చరించారు. ఇది కేవలం సీట్ల సమస్య మాత్రమే కాకుండా తెలంగాణ వైద్య విద్యార్థుల భవిష్యత్తు, హక్కులు మరియు ప్రతినిధిత్వానికి సంబంధించిన అంశమని ఆయన స్పష్టం చేశారు.గత ఎనిమిదేళ్లుగా తెలంగాణ వైద్య విద్యార్థులు ఎమ్ క్యూ %-% 1 వర్గంలో స్థానిక కోటా లేకపోవడం వల్ల అవకాశాలు కోల్పోతున్నారని ఆయన అన్నారు. ఇది పరిపాలనా నిర్లక్ష్యం మాత్రమే కాకుండా తెలంగాణ వైద్యులపై జరుగుతున్న వ్యవస్థాపిత అన్యాయం అని పేర్కొన్నారు. స్థానిక కోటా సాధించే వరకు వెనక్కి తగ్గబోమని ఆయన స్పష్టం చేశారు. అవసరమైతే చట్టపరమైన వేదికల్లోను, ప్రజా వేదికల్లోను పోరాటం చేస్తామని ఆయన తెలిపారు.స్థానిక కోటా అమలు విషయంలో ప్రభుత్వం చూపుతున్న నిర్లక్ష్యం వెనుక కొన్ని ప్రభావవర్గాల మౌన ఒత్తిడులు, రాజకీయ స్వార్థాలు, విధానపరమైన బలహీనతలు ఉన్నాయని వైద్య వర్గాలు తీవ్రంగా భావిస్తున్నాయి. ఈ అంశంలో గత ఎనిమిదేళ్లుగా పలు సంఘాలు, వైద్యులు, విద్యార్థులు పునరావృతంగా ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లినా, స్పష్టమైన చర్యలు తీసుకోకపోవడం విద్యార్థుల న్యాయమైన హక్కులను ఉద్దేశపూర్వకంగా పట్టించుకోకపోవడమే అని వారు అభిప్రాయపడుతున్నారు. ఈ పరిస్థితి కొనసాగితే వైద్య సమాజం రాష్ట్రవ్యాప్తంగా బలమైన స్పందనకు సిద్ధమవుతోందని అని అన్నారు.

## ఘనంగా పడాల రాహుల్ జన్మదిన వేడుకలు

**సూర్య కరీంనగర్ టౌన్**



కరీంనగర్ పట్టణంలోని గీతాభవన్ చౌరస్తా వద్ద ఈ రోజు యువజన కాంగ్రెస్ ఆధ్వర్యంలో జిల్లా %ూా% మెంబర్ , రాష్ట్ర యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి పడాల రాహుల్ జన్మదిన వేడుకలు ఉత్సాహంగా నిర్వహించబడ్డాయి. ఉదయం బాణసంచి పేల్చి కేక్ కటింగ్ చేసి స్వీట్ పంపిణీ చేసారు.ఈ సందర్భంగా యువజన కాంగ్రెస్ కార్యకర్తలు సామాజిక బాధ్యతలో భాగంగా రేకుర్తి అంధుల ఆశ్రమ పాఠశాలలో పిల్లలకి పండ్లు, అల్పాహారం పంచి సేవా కార్యక్రమాలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు గజన్ నాయక్, పట్టణ అధ్యక్షులు ఉప్పరి విశాల్ , కరీంనగర్ రూరల్ మండల అధ్యక్షులు గట్టు ప్రశాంత్ , నియోజకవర్గ ఉపాధ్యక్షులు జెరిపోతుల వాసు , ఉయ్యాల వంశీ , సోషల్ మీడియా కోఆర్డినేటర్ బుస సందీప్ , నాయకులు జాప శ్రవణ్ రెడ్డి , అర్జున్ , సుఫియాన్ , విక్రమ్ , ముస్తఫిక్, నాయకులు పాల్గొన్నారు.

## న్యాయమూర్తి దాడిని ఖండిస్తున్నాం

### - సామాజికవేత్త శ్రీనివాస్

**సూర్య రామడుగు**



భారత న్యాయవ్యవస్థలో ఉన్న సుప్రీం కోర్ట్ ప్రధాన న్యాయమూర్తి గవాయి పై ఒక న్యాయవాది దాడి చేయటం హేయమైన చర్య అని సామాజికవేత్త ఎం శ్రీనివాస్ కుమార్ అన్నారు.విధి నిర్వహణలో ఉన్న సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి పై దాడిని ప్రజాస్వామ్య న్యాయ వ్యవస్థ మీద దాడిగా పరిగణించాలని కోరారు. వెంటనే ప్రత్యేక కోర్టు ఏర్పాటు చేసి శిక్షించాలని కోరారు. అనాగరిక చర్య అని అన్నారు. ఒక న్యాయవాదిగా ఉండి న్యాయవ్యవస్థను గౌరవించాల్సినటువంటి వ్యక్తి సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి పై పాశవికంగా ప్రయత్నించటం హేయమైనా చర్యాని అన్నారు. తీవ్రంగా ఖండిస్తున్నామని తెలిపారు. ఈ దాడిని ప్రజాస్వామ్య వ్యవస్థల పైన న్యాయవ్యవస్థలపై దాడిగా పరిగణించాలని కోరారు.ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా చూడాలని కోరారు. పాశవిక చర్య సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి కే ఇలాంటి పరిస్థితి ఎదురవుతుందంటే దేశంలో సాధారణ పౌరుల పరిస్థితి ఏమిటని సామాజిక వేత యం శ్రీనివాస్ కుమార్ ఆందోళన వ్యక్తం చేశారు. న్యాయవ్యవస్థను గౌరవించాలని తెలిసి కూడా ఒక న్యాయవాదిగా దాడి చేయటం దుర్మార్గం హేయమైన చర్యగా ఖండించారు.

## 76 సంవత్సరాల స్వాతంత్ర్య భారతంలో పోలంపల్లి గ్రామానికి ఇంతవరకు ఎస్సీ రిజర్వేషన్ కావడం లేదు

### - సిపిఐ తిమ్మాపూర్ మండల కార్యదర్శి బోయిని తిరుపతి

**సూర్య తిమ్మాపూర్**



కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలం పోలంపల్లి గ్రామంలోగ్రామ పంచాయతీ వ్యవస్థ అమలులోకి వచ్చినప్పటి నుండి పోలంపల్లి గ్రామానికి మాత్రం ఒక్కసారి కూడా ఎస్సీ రిజర్వేషన్ కాలేదు.అంబేద్కర్ రాజ్యాంగంలో పొందుపరిచిన దళితుల హక్కులకు అవకాశాలకు రాజ్యాధికారానికి పోలంపెల్లి దళితులు ఆమడ దూరంలో బ్రతకాల్సి వస్తుంది అని సిపిఐ తిమ్మాపూర్ మండల కార్యదర్శి బోయిని తిరుపతి ఆరోపించారు. దీనికి ప్రధాన కారణం రిజర్వేషన్ ప్రక్రియ జరిగినప్పుడల్లా అధికారులు పూర్తిస్థాయిలో పోలంపల్లి గ్రామం పైన దృష్టి సారించకపోవడం, అలాగే గడిచిన గత ప్రభుత్వాలలో గ్రామంలో ఉన్నటువంటి లీడర్లు వారికి అనుకూలంగా పై స్థాయి క్యాడర్కు చెప్పుకుంటూ తప్పుదోవ పట్టించి రిజర్వేషన్ ఫలాలను ఎస్సీలకు అందకుండా చేసినారు. ఇప్పటి రిజర్వేషన్ లో కూడా తిమ్మాపూర్ మండలంలో ఇంతకుముందు ఎస్సీ రిజర్వ్ అయిన గ్రామాలు మళ్లీ కావడం జరిగింది.ఒకే గ్రామంలో ఎంపీటీసీ సర్పంచ్ కూడా ఎస్సీ కావడం జరిగింది.కానీ పోలంపల్లికి మాత్రం ఎస్సీ రిజర్వేషన్ కు నోచుకోకపోవడం పలు అనుమానాలకు తావు నిస్తోంది అని అన్నారు. మన రాష్ట్రంలో పక్క జిల్లాలలో ఒక్క కుటుంబం ఉన్నచోట కూడా సర్పంచ్ ఎంపీటీసీ కి ఎస్సీ ఎస్టీ రిజర్వేషన్లు ఏర్పడ్డాయి.పోలంపల్లిలో ఎస్సీ మాల మాదిగ కుటుంబాలు ఉన్నాయి.2011 జనాభా లెక్కల ప్రకారం పోలంపల్లి మొత్తం గ్రామ ఓటర్ జనాభా 2529. అందులో ఎస్సీ జనాభా 290 ఉన్నారు.మానకొండూరు నియోజకవర్గానికి దళిత ఎమ్మెల్యే ఉన్నారు. ఈ విషయాన్ని పరిగణలోకి తీసుకొని పోలంపల్లి దళితులకు న్యాయం చేయాలని కోరుతున్నాము అని అన్నారు.

## మంత్రి పొన్నం ప్రభాకర్ బహిరంగ క్షమాపణలు చెప్పాలి

### - మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సంగనబట్ల దినేష్

**సూర్య ధర్మపురి**



హైదారాబాద్ లోని జూబ్లీహిల్స్ ఎన్నికల ప్రచారంలో భాగంగా నిర్వహిం చిన మీడియా సమావేశంలో రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ పై బీసీ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ చేసిన అనుచిత వ్యాఖ్యలు సిగ్గుచేటని, వెంటనే మంత్రి పొన్నం ప్రభాకర్ అడ్లూరికి బహిరంగ క్షమాపణలు చెప్పాలని ధర్మపురి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సంగనబట్ల దినేష్ డిమాండ్ చేశారు. ధర్మపురి మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో స్థానిక బ్రాహ్మణ సంఘ భవ నంలో మంగళవారం మీడియా సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు మాట్లాడుతూ దళిత సామాజిక వర్గానికి చెందిన మంత్రి లక్ష్మణ్ కుమార్ పై చేసిన అనుచిత వ్యాఖ్యలను ఖండిస్తున్నా మన్నారు. 2009 నుండి ఇప్పటివరకు పార్టీకి విధేయుడిగా వున్న మంచి వ్యక్తి లక్ష్మణ్ కుమార్ అని అన్నారు. గత పదిహేనేళ్లుగా ఎంత ఎత్తు ఎదిగిన ఒదిగి వుండడం అనేది ఆయనను చూసి నియోజకవర్గ పరిధిలోని కాంగ్రెస్ నాయకులం నేర్చుకున్నామని తెలిపారు. గతంలో కాంగ్రెస్ నాయకుడిగా పొన్నం ప్రభాకర్ ధర్మపురి లక్ష్మీనరసింహ స్వామివారి దర్శనానికి పలుమార్లు వచ్చిన సమయంలో దగ్గరుండి దర్శనం కల్పించారని గుర్తుకు చేశారు. ఇప్పటికైనా మంత్రి పొన్నం ప్రభాకర్ స్పందించి మీడియా సాక్షిగా లక్ష్మణ్ కుమార్ కు బహి రంగ క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. అలాగే దళిత సామాజిక వర్గానికి చెందిన మరో మంత్రి గడ్డం వివేక్ ఈ ఘటనపై స్పందించ కపోవడం బాధాకరమని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు వేముల రాజేష్, నాయకులు సీపతి సత్యనారాయణ రఫీయుద్దీన్, చిలుముల లక్ష్మణ్, సింహరాజు ప్రసాద్, సుముఖ్, కార్యకర్తలు పాల్గొన్నారు..

## జస్టిస్ గవాయ్‌పై దాడి చేసిన వ్యక్తికి కఠిన శిక్ష విధించాలి

### - సనాతన ధర్మం పేరిట దాడులు సరికావు

**సూర్య కరీంనగర్**



దేశ అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ భూషణ్ రామకృష్ణ గవాయ్ మీద న్యాయస్థానంలో జరిగిన దాడిని తెలంగాణ ఎస్సీ, ఎస్టీ ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు రేవెల్లి తిరుపతి తీవ్రంగా ఖండించారు.స్వాతంత్ర్యం సాధించి 79 సంవత్సరాల తర్వాత మొట్టమొదటిసారిగా ఒక దళితుడు దేశ అత్యున్నత న్యాయస్థాన హోదాలో ఉన్నా, ఆ గౌరవాన్ని భరించలేని ఆధిపత్య శక్తులు కుట్రలు పన్నుతున్నట్లు అనిపిస్తోంది. భారత రాజ్యాంగం వర్ధిల్లాలి, న్యాయవ్యవస్థ కాపాడాలి," అని రేవెల్లి తిరుపతి అన్నారు. దాడి చేసిన వ్యక్తి రాకేష్ కిషోర్కు ఏమాత్రం పశ్చాత్తాపం లేనందున, అతనిపై కఠినమైన శిక్షలు తప్పనిసరిగా విధించాలని ఆయన డిమాండ్ చేశారు.

## విద్యుత్ ప్రమాణాలపై సదస్సు

**సూర్య రామడుగు**



రామడుగు మండలం గుండి సబ్ స్టేషన్ లో విద్యుత్ పై సిబ్బందికి సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సిజిఆర్ఎఫ్ చైర్ పర్సన్ ఎన్వి వేణుగోపాల చారి మెంబెర్ ఫైనాన్స్ ఎన్. దేవేందర్ ఎం తిరుపతి ( డివిజన్ ఇంజనీర్ రూరల్ కరీంనగర్) సత్యనారాయణ అసిస్టెంట్ డివిజనల్ ఇంజనీర్ గంగాధర రామడుగు చొప్పదండి మండలాల అసిస్టెంట్ ఇంజనీర్లు సబ్ ఇంజనీర్లు సిబ్బంది హాజరయ్యారు. ఈ వేదికలో గంగాధర నుండి 3 చొప్పదండి నుండి 1 రామడుగు నుండి 1 సమస్యలను స్వీకరించారు. వినియోగదారులు విద్యుత్ వినియోగంపై ఎలాంటి సమస్యలు ఉన్నా టోల్ ఫ్రీ నెంబర్ 1912 నకు తెలపాలని సూచించారు.సిబ్బంది ఇంతకు ముందు కంటే ఇప్పుడు పని నాణ్యతగా చేస్తున్నారని వినియోగదారులు హర్షం వ్యక్తం చేశారు.అనంతరం కె ఉపేందర్ డివిజన్ ఇంజనీర్ టెక్నికల్ కరీంనగర్ సర్కిల్ ఆఫీస్ గారి అధ్యక్షతన సేఫ్టీ హెల్మెట్లను గుండి సెక్షన్ పరిధిలోని ఉద్యోగులకి అందించి వారు విద్యుత్ ప్రమాదాలకు గురికాకుండా విద్యుత్ భద్రతలు వాటి ప్రమాణాలువివరించారు.

## ప్రజా సమస్యల పై ఎంపి సంజయ్ ని కలిసిన బిజెపి నాయకుడు

**సూర్య, శంకరపట్నం**



కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి, కరీంనగర్ ఎంపి బండి సంజయ్ కుమార్‌ను బిజెపి సీనియర్ నాయ కుడు కొయ్యడ కుమార్ యాదవ్ మంగళవారం మర్యాదపూర్వకంగా కలిశారు. కరీంనగర్ పార్లమెంట్ క్యాంప్ కార్యాలయంలో జరిగిన ఈ భేటీలో ప్రజా సమస్యలపై చర్చించినట్లు కుమార్ యాదవ్ తెలిపారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో బిజెపి అభ్యర్థుల విజయం కోసం ప్రతి కార్యకర్త సైనికులవలె పని చేయాలని బండి సంజయ్ ఆదేశించారని ఆయన వెల్లడించారు.

## విద్యుత్ అధికారుల పొలంబాట

**సూర్య, శంకరపట్నం**

శంకరపట్నం మండలంలోని వంకాయగూడెం గ్రామంలో మంగళవారం విద్యుత్ అధికారులు పొలంబాట నిర్వహించారు. ఏఈ సంపత్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో విద్యుత్ సరఫరా సమస్యలను పరిశీలించి పరిష్కరించారు.రైతులు ఎదుర్కొంటున్న విద్యుత్ అంతరా యాలను తొలగించేందుకు అధికారులు చురుగ్గా వ్యవహరించగా, ఈ చర్య రైతులకు గొప్ప ఉపశమనం కలిగించి, వ్యవసాయ కార్యకలాపాలకు ఊతమిచ్చిందని తెలిపారు. అధికారుల చొరవ స్థానికుల్లో సంతోషాన్ని నింపింది.ఇటువంటి పొలంబాటలు రైతుల సమస్యలకు మార్గదర్శకమని గ్రామవాసులు పేర్కొన్నారు. భవిష్యత్తులో మరిన్ని ఇలాంటి కార్యక్రమాలు కొనసాగాలని రైతులు కోరారు.

# బెస్ట్ అవైలబుల్ స్కూల్ విద్యార్థుల భవిష్యత్తు తో ప్రభుత్వం చెలగాటం

## - ఏఐఎస్ఎఫ్

**సూర్య, హుజురాబాద్**

రాష్ట్రంలో ఉన్న బెస్ట్ అవైలబుల్ పాఠశాలల్లో చదివే 85 వేల మంది విద్యార్థుల ఫీజుల బకాయిలు 180 కోట్లు విడుదల చేయకుండా కాంగ్రెస్ ప్రభుత్వం పిల్లల భవిష్యత్తుతో చెలగాట మాడుతుందని ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు రామారపు వెంకటేష్ అన్నారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో బెస్ట్ అవైలబుల్ పాఠశాలలు ఉండగా అందులో చదివే 25 వేలకు పైగా విద్యార్థులకు సంబంధించిన 180 కోట్ల బకాయిలు ప్రభుత్వం గత రెండు సంవత్సరాల నుండి విడుదల చేయకపోవడం వల్ల పేదా విద్యార్థులు చదువుకు దూరం అవుతున్నారని అన్నారు. సోమవారం నుండి పాఠశాలల యాజమాన్యాలు విద్యార్థులను పాఠశాలలకు రావద్దని వారికి లెటర్లు రాసారని, దీంతో 25 వేలకు పైగా ఎస్సీ, ఎస్టీ విద్యార్థులు పాఠశాలలకు రాకుండా ఇంటికాడ ఉండే పరిస్థితి వచ్చిందని అన్నారు. ప్రభుత్వం ఆ పాఠశాలలకు రావలసిన బకాయిలు విడుదల చేయకుండా విద్యార్థుల భవిష్యత్తుతో చెలగాటం ఆడుతుందని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అందాల పోటీలకు, పక్క రాష్ట్రాల్లో ప్రకటనలకు ఉన్న నిధులు పేద విద్యార్థుల చదువులకు లేవా అని...?, రాష్ట్రంలో 238 బెస్ట్ అవైలబుల్ స్కూల్స్ ఉన్నాయని, వాటిలో సుమారు 7 వేల మంది ఎస్టీ, 23 వేల మంది ఎస్సీ విద్యార్థులు చదువుకుంటున్నారని అన్నారు. డే స్కాలర్స్ స్టూడెంట్స్ కి ఏటా రూ. 28 వేలు, రెసిడెన్షియల్ విద్యార్థులకు రూ. 42 వేల చొప్పున ఆయా స్కూల్స్ కి ప్రభుత్వం ఫీజులు చెల్లించాలి, అయితే 2023–24 నుంచి ఇప్పటి వరకూ ఈ స్కీం కింద చెల్లించాల్సిన స్టూడెంట్స్ ఫీజులు ప్రభుత్వం



చెల్లించలేదని అన్నారు. దీంతో రాష్ట్రవ్యాప్తంగా రూ. 180 కోట్ల బకాయిలు పేరుకు పోయాయని ప్రైవేట్ స్కూల్స్ యాజమాన్య కమిటీ చెబుతోంది. దీనిపై ఇటీవల కమిటీ సభ్యులు మీటింగ్ పెట్టుకొని స్టూడెంట్స్ ని పాఠశాలకు అనుమతించకూడదని నిర్ణయిం చాయి. ఈ మేరకు అన్ని స్కూల్స్ తరఫున ఒకేసారి పేరెంట్స్ కి లెటర్స్ పంపించాయని, దీంతో పేద విద్యార్థులు వారి తల్లిదండ్రులు అయోమయానికి గురి అవుతున్నారని, సిఎం రేవంత్ రెడ్డి తన వద్ద విద్యాశాఖ పెట్టుకొని కనీసం విద్యార్థుల ఫీజులు కూడా చెల్లించలేకపోవడం దుర్మార్గమని, పేద విద్యార్థుల చదువులతో ప్రభుత్వం నిర్లక్ష్యం చేయకుండా వెంటనే బెస్ట్ అవైలబుల్ స్కీమ్ బకాయిలు మొత్తం విడుదల చేయాలన్నారు.



## పోతిరెడ్డి పేటలో భక్తిశ్రద్ధలతో చండీయాగం

**సూర్య, హుజురాబాద్ రూరల్**

హుజురాబాద్ మండలం పోతిరెడ్డిపేట గ్రామంలో పోచమ్మ తల్లి, బొడ్రాయి, భూలక్ష్మి, మహాలక్ష్మి అమ్మవార్ల 5వ వార్షికోత్సవం సందర్భంగా మంగళవారం దేవాలయ ప్రాంగణంలో వేద బ్రాహ్మణులు, ప్రజలు భక్తిశ్రద్ధలతో చండీయాగం, కుంకుమ పూజ నిర్వహించారు. పోచమ్మ తల్లి దేవాలయ 5వ వార్షికోత్సవ వేడుకల్లో భాగంగా దేవాలయ కమిటీ భక్తులకు అన్ని రకాల ఏర్పాట్లను చేసింది. వేద పండితులు డింగరి మణికంఠ పృథ్విరాజ్ భాస్కర్, కృష్ణమాచార్యులు చండీయాగం నిర్వహించడమే కాకుండా, వాటి యొక్క పరమార్థాన్ని భక్తులకు వివరించారు. పోచమ్మ తల్లి విశిష్టత గురించి కృష్ణమాచార్యులు వివరించారు. మహిళా భక్తులచే కుంకుమ పూజ నిర్వహించిన అనంతరం గ్రామంలో పోచమ్మ తల్లి ఊరేగింపు నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులు దేవతకు ప్రత్యేక పూజలు నిర్వహించి తమ కుటుంబాన్ని చల్లగా చూడాలని వేడుకున్నారు. బుధవారం బోనాల జాతర నిర్వహిస్తున్నట్లు దేవాలయ కమిటీ తెలిపింది. ఈ కార్యక్రమంలో దేవాలయ కమిటీ చంద్రశేఖర్ రెడ్డి, శ్రీనివాస్, సమ్మయ్య, శంకర్, మాజీ సర్పంచులు చందుపట్ల పరంధాములు, రావుల పుల్లాచారి, టాప్రా జిల్లా అధ్యక్షుడు చందుపట్ల జనార్ధన్, సందేల వెంకన్న, జూపాక కృష్ణమూర్తి, రాజేందర్, మామిడి రమేష్, చొల్లేటి హరి కిషన్, నాగరాజు, మంతెన సురేందర్, మంద సదాశివ రెడ్డి, భద్రయ్య, తాటికొండ సదానందం, శ్రీనివాస్, ఎలుకపల్లి మనీ, జూపాక రామన్న, రావుల సందీప్ తదితరులు పాల్గొన్నారు.

## ముదిరాజ్ రాష్ట్ర నాయకత్వం ఆదేశిస్తే జెడ్పిటిసిగా పోటీ చేస్తా

### - ఎలవేని సదయ్య ముదిరాజ్

**సూర్య, వీణవంక**



ముదిరాజ్ రాష్ట్ర నాయకత్వం ఆదేశిస్తే జెడ్పిటిసి గా పోటీ చేస్తానని కాంగ్రెస్ వీణవంక మండల ఫిషర్ మెన్ చైర్మన్ ఎలవేణి సదయ్య తెలిపారు. ఆయన మంగళవారం మీడియాతో మాట్లాడుతూ... గత పది సంవత్సరాల నుండి ముదిరాజ్ లు ఎదుర్కొంటున్న సమస్యల పై కాంగ్రెస్ పార్టీ పక్షాన పోరాటం చేస్తూ గతంలో అధికారంలో ఉన్న బిఆర్ఎస్ పార్టీ ఎంత ఇబ్బందులకు గురి చేసిన కానీ పార్టీ కండువా మారకుండా కాంగ్రెస్ పార్టీని మండలంలో బలోపేతం చేయడంలో నా వంతు కృషి చేశానని, ముదిరాజులను ఏకం చేసి అన్ని గ్రామాలలో గ్రామ కమిటీలను వేసి పార్టీ పటిష్టతకు కృషి చేస్తున్నానని ఆయన తెలిపారు. మండల కేంద్రంలోని అన్ని గ్రామాల్లో కాంగ్రెస్ ఫిషర్ మెన్ కమిటీలను గడిచిన రెండు సంవత్సరాల కాలంలో గ్రామస్థాయిలో తీసుకెళ్లి ఫిషర్ మెన్ కమిటీలను బలోపేతం చేశానని, రాష్ట్ర నాయకత్వం జడ్పిటిసి అభ్యర్థిగా పోటీ చేయాలని అవకాశం కల్పిస్తే పోటీ చేసి అధిక మెజారిటీ తో గెలిచి రాష్ట్ర కమిటీకి బహుమతిగా అందిస్తానని ఆయన అన్నారు.

## జర్నలిస్టుల ఐక్యతతోనే యూనియన్ బలోపేతం

### - ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు మల్లేష్ యాదవ్

**సూర్య, మెట్‌పల్లి:-**



జర్నలిస్టుల ఐక్యతతోనే యూనియన్ బలోపేతం అవుతుందని మెట్‌పల్లి ప్రెస్ క్లబ్ (టీయూడబ్ల్యూజే హెచ్ 143) అధ్యక్షుడు లక్కం మల్లేష్ యాదవ్ అన్నారు. మంగళవారం మెట్‌పల్లి ప్రెస్ క్లబ్ లో నిర్వహించిన సమావేశంలో మాట్లాడుతూ జర్నలిస్టుల ఐక్యతతో యూనియన్ బలోపేతం అవుతుందన్నారు. జర్నలిస్టుల హక్కులను సాధించుకునేందుకు టీయూ డబ్ల్యూజే హెచ్143 యూనియన్ ద్వారానే సాధ్యమన్నారు. అనంతరం ఆర్ టివి రిపోర్టర్ గా నియమితులైన దూలూరి నరేష్ కు యూనియన్ సభ్యత్వాన్ని సభ్యులతో కలిసి అందజేశారు ఈ సమావేశంలో జిల్లా ఉపాధ్యక్షులు కాటం నాగరాజు, జిల్లా ప్రధాన కార్యదర్శి కోరుగంటి విజయకుమార్, జిల్లా కార్యదర్శులు స్వరన్ బాబు, రత్నాకర్, క్లబ్ ఉపాధ్యక్షులు బెజ్జారపు రఘు, బండారి శివకుమార్, ప్రధాన కార్యదర్శి పుల్ల శ్రీనివాస్ గౌడ్, కోశాధికారి దురిశెట్టి హరీష్, క్లబ్ గౌరవ సలహాదారు మ్యాదారపు మారుతి, బెజ్జారపు అన్వేష్ పాల్గొన్నారు.

## కాంట్రాక్టు కార్మికుల బోనస్ చెల్లింపులో యాజమాన్యం నిర్లక్ష్యం

### - సిఐటియు కార్యదర్శి చిప్పకుర్తి

**సూర్య, సెంటినరీ కాలనీ**



సింగరేణి యాజమాన్యం అధికారులు, కాంట్రాక్టర్ల నిర్లక్ష్యం వల్ల ఇంతవరకు కాంట్రాక్టు కార్మికుల ఖాతాల్లో లాభాల బోనస్ జమ కాలేదని సింగరేణి కాంట్రాక్టు కార్మిక సంఘం సీఐటీయూ( ఎస్ సికెఎస్) బ్రాంచ్ కార్యదర్శి చిప్పకుర్తి అరవింద్ అన్నారు. సింగరేణి ఉద్యోగులకు 29 వ తేదీన వారి ఖాతాలో సింగరేణి యాజమాన్యం జమ చేసినప్పటికీ, సింగరేణి యాజమాన్యం అధికారుల నిర్లక్ష్యం మూలంగా ఇంకా ఆర్జీ–3 ఏరియాలో పని చేస్తున్న కొంతమంది కాంట్రాక్టు కార్మికులకు లాభాల బోనస్ చెల్లింపు జరగలేదన్నారు. సింగరేణి యాజమాన్యం కాంట్రాక్టర్ అకౌంట్ లో డబ్బులు జమ చేయలేదని, కొన్ని టెండర్స్ అయిపోయినవి వాళ్లకు వేస్తే కార్మికులకు ఇస్తారో ఇవ్వరో అనే కారణంతో, అలాగే కాంట్రాక్టర్స్ 10 శాతం బిల్లు పై చెల్లించాలని అడుగుతున్నారని అధికారులు చెబుతూ పబ్బం గడుపుతున్నారన్నారు. కాంట్రాక్టు కార్మికుల పట్ల సింగరేణి యాజమాన్యం అధికారులు కాంట్రాక్టర్స్ తమ మొండి నిర్లక్ష్య వైఖరిని విడనాడి అధికారులు తక్షణమే కాంట్రాక్టర్స్ ఖాతాలో లాభాల బోనస్ జమ చేయాలనీ డిమాండ్ చేశారు.

## మాత్ర వికటించి మృతి చెందిన బాలిక కుటుంబానికి ప్రభుత్వ పథకాలు అందేలా చూడాలి

### - కలెక్టర్ కు హెచ్ఆర్సి ఆదేశం

**సూర్య, జగిత్యాల ప్రతినిధి**

ఆల్బెండజోల్ మాత్ర వికటించి మృతి చెందిన బాలిక కుటుంబానికి ప్రభుత్వ పథకాల్లో ప్రాముఖ్యత ఇవ్వాలని హ్యూమన్ రైట్స్ కమిషన్ జగిత్యాల జిల్లా కలెక్టర్ ను ఆదేశించింది. 2020 ఫిబ్రవరి 10 న జాతీయ నులి పురుగుల నివారణ దినోత్సవం సందర్భంగా ధర్మపురికి చెందిన తిప్పర్తి సహస్ర అనే 7 సంవత్సరాల బాలికకు ఆల్బెండజోల్ మాత్ర వేయగా మాత్ర వికటించి బాలిక మృతి చెందింది. ఈ కేసును సుమోటో గా స్వీకరించిన హ్యూమన్ రైట్స్ కమిషన్ బాలిక తల్లి తిప్పర్తి రజితకు అర్హత గల ప్రభుత్వ పథకాలను వర్తింపజేయాలని జిల్లా కలెక్టర్ బి సత్య ప్రసాద్ ను ఆదేశించింది.

## పిల్లల పోషణ గర్భిణీలకు పౌష్టికాహారం పై అవగాహన

**సూర్య, పెగడపల్లి**



మండలంలోని రామభద్రుని పల్లి గ్రామంలో మంగళవారం అంగన్వాడి కేంద్రంలో పోషణ మాసంలో భాగంగా పిల్లల పోషణ, గర్భిణులకు పౌష్టికాహారం పై తల్లులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా సూపర్వైజర్ సుభద్ర మాట్లాడుతూ అంగన్వాడి కేంద్రాల ద్వారా అందిస్తున్న పౌష్టికాహారాన్ని గర్భిణులు, బాలింతలు చిన్నారులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. అంగన్వాడి కేంద్రాల ద్వారా అందిస్తున్న పౌష్టికాహారం పిల్లలకు, గర్భిణీ, బాలింతలకు ఆరోగ్య సమస్యలు రాకుండా దోహద పడతాయని అన్నారు. స్త్రీలు గర్భం దాల్చినప్పటి నుండి పోషక విలువలతో కూడినటువంటి పౌష్టికాహారం తీసుకోవడం తో పుట్టబోయే పిల్లలకు లోపాలు ఉండవని, పిల్లలకు తల్లిపాలు, పాలపదార్థాలు, పౌష్టికాహారం, పోషక విలువల గురించి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్ పుష్ప ఆయా తదితరులు పాల్గొన్నారు.

## ఈనెల 12 న జరిగే 5వ మహాసభలను విజయవంతం చేయాలి

**సూర్య, వీణవంక**



అక్టోబర్ 12వ తేదిన హుజురాబాద్ లో జరిగే గ్రామపంచాయతీ యూనియన్ జిల్లా ఐదో మహాసభను జయప్రదం చేయాలని వీణవంక మండల కేంద్రంలో కరపత్రంను నాయకులు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి కొప్పుల శంకర్ మాట్లాడుతూ పంచాయతీ కార్మికుల సమస్యల పరిష్కారం కోసం సిఐటియూ నిరంతరం పోరాడుతున్నటువంటి సందర్భంలో ఇప్పటికీ కొన్ని హక్కులు సాధించుకున్నప్పటికి ఇంకా కార్మికులకు ఉద్యోగ భద్రత, కనీస వేతనం, పిఎఫ్, ఈఎస్ఐ సదుపాయం, మల్టీపర్పస్ విధానం రద్దు చేయాలని, గ్రీన్ ఛానల్ ద్వారా కార్మికులకు నేరుగా ప్రభుత్వం వేతనాలు చెల్లించాలని, కార్మికులందరికి రెండో పిఆర్సి పరిధిలోకి తీసుకువచ్చి 60 నెంబర్ జీవో అమలు చేయాలని, తదితర డిమాండ్ల పరిష్కారం కోసం ఈ మహా సభలలో చర్చించి భవిష్యత్తు పోరాటాలకు రూపకల్పన చేయబడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో యూనియన్ మండల కార్యదర్శి దాసారపు వెంకటేష్, కార్మికులు దాసరపు రాజక్క, లక్ష్మి, మల్లయ్య, శంకర్, శ్రీను, కొమురయ్య, నిజాముద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

## హైకోర్టు ఆదేశాలతో అధికారుల విచారణ

**సూర్య, సెంటినరీ కాలనీ**



సింగరేణి సంస్థ ఆర్జీ–3 డివిజన్ ఓసీపీ–2 ప్రాజెక్టు విస్తరణ లో భాగంగా రామగిరి మండలం రాజాపూర్ గ్రామ శివారులోని భూమిని స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ (ఎస్ డిసి ) బి.శ్రీరాములు, రామగిరి తహసీల్దార్ పర్సంద సుమన్, సింగరేణి ఎస్టేట్ అధికారి కనవేన ఐలయ్య, ఆర్ఐ గద్దం రవిశంకర్, సర్వేయర్ నాగండ్ల రాధిక లు పరిశీలించారు. సర్వే నెంబర్ 206 లో 88.20 ఎకరాల భూములపై విచారణ జరపాలని హైకోర్టు ఇచ్చిన నోటీసు ప్రకారం వీరు జాయింట్ సర్వే చేశారు. సింగరేణి యాజమాన్యం అవార్డు పాస్ చేసి భూములకు మాత్రమే నష్ట పరిహారం ఇస్తామని అవార్డు పాస్ చేసి, అట్టి సర్వే నెంబర్ లో ఉన్న 64 ఇండ్లకు నష్ట పరిహారం ఇవ్వకుండా అవార్డు పాస్ చేసి ఇండ్లు కూల్చివేస్తామని బెదిరింపులు గురిచేస్తున్నారని రాజాపూర్ గ్రామస్తులు హైకోర్టు కి వెళ్లగా నోటీసులు రావడంతో అధికారులు విచారణ జరిపారు.

## శాంతి భద్రతలకు విఘాతం కల్గిస్తే కఠిన చర్యలు

### - ఎస్సై రవికుమార్

**సూర్య, ముత్తారం**



శాంతి భద్రతలకు విఘాతం కల్గిస్తే కఠిన చర్యలు తప్పవని ముత్తారం ఎస్సై రవికుమార్ తెలిపారు. ఎన్నికల ప్రవర్తన నియమావళిపై ముత్తారం మండల ఎస్సై ఎన్ రవికుమార్ అవగాహన కార్యక్రమం కల్పించారు. ముత్తారం మండలంలోని పోతారం గ్రామంలో త్వరలో జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో గ్రామంలోని ప్రజానీకంతో మమేకమై అక్కడ నెలకొన్న తాజా పరిస్థితులను అధ్యయనం చేసి ఎలాంటి సమస్యలు తలెత్తకుండా శాంతి భద్రతలకు భంగం వాటిల్లకుండా, గొడవలకు దూరంగా ఉండాలని అందరూ సోదర భావంతో మెలగాలని, ఎన్నికల నియమ నిబంధనలు పాటించాలన్నారు. అధికారులకు గ్రామ ప్రజలు సహకరించాలని అన్నారు. శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే కఠిన చర్యలు తప్పవని ఎస్సై రవికుమార్ హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వి పి ఓ శ్రావణ్ రెడ్డి, పోలీసు సిబ్బంది, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# కిం... కర్తవ్యం...

**- బిజెపిలో ఈటల వర్గీయుల మీమాంస - రాజీనామా వైపే మొగ్గు**

**సూర్య, హుజురాబాద్**

ఒకవైపు స్థానిక సంస్థల ఎన్నికలు ముంచుకొస్తున్న తరుణంలో పార్టీలో తమ భవిష్యత్తు ఏమిటి... తమకు టిక్కెట్లు వస్తాయా... రావా... అన్న మీమాంసతో కిం... కర్తవ్యం... అని బిజెపిలో ఈటల వర్గీయులు మదన పడుతున్నట్లు పలువురు ఈటల అభిమానులు అంటున్నారు. గతంలో కన్నా బిజెపి పట్టణాల నుండి గ్రామీణ ప్రాంతాల ప్రజల అభిమానాన్ని చూరగొంటున్న సమయంలో తమ రాజకీయ భవిష్యత్తు పార్టీలో ఉంటే ఉంటుందా లేదా అన్న సంశయంలో హుజురాబాద్ నియోజకవర్గ బిజెపి పార్టీ లోని మాజీ మంత్రి మల్కాజ్ గిరి ఎంపి ఈటల రాజేందర్ అభిమానులు గుసగుసలాడుతున్నారు. ప్రతిసారి తమకు రాజకీయ భవిష్యత్తు ఉండదేమోనని ఈటల వర్గీయులు మదన పడుతున్న సమయంలో వారిని అనునయించి వారికి మనోధైర్యాన్ని ఈటల రాజేందర్ కల్పిస్తూ ఉన్నారని, ఎన్నో సందర్భాల్లో బిజెపిలో ఈటల వర్గీయులకు, కరీంనగర్ ఎంపి బండి సంజయ్ వర్గీయులకు మధ్య సోషల్ మీడియాలో సంవాదాలు నడుస్తూనే ఉన్న విషయం విధితమే. ఇటీవల ఎంపి ఈటల రాజేందర్ హుజురాబాద్ నియోజకవర్గం లోని కమలాపూర్ లో తన వర్గీయులను పిలిపించుకొని మండలాల వారీగా వారితో మాట్లాడి, స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థులు ఎవరు భయపడరాదని, తాను వారికి అండగా ఉంటానని హామీ ఇచ్చారు. ఇదే విషయాన్ని అధిష్టానం దృష్టికి బండి వర్గీయులు తీసుకొని వెళ్లడమే కాకుండా ఈటల రాజేందర్ ఒక ఎంపిగా ఉండి కూడా పార్టీ లైన్ దాటి వ్యవహరిస్తున్నారని ఫిర్యాదు చేశారు. హుజురాబాద్ నియోజకవర్గం లోని హుజురాబాద్ మండలం తప్ప మిగతా మండలాల్లో ఈటల రాజేందర్ అనుచరులు ఎక్కువ మంది పోటీలో ఉంటున్నారు. మండలాల వారీగా సర్వే చేసి టికెట్లు ఇవ్వడం జరుగుతుందని, మండల అధ్యక్షులు ద్వారా జాబితాలు తెప్పించుకుంటామని బండి వర్గీయులు చెబుతున్నప్పటికి అధిష్టానం వద్ద ఈటల, బండి వర్గీయుల జాబితాలో బండి వర్గీయులకే టిక్కెట్లు దక్కే అవకాశం ఉందని ఈటల వర్గీయులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. దానికి కొన్ని మండలాల్లో జరుగుతున్న ప్రచారాలను వారు ఉదహరిస్తున్నారు. ఈటల వర్గానికి చెందిన వారి పేర్లు బదులుగా బండి వర్గానికి చెందిన వారికి మాత్రమే మీరు మీ పని మీరు చేసుకోండని చెప్తున్నట్లుగా ప్రచారం జరుగుతుంది. హుజురాబాద్ మండలంలో జడ్పీటిసి స్థానానికి నలుగురు వ్యక్తుల పేర్లు ప్రచారంలో వినిపిస్తున్నాయి. కొన్ని ప్రాంతాల్లో రిజర్వేషన్ల వల్ల అభ్యర్థులు దొరికే అవకాశం లేదు. ఉన్న అభ్యర్థులు ఆర్థికంగా లేనివారే కనబడుతున్నారు. వీణవంక, జమ్మికుంట, ఇల్లంతకుంట, కమలాపూర్ మండలాల్లో మాత్రం పోటీ తీవ్రంగా ఉంది. వీణవంక మండల బిజెపిలో ఈటల వర్గీయులకు స్థానం లభించకుంటే వారు రాజీనామా వైపు మొగ్గు చూపుతున్నట్లు ప్రచారం జరుగుతుంది. ఈటల రాజేందర్ విదేశీ పర్యటనలో ఉన్నందున ఆయన వచ్చే వరకు వేచి చూసి తమకు పార్టీలో ప్రాధాన్యత లేకపోయినా, టికెట్లు రాకపోయినా తమ దారి తాము చూసుకోవాలని కొంత మంది ఆలోచిస్తున్నట్లు తెలుస్తుంది. ఏది ఏమైనా టికెట్ల కేటాయింపు విషయంలో సమతూకం పాటించకపోతే హుజురాబాద్ నియోజకవర్గంలో బిజెపికి దెబ్బ పడే అవకాశం ఉందని బిజెపి హార్డ్ కోర్ కార్యకర్తలు అంటున్నారు.

## సుప్రీం సీ.జె దాడి ఘటనపై న్యాయవాదుల నిరసన

**సూర్య, జగిత్యాల ప్రతినిధి**



సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి బి.ఆర్ గవాయి పై జరిగిన దాడిని నిరసిస్తూ మంగళవారం జగిత్యాల జిల్లా న్యాయవాదుల జేఏసీ ఆధ్వర్యంలో నల్ల బ్యాడ్జిలు ధరించి కోర్టు విధులను బహిష్కరించారు. అనంతరం న్యాయవాదులు ర్యాలీగా బయలుదేరి తహసీల్ చౌరస్తాలోని అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా న్యాయవాదులు మాట్లాడుతూ సుప్రీంకోర్టులో జరిగిన ఘటనను రాజ్యాంగంపై దాడిగా పేర్కొన్నారు. న్యాయవాద వ్యవస్థను బలోపేతం చేయడానికి కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వాలు ప్రత్యేక చట్టం తీసుకొని రావాలని ఈ సందర్భంగా కోరారు. న్యాయవాద ముసుగులో ఉన్న చాందసవాదుల వల్ల న్యాయవ్యవస్థ భ్రష్టు పట్టిపోయేలా ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. సుప్రీంకోర్టులో జరిగిన ఘటన ఒక చీకటి రోజుగా మిగిలిపోయిందని అన్నారు. ప్రధాన న్యాయమూర్తి పై దాడి చేసిన వ్యక్తిపై దేశద్రోహం కేసులు నమోదు చేయాలని, అంతేగాక తన వెనకాల ఉన్న అసాంఘిక శక్తులను విచారణ సంస్థలు బయటకు తీయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు బిరుదుల లక్ష్మణ్, ఎండీ సలీమ్, కూర్మాచలం ఉమా మహేష్, గుడికందుల మహేష్, చిర్ర దిలీప్, కరుణాకర్, పురుషోత్తం, అక్బర్, సంతోష్, రాజన్న, ఫజిల్, రవి, వెంకటేష్, నిఖిల్, సాయి, కిరణ్ , రాజు తదితరులు పాల్గొన్నారు.

## రాజన్న ఆలయంలో ప్రత్యేక పూజలు

**సూర్య, వేములవాడ**

వేములవాడ రాజన్న ఆలయంలో మంగళవారం రేవతి నక్షత్రం సందర్భంగా అర్చకులు ప్రత్యేక పూజలు చేశారు. అనంత పద్మ స్వామికి పంచోపనిషద్వారా అభిషేకం, శ్రీ పార్వతి రాజరాజేశ్వర స్వామికి మహన్యాస పూర్వక ఏకాదశ రుద్రాభిషేకం, పరివారదేవతార్చనలను ఘనంగా నిర్వహించారు. స్వామివార్లను అధిక సంఖ్యలో భక్తులు దర్శించుకున్నారు.

## యువకుడి నేత్రాలు సజీవం

**సూర్య,మంథని రూరల్**



తాను మరణించి మరో ఇద్దరికి చూపు ప్రసాదించిన యువకుడు.మంథని మండలం ధర్మారం గ్రామానికి చెందిన అక్కపాక గణేష్ ఇటీవలే మరణించగా, కుటుంబ సభ్యులు మృతుడు గణేష్ నేత్రాలు దానం చేసేందుకు ముందుకు వచ్చారు.హైదరాబాదులోని రమణయ్య ఇంటర్నేషనల్ ఐ బ్యాంకులో మృతుడు గణేష్ నేత్రాలు దానం చేశారు.తాను మరణించి మరో ఇద్దరికి చూపు ప్రసాదించిన గణేష్ ను గ్రామస్తులు గుర్తు చేసుకున్నారు.

## దత్తాత్రేయ శర్మ గొప్ప ఆధ్యాత్మిక వేత్త

**- మాజీ ఎంపి కెప్టెన్**

**సూర్య, హుజురాబాద్**



ఈ ప్రాంత ప్రజల్లో ఆధ్యాత్మిక భావాన్ని పెంపొందించి, వేదాలను పఠించిన దత్తాత్రేయ శర్మ గొప్ప ఆధ్యాత్మికవేత్త అని మాజీ ఎంపి కెప్టెన్ వి. లక్ష్మీ కాంతారావు అన్నారు. మంగళవారం హుజురాబాద్ పట్టణంలో ఇటీవల మృతి చెందిన ప్రముఖ వేదపండితులు, పురోహితులు బ్రహ్మశ్రీ అవధానుల దత్తాత్రేయ శర్మ కుటుంబాన్ని ఆయన సందర్శించి పరామర్శించారు. ఆయన మృతి హుజురాబాద్ ఆధ్యాత్మిక లోకానికి ఎంతో తీరని లోటని అన్నారు. ఆయన మృతి పట్ల తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఆయనతో తనకు గల అనుబంధాన్ని ఆయన కుమారుడు భాస్కర్ శర్మతో పంచుకున్నారు. ఈ కార్యక్రమంలో కెప్టెన్ వెంట జిల్లా పరిషత్ మాజీ వైస్ చైర్మన్ పేరాల గోపాల రావు, వావిలాల ఖాదీ బోర్డు సభ్యుడు కట్టంగూరి రామచంద్రా రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## అడ్రియాల మేనేజర్, సేఫ్టీ ఆఫీసర్ కి సన్మానం

**సూర్య, సెంటినరీ కాలనీ**



అడ్రియాల లాంగ్ వాల్ ప్రాజెక్ట్ నూతన మేనేజర్ గా పదవీ బాధ్యతలు స్వీకరించినటువంటి హస్తి పెంచలయ్య, రక్షణ అధికారిగా పదవీ బాధ్యతలు స్వీకరించిన కటకం కమలాకర్ లను ఐఎన్టీయూసీ నాయకులు ఘనంగా శాలువాతో సన్మానించారు. పూల బొకే అందించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఐఎన్టీయూసీ ఆర్జీ-3 ఉపాధ్యక్షులు కోట రవీందర్ రెడ్డి, జీఎం కమిటీ మెంబర్ సాయి కృష్ణ, రెసిడెన్షియల్ కమిటీ మెంబర్ బత్తుల రమేష్, ఓవర్ మెన్ పిట్టల వెంకటేష్, అసిస్టెంట్ ఫిట్ సెక్రటరీ తేజావత్ సర్వన్, నాయకులు ఎండి.జుబేర్, నరేందర్, సతీశ్, ప్రేమ్ కుమార్, గుగులోత్ శ్రీను, రవి యాదవ్, మహేందర్, శ్యామ్, తదితరులు పాల్గొన్నారు.

## కబడ్డీ పోటీలకు గురుకుల విద్యార్థిని భవిత

**సూర్య మాక్లూర్**

మండలంలోని మహాత్మా జ్యోతిభాపులే గురుకుల బాలికల పాఠశాల విద్యార్థిని ఏ.భవిత అండర్ -19 కబడ్డీ పోటీలకు ఎంపికైంది.ఈ నెల 10,11,12 తేదీల్లో (కోములవంచ) మహబూబాబాద్ లో జరిగే రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీలకు మా విద్యార్థిని ఎంపికవ్వడం ఆనందంగా ఉందని ప్రిన్సిపాల్ స్వప్న అన్నారు.

## తెలంగాణ జాగృతి కవిత సమక్షంలో పార్టీలో లో చేరిన..... ఇద్దరు ముఖ్య నాయకులు

**- కామారెడ్డి, బి ఎస్పీ పార్టీ , ఎమ్మెల్యే అభ్యర్థి సురేష్ గౌడ్**

**- ఎల్లారెడ్డి ఇండిండెండెంట్,ఎమ్మెల్యే అభ్యర్థి బీజేపీ ఎస్సి సెల్ ప్రెసిడెంట్ తలారి బాలరాజ్**

**సూర్య కామారెడ్డి టౌన్**



తెలంగాణా జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత నాయకత్వం లో కామారెడ్డి జిల్లా నుండి కామారెడ్డి నియోజకవర్గం నుండి బి ఎస్పీ పార్టీ నుండి ఎమ్మెల్యే గా పోటీచేసిన అభ్యర్థి సురేష్ గౌడ్ మరియు ఎల్లారెడ్డి నియోజకవర్గం నుండి ఇండిపెండెంట్ ఎమ్మెల్యే గా పోటీచేసిన అభ్యర్థి తలారి బాలరాజ్ బీజేపీ ఎస్సి సెల్ ప్రెసిడెం ట్ గురువారం హైదరాబాద్ తెలంగాణా జాగృతి రాష్ట్ర కార్యాలయం లో జాయిన్ కావడం జరిగింది.ఈ కార్యక్రమం లో తెలంగాణ జాగృతి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నవీనచారి, కామారెడ్డి జిల్లా జాగృతి అధ్యక్షులు సంపత్ గౌడ్, రాష్ట్ర అధికార ప్రతినిధి నరేష్ ప్రజాపతి తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి స్కేటింగ్ పోటీలకు ఎంపికైన విద్యార్థులకు సన్మానం

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**



జిల్లా స్థాయి స్కేటింగ్ పోటీలలో ఉత్తమ ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైన బసంత్ నగర్ ఇండియా మిషన్ పాఠశాలకు చెందిన విద్యార్థులను మంగళవారం ఘనంగా సన్మానించారు. గత సెప్టెంబర్ నెలలో 14వ తేదీన కరీంనగర్ అంబేద్కర్ స్టేడియంలో జరిగిన ఉమ్మడి జిల్లా స్థాయి స్కేటింగ్ పోటీలలో ఉత్తమ ప్రతిభ కనబరిచి ఈనెల 8 నుంచి 12వ తేదీ వరకు హైదరాబాద్ లో జరగబోయే తెలంగాణ రాష్ట్ర స్థాయి స్కేటింగ్ పోటీలకు ఎంపికైన విద్యార్థు లు వర్షిత్ యాదవ్, విశ్వ విరాట్, శ్రీత్విక్, సిరి, సాయి శ్రీవిద్య, మధురమ శెట్టి ల పాఠశాల కోచ్ ఎం కృష్ణమూర్తి గౌడ్ ఆధ్వర్యంలో పాఠశాల ప్రిన్సిప ల్ మహేంద్ర, ప్రేమానందం, అల్ట్రాటెక్ సిమెంట్ యాజమాన్యం, ఉపాధ్యా య బృందం ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపల్ మాట్లాడుతూ విద్యార్థులను చదువుతోపాటు క్రీడల్లో ఉన్నతంగా రాణించేలా ప్రోత్సహిస్తున్నట్లు తెలిపారు.

## హాసిని కి కూచిపూడి లో ఇంద్రాణి అవార్డు

**సూర్య, హుజురాబాద్**



కూచిపూడి నృత్యంలో అత్యంత ప్రతిభ కనబరిచి హుజురాబాద్ కు చెందిన పంజాల హాసిని కి ఇంద్రాణి - 2025 అవార్డు లభించింది.లాస్య డాన్స్ అకాడమీ ఆధ్వర్యంలో చెన్నైలో నిర్వహించే జాతీయ స్థాయి శాస్త్రీయ నృత్య కళాకారుల పోటీలో ఇంద్రాణి అవార్డు కు హాసిని ఎంపిక అయినట్లు సంస్థ ప్రతినిధులు తెలిపారు. ఈనెల 19న చెన్నైలో ఈ అవార్డును ప్రధాన ం చేయనున్నట్లు వారు తెలిపారు. వరంగల్ ఎన్.సి.ఎన్ కళాక్షేత్రంలో ఆమె గురువు కోంతం వెంకటేశ్వర్లు వద్ద నాట్యంలో శిక్షణ తీసుకుంది.

## ఫీజు బకాయిలు చెల్లించాలని ఎమ్మెల్యేకు వినతిపత్రం

**సూర్య తిమ్మాపూర్**

కరీంనగర్ జిల్లాలో బెస్ట్ అవైలబుల్ స్కూల్ విద్యార్థుల తల్లిదండ్రులు ఎల్ ఎం డి కాలనీలోని మానకొండూర్ ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీసులో మంగళవారం ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణను కలిసి వినతి పత్రం అందజేశారు. కరీంనగర్ జిల్లాలో 120 పాఠశాలల్లో బెస్ట్ అవైలబుల్ స్కూల్ కింద ఎస్సీ ఎస్టీ విద్యార్థులు విద్యను అభ్యసిస్తున్నారని, బెస్ట్ అవైలబుల్ స్కూల్ విద్యార్థుల స్కూల్, హాస్టల్ ఫీజు బకాయిలను ప్రభుత్వము రెండేళ్లుగా చెల్లించడం లేదని దీంతో పాఠశాల యాజమాన్యాలు విద్యార్థులను ఇబ్బందులు గురిచేస్తున్నారని, పాఠశాలకు రావద్దంటూ చెప్పారని తల్లిదండ్రులతో పాటు రాష్ట్ర అధ్యక్షుడు అజయ్ తెలిపారు. మంత్రి ఓఎస్డి తో ఎమ్మెల్యే ఫోన్లో మాట్లాడారు. ఇది ఒక తన నియోజవర్గం, జిల్లా సమస్య కాదని, రాష్ట్రవ్యాప్త సమస్యని 210 కోట్ల రూపాయలు ఇవ్వాల్సి ఉందని ఎమ్మెల్యే తెలిపారు. ఇటీవల ఫీజు రీయింబర్స్మెంట్ లు ప్రభుత్వము చెల్లించిందని, ఈ సమస్యను కూడా ప్రభుత్వం త్వరలోనే పరిష్కరిస్తుందని ఎమ్మెల్యే ఆశాభవం వ్యక్తం చేశారు. విద్యార్థుల భవిష్యత్తు దృష్ట్యా రాష్ట్రవ్యాప్త సమస్యపై త్వరలో ప్రభుత్వం నిర్ణయం తీసుకుంటుందని ఎమ్మెల్యే తెలిపారు.

# కమాన్ పూర్ మండలం లో గులాబీ జెండా ఎగరాలి

**-ఆరు గ్యారంటీలు అమలుపై స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్ నాయకులను నిలదీయాలి**

**-గడపగడపకు"కాంగ్రెస్ బాకీ కార్డు"అందజేస్తున్న బీఆర్ఎస్ నాయకులు**

**సూర్య, సెంటినరీ కాలనీ**

కమాన్‌పూర్ మండలం గుండారం, కమాన్ పూర్, జూలపల్లి, పెంచికల్ పేట్, సిద్దిపల్లె గ్రామాల్లో మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ ఆదేశాల మేరకు మంగళవారం " కాంగ్రెస్ బాకీ కార్డులు " కమాన్ పూర్ మండల బిఆర్ఎస్ పార్టీ మండల శాఖ ఆధ్వర్యంలో గడపగడపకు పంపిణీ చేశారు. అనంతరం బిఆర్ఎస్ పార్టీ నాయకులు మాట్లాడుతూ.. స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ నాయకులు వస్తే అసెంబ్లీ ఎన్నికల్లో ఇచ్చిన ఆరు గ్యారంటీ ఇచ్చి గద్దెనెక్కిన తర్వాత అమలు చెయ్యలేదో కాంగ్రెస్ నాయకులను నిలదీయ్యాలని అన్నారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్కు



ఓటుతో బుద్ధి చెప్పాలని అన్నారు. ఎన్నికలకు ముందు ఆరు గ్యారంటీలు, 420 హామీలని ఇచ్చి అధికారంలోకి వచ్చి తెలంగాణ ప్రజానీకాన్ని మోసం చేసిన కాంగ్రెస్ ప్రభుత్వాన్ని "కాంగ్రెస్ బాకీ కార్డు"తో ఇంటింటికి ప్రచారం చేసి ప్రజలకు గుర్తు చేసి రాబోయే స్థానిక ఎన్నికల్లో సత్తా చాటుతామని అన్నారు. ప్రతి గ్రామంలో గులాబీ జెండా ఎగురవేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల కన్వీనర్ తాటికొండ శంకర్, బీఆర్ఎస్ మండల యూత్ అధ్యక్షులు బొమ్మగాని అనిల్ గౌడ్, మహిళా విభాగం మండల అధ్యక్షురాలు పొన్నం రాజేశ్వరి, మాజీ జెడ్పిటిసి మేకల సంపత్ యాదవ్, మాజీ ఏఎంసీ వైస్ చైర్మన్ గుర్రం లక్ష్మి మల్లు, ఆదివరాహస్వామి డైరెక్టర్ భూపెల్లి జ్యోతి, మాజీ ప్రజాప్రతినిధులు, నాయకులు ఆకుల గట్టయ్య, రాచకొండ లక్ష్మి రవి, పోలుదాసరి సాయికుమార్, జాబు సతీష్, కొండ వెంకటేష్, దండే కిషన్, పోలు దాసరి వినోద్, ఎద్దు రాజయ్యలతో పాటు బీఆర్ఎస్ శ్రేణులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## పెంచికల్ పేట్ లో.. పుట్ట మధు పరామర్శ

**సూర్య, సెంటినరీ కాలనీ**



కమాన్ పూర్ మండలంలోని పెంచికల్ పేట్ గ్రామంలో పలువురు బాధితులను, బాధిత కుటుంబ సభ్యులను మంగళవారం మంథని మాజీ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ నియోజకవర్గ ఇంచార్జి పుట్ట మధు పరామర్శించి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. పెంచికల్ పేట్ లో ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడ్డ బైరి అంజయ్య గౌడ్, వంగల రాజేందర్ లను పరామర్శించి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. అలాగే ఇరుగురాల చిన్న వెంకటి, అనవేన నర్సయ్య కుమార్తె ఇటీవల మరణించగ వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల కన్వీనర్ తాటికొండ శంకర్, గ్రామ శాఖ అధ్యక్షుడు ఎద్దు రాజయ్య, నాయకులు కొండ వెంకటేష్, బొమ్మగాని అనిల్ గౌడ్, గుర్రం లక్ష్మి మల్లు, మేకల సంపత్ యాదవ్, పొన్నం రాజేశ్వరి, భూపెల్లి జ్యోతి తో పాటు పాల్గొన్నారు

## నియంత్రికకు రక్షణ ఏదీ.?

**సూర్య,మంథని రూరల్**

మంథని మండలం ఎక్లాస్ పూర్ శివారులోని ప్రధాన రహదారి పక్కన విద్యుత్తు నియంత్రికలకు రక్షణ కంచెలు లేకపోవటంతో పశువులు,వాహనదారులు విద్యుత్ ఘాతానికి గురయ్యే ప్రమాదం ఉంది.విద్యుత్తు నియంత్రిక వద్ద కంచె లేదు.అధికారులు స్పందించి రక్షణ కంచె ఏర్పాటు చేయాలని పలు వాహనదారులు కోరుతున్నారు.

## జ్ఞాన జ్యోతిని చూపించిన కారుణ్యమూర్తి వాల్మీకి

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**




జ్ఞాన సముపార్జనకు పరిమితి లేదని నిరూపించిన మహనీయుడు వాల్మీకి మహర్షి ఆయన జీవితం అందరికీ ఆదర్శమని పలువురు వక్తలు కొనియాడారు. మంగళవారం వాల్మీకి జయంతి సందర్భంగా వాల్మీకి యువజన సంఘం ఆధ్వర్యంలో జయంతి వేడుకలను పెద్దపల్లి ప్రెస్ క్లబ్ లో ఘనంగా నిర్వహించారు. వాల్మీకి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా సంఘం సభ్యులు మాట్లాడుతూ ప్రపంచం ఉన్నంత వరకు రామాయణ, వాల్మీకి చరిత్ర ఉంటుందన్నారు.ఈ కార్యక్రమంలో వాల్మీకి సఫాయి కర్మచారి సంఘం పెద్దపల్లి సభ్యులు టాంక్ జైదేవ్(లడ్డు), భంబక్ ప్రవీణ్, బిడ్లాన్ కిరణ్, టాంక్ సుఖ్ దేవ్, మానుపాటి రవి, చిందలియా రాధే శ్యామ్ పాల్గొన్నారు.

## ఘనంగా వాల్మీకి జయంతి వేడుకలు.

**సూర్య ఎలిగేడు**



ఎలిగేడు మండల కేంద్రంలో మంగళవారం వాల్మీకి బోయ సంఘం ఆధ్వర్యంలో ఆదికవి వాల్మీకి మహర్షి జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. వాల్మీకి మహర్షి చిత్రపటానికి పూలమాలలు వేసి,నాయకులు, మహిళలు ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో వాల్మీకి బోయ సంఘం జిల్లా అధ్యక్షులు గుడుగుల మహేందర్, గ్రామ శాఖ అధ్యక్షుడు ముత్కల మల్లేశం, ఉపాధ్యక్షులు భోగే శ్రీనివాస్, కుడుదుల నరేష్, కోశాధికారి బలంతుల ఎల్లప్ప, సభ్యులు కుడుదుల తిరుపతి, సప్పుల సురేష్, భోగే సత్తి, బుకాల శ్రీకాంత్, బలంతుల భూమయ్య, మీనుగు లచ్చయ్య, కిరణ్, సది, మహిళలు పాల్గొన్నారు.

## ఆదర్శప్రాయుడు వాల్మీకి మహర్షి

**-ఈడి (కోల్ మూవ్ మెంట్) బి.వెంకన్న**

**సూర్య, సెంటినరీ కాలనీ**



ఒక బోయవాడుగా అటవీ ప్రాంతంలో నివసిస్తూ ఆ తర్వాత రచయితగా, మహర్షిగా పరిణామం చెంది రామాయణ కావ్యాన్ని లోకానికి అందించిన వాల్మీకి మహర్షి లోకానికి ఆదర్శప్రాయుడని సింగరేణి ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ (కోల్ మూవ్ మెంట్) బి.వెంకన్న పేర్కొన్నారు. హైదరాబాద్ సింగరేణి భవన్ లో మంగళవారం జరిగిన వాల్మీకి మహర్షి జయంతి ఉత్సవంలో ఆయన తన సందేశం ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జనరల్ మేనేజర్ (కో–ఆర్డినేషన్,మార్కెటింగ్)తాడబోయిన శ్రీనివాస్, ఇంకా వివిధ విభాగాల అధికారులు, ఉద్యోగులు, సిబ్బంది పాల్గొన్నారు.

## ఆధారాలు లేని రూ 80 వేల నగదు స్వాధీనం.

**- జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్‌కు అప్పగించిన ఎస్సై.**

**సూర్య కాల్వ శ్రీరాంపూర్**



పెట్రోలింగ్ నిర్వహిస్తుండగా ఆధారాలు చూపని వ్యక్తి నుండి రూ 80 వేల నగదును స్వాధీనం చేసుకొని జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ కు అప్పగించినట్లు కాల్వ శ్రీరాంపూర్ ఎస్సై వెంకటేష్ తెలిపారు. మంగళవారం కాల్వ శ్రీరాంపూర్ మండల కేంద్రంలో పెట్రోలింగ్ నిర్వహిస్తుండగా కాల్వ శ్రీరాంపూర్ గ్రామం లో ఆరే మల్లారెడ్డి అనే వ్యక్తి అనుమానాస్పదంగా కనిపించడంతో, అతని వద్ద సోదా చేయగా 80,000 రూపాయలు డబ్బులు నగదు లభించాయని, అట్టి డబ్బుల అతనికి చెందినవని ఆధారాలు అడుగగా అతడు ఎలాంటి రుజువులు చూపించ లేదని తెలిపారు. ప్రస్తుతం ఎలక్షన్ కోడ్ అమలులో ఉన్నందున ఆధారాలు లేకుండా నగదు డబ్బులు కలిగి ఉండటం ఎన్నికల నియమాల ఉల్లంఘన అవుతుందని కాబట్టి అతని వద్ద నుండి డబ్బులు సీజ్ చేసి, ఎన్నికల రిటర్నింగ్ ఆఫీసర్ పెద్దపల్లి కలెక్టర్ కు అప్పగించినట్లు ఎస్సై వెంకటేష్ వివరించారు.

## మంత్రులకు స్వాగతం పలికిన ఎమ్మెల్యే

**సూర్య ఎలిగేడు**

ఆదిలాబాద్ జిల్లా పర్యటన సందర్భంలో భాగంగా వెళుతూ మంగళవారం ఎలిగేడు మండలం శివపల్లి గ్రామంలోని పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణా రావు నివాసానికి వచ్చిన రాష్ట్ర పర్యాటక, ఎక్సైజ్, సాంస్కృతిక, పురావస్తు శాఖామాత్యులు జూపల్లి కృష్ణారావు ,ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ, వికలాంగులు, వృద్ధుల సంక్షేమ, ట్రాన్స్‌జెండర్ల సాధికారత శాఖ మాత్యులు అడ్లూరి లక్ష్మణ్ కుమార్ లకు ఎమ్మెల్యే విజయరమణ రావు ఘన స్వాగతం పలికారు. అనంతరం పెద్దపల్లి నియోజకవర్గ అభివృద్ధి కార్యక్రమాలు, స్థానిక సంస్థల ఎన్నికలు,పలు అంశాలపై మంత్రులతో ఎమ్మెల్యే చర్చించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.



## క్వార్టర్ల కేటాయింపు పై కౌన్సిలింగ్

**సూర్య, సెంటినరీ కాలనీ**



ఆర్జీ–2 ఏరియా లోని 8–ఇంక్లైన్ కాలనీ తో పాటు పోతన కాలనీలో గల ఖాళీ క్వార్టర్లకు యాజమాన్యం మంగళవారం కౌన్సిలింగ్ నిర్వహించారు. 8ఇంక్లైన్ కాలనీ లోని సిఈఆర్ క్లబ్ లో నిర్వహించిన కౌన్సిలింగ్ లో ఆర్జీ–2 ఏరియా, ఓసీపీ–1 ప్రాజెక్ట్, జీడీకే–11 ఇంక్లైన్ లలో విధులు నిర్వహిస్తున్న ఉద్యోగులు పాల్గొన్నారు. క్వార్టర్ల కొరకు 149 మంది ఉద్యోగులు దరఖాస్తు చేసుకోగా 74 మంది ఉద్యోగులు హాజరయ్యారు. వీరిలో 53 మంది ఉద్యోగులు క్వార్టర్లను పొందారు. ఈ కౌన్సిలింగ్ లో డిజిఎం(పర్సనల్) %డ% అధికార ప్రతినిధి పి.అరవింద్ రావు, ఏరియా రక్షణాధికారి సంతోష్ కుమార్, ఎస్టేట్స్ అధికారి సునీత, డివైపిఎం వేణు గోపాల్, సివిల్ ఈఈ రాజు, ఏరియా సెక్యూరిటీ అధికారి షరీఫ్ మహమ్మద్, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

## నూతన నియామకం

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**



తెలంగాణ మున్నూరు కాపు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా ఇమ్మడిశెట్టి మోహన్ పటేల్ ను నియమిస్తూ సంఘం రాష్ట్ర అధ్యక్షులు వనమాల ప్రవీణ్ కుమార్ నియామకపు ఉత్తర్వులను జారీ చేశారు. మంగళవారం హైదరాబాదులో మున్నూరు కాపు యువత రాష్ట్ర అధ్యక్షులు బండి సంజీవ్ అధ్యక్షతన పెద్దపల్లి జిల్లా స్థాయి మున్నూరు కాపు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లాలోని ధర్మారం మండలం బుచ్చయ్యపల్లి గ్రామానికి చెందిన మున్నూరు కాపు సంఘం సీనియర్ నాయకులు ఇమ్మడిశెట్టి మోహన్ పటేల్ ను రాష్ట్ర ఉపాధ్యక్షులుగా నియమిస్తూ సంఘం రాష్ట్ర అధ్యక్షులు ప్రవీణ్ కుమార్, కన్వీనర్ చింతపండు మహేందర్ నియామక పత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో సంఘం రాష్ట్ర నాయకులు, పెద్దపల్లి జిల్లా నాయకులు పాల్గొన్నారు.

## వీధి వ్యాపారులకు క్యూఆర్ స్కానర్లు

**సూర్య- సుల్తానాబాద్**



లోక కళ్యాణ్ మేళా లో భాగంగా బల్దియా కార్యాల యములో డిజిటల్ లావాదేవీలను ప్రోత్సహించాలని లక్ష్యంగా పోస్టల్ శాఖ జారీ చేసిన క్యూఆర్ కోడ్ స్కానర్లను పట్టణంలోని వీధి వ్యాపారులకు మంగళ వారం మున్సిపల్ కమిషనర్ తిప్పరాజు రమేష్ అందజేశారు. ఈ సందర్భ ంగా చిరు వ్యాపారులు ప్రభుత్వ పథకాల ప్రయోజనాలు పొందటంలో పోస్ట్ ఆఫీస్ సేవలను ఉపయోగించుకోవాలన్నారు. పోస్టల్ బ్యాంక్ మేనేజర్ రాజేశ్ మాట్లాడుతు పేమెంట్ బ్యాంక్ ద్వారా అందిస్తున్న అకౌంట్, జీవనజ్యోతి బీమా, ప్రమాద బీమా, డిజిటల్ లావాదేవిలు వినియోగిం చుకోమని సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మేనేజర్ అలీమొ ద్దీన్ ఎస్. క్రాంతి కుమార్, మెప్మా సిఓ స్వరూప ,ఆర్పి లు, మహిళలు పోస్టల్ సిబ్బంది శ్రీకాంత్ ,మౌనిక , తిరుపతి, వీధి వ్యాపారులు పాల్గొన్నారు.

## మహర్షి వాల్మీకి జీవితం ఆదర్శం

**- కృషి ఉంటే మహర్షులవుతారు**

**- జి.ఎంలు నరేంద్ర, కొలిపాక**

**సూర్య, సెంటినరీ కాలనీ**



కృషి ఉంటే మహర్షులవుతారు అందుకు మహర్షి వాల్మీకి జీవితం ఆదర్శం అని రామగుండం–3 ఏరియా జనరల్ మేనేజర్ నరేంద్ర సుధాకరరావు, అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియా జనరల్ మేనేజర్ కొలిపాక నాగేశ్వరరావు లు అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు సింగరేణి రామగుండం–3, అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియా ఆధ్వర్యంలో మహర్షి వాల్మీకి జయంతి వేడుకలను మంగళవారం జి.ఎం కార్యాలయ ప్రాంగణంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన రామగుండం–3 ఏరియా జనరల్ మేనేజర్ నరేంద్ర సుధాకరరావు, అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియా జనరల్ మేనేజర్ కొలిపాక నాగేశ్వరరావు లు ముందుగా మహర్షి వాల్మీకి చిత్రపటానికి పూలమాల వేసి నమస్కరించారు. అనంతరం వారు మాట్లాడుతూ కృషి ఉంటే దొంగ కూడా సంస్మరించబడి మహర్షిగా మారుతారని, అందుకు మహర్షి వాల్మీకి జీవితమే ఉదాహరణ అన్నారు. ఈ కార్యక్రమంలో గుర్తింపు, ప్రాతినిధ్య సంఘాల నాయకులు ఎం.రామచంద్రారెడ్డి, కోట రవీందర్ రెడ్డి, ఎస్వోటు జిఎంలు ఎం. రామ్మోహన్, బండి సత్య నారాయణ, విభాగాధిపతులు బి.వి.సత్యనారాయణ, బి.రాజేంద్రకుమార్, బి.సుదర్శనం, పి.రాజారెడ్డి, సి.జె.సురేఖ, ఆర్.రాజేశ్వరి, ఇతర విభాగాల అధిపతులు, అధికారులు, జి.ఎం కార్యాలయ ఉద్యోగులు పాల్గొన్నారు.